

కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

శుక్రవారం 28, ఆగస్టు 2026 — 16 పేజీలు

హైవే పక్కన చెత్త వేయొద్దు.. పచ్చదనం పెంచాలి...!

హుజురాబాద్ డంపింగ్ యార్డును రాత్రివేళ పరిశీలించిన కలెక్టర్ చిత్రా మిశ్రా



16లో

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త: హైవే పక్కన చెత్త వేయకుండా పచ్చదనం పెంపొందించేచాలా మొక్కలను నాటాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా తెలిపారు. హుజురాబాద్ పట్టణ పరిధిలోని సిర్సపల్లి సమీపంలో జాతీయ రహదారి ఆనుకొని ఉన్న డంపింగ్ యార్డును గురువారం రాత్రి కలెక్టర్ చిత్రా మిశ్రా ఆకస్మికంగా తనిఖీ చేశారు.



ఉద్యోగుల సమరభేరి...

ఉద్యోగుల సమస్యలు పరిష్కరించే దాకా పోరాటం ఆపేది లేదు.. టిజిఇజెఎసి జగిత్యాల జిల్లా

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: జగిత్యాల జిల్లా కేంద్రంలో కలెక్టరేట్ కార్యాలయం ఎదుట టీజీ ఇ జెఎసి రాష్ట్ర శాఖ ఇచ్చిన పిలుపుమేరకు రాష్ట్ర చైర్మన్ మారం జగదీశ్వర్ మరియు సెక్రటరీ జనరల్ ఏలూరి శ్రీనివాస్ రావు లు సూచనల మేరకు టీజీ ఈ జే ఎ సి జిల్లా అధ్యక్షులు మిర్యాల నాగేందర్ రెడ్డి మరియు జిల్లా కన్వీనర్ కందుకూరి రవి బాబు ల ఆధ్వర్యం లో గురువారం మహాధర్న నిర్వహించడం జరిగింది. ఆ మహాధర్న కార్యక్రమం లో సమస్త జెఏసి నాయకులు సభ్యులు అయిన ఉద్యోగులు ఉపాధ్యాయులు పెన్షనర్లు కాంట్రాక్టు ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు పాల్గొని వారి సమస్యలపై మాట్లాడుతూ ప్రభుత్వం ఉద్యోగులకు ఇచ్చిన హామీలైన సి పి ఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానం అమలు చేయుట, పిఆర్సి అమలు, ఆరు పెండింగ్ డిఏలు విడుదల, పెండింగ్ బిల్లుల విడుదల, ఉద్యోగుల ఆరోగ్య పథకం పటిష్టంగా అమలు మరియు శాఖల వారీగా 64 సమస్యల పరిష్కారం వంటి ప్రధాన అంశాల మీద ఈరోజు జరిగిన మహా ధర్నా కార్యక్రమంలో నాయకులు, ఉద్యోగులు మాట్లాడారు.

2లో

55 వేల మందికి నోటీసులు..!

ఓటరు జాబితాలో మీ పేరు ఉందా?

రామగుండంలో 30 వేల ఓట్లు తగ్గింపు..

అర్హత ఉన్న ఒక్క ఓటు కూడా గల్లంతు కాకుండా అప్రమత్తత అవసరం

గోదావరిఖని, ప్రభాతవార్త: ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో రామగుండం నియోజకవర్గంలో ఓటర్ల సంఖ్య భారీగా తగ్గడం చర్చనీయాంశంగా మారింది. గతంలో ఉన్న ఓటర్ల సంఖ్యతో పోలిస్తే ముసాయిదా ఓటరు జాబితాలో దాదాపు 30 వేల ఓట్లు తగ్గాయి. మరోవైపు నో మ్యాపింగ్, పేర్లలో అక్షర దోషాలు తదితర కారణాలతో సుమారు 55 వేల మందికి నోటీసులు జారీ కావడం ప్రాధాన్యం సంతరించుకుంది.

2లో

ప్రేమానురాగాలకు సూచిక... నేడు రాఖీ పౌర్ణమి

రాఖీ పౌర్ణమి..!



సోదరీ, సోదరీమణులు జరుపుకునే మహోత్తరమైన పండు

రక్షాబంధన్ నిర్వహణకు పురాణాలు, ఇతిహాసాల్లో పలు కథలు

దేవేంద్రుడు, శ్రీకృష్ణుని కథలు

ఇందుకు తార్కాణం

దుకాణాల్లో పెద్ద ఎత్తున రాఖీల క్రయ,విక్రయాలు

2లో

రాఖీ పౌర్ణమి వేడుకలు నేడు ఘనంగా, ఆనందోత్సవాలతో జరుపుకోనున్నారు. గురు వారం ఎక్కడ చూసినా రాఖీలు అమ్మే దుకాణాలు జనంతో కిక్కిరిసిపోయాయి. ముఖ్యంగా మహిళలు రాఖీలను కొనుగోలు చేసుకున్నారు. తమ సోదరులకు రాఖీలు కట్టేందుకు రంగురంగుల రాఖీలను కొన్నారు. నేడు తమ సోదరుల గృహాలకు వెళ్లి రాఖీలు కట్టి ఆశీర్వాదాలు తీసుకోనున్నారు.

జమ్మికుంట /హుజురాబాద్, ప్రభాతవార్త

ప్రేమానురాగాలకు సూచిక... రాఖీ పౌర్ణమి

సోదరీ, సోదరీమణులు జరుపుకునే మహోత్తరమైన పండు

రక్షాబంధన్ నిర్వహణకు పురాణాలు, ఇతిహాసాల్లో పలు కథలు

దేవేంద్రుడు, శ్రీకృష్ణుని కథలు ఇందుకు తార్కాణం

దుకాణాల్లో పెద్ద ఎత్తున రాఖీల క్రయ,విక్రయాలు

నేడు రాఖీ పౌర్ణమి



జమ్మికుంట/ హుజురాబాద్, ప్రభాతవార్త:రాఖీ పౌర్ణమి వేడుకలు నేడు ఘనంగా, ఆనందోత్సవాలతో జరుపుకోనున్నారు. గురువారం ఎక్కడ చూసినా రాఖీలు అమ్మే దుకాణాలు జనంతో కిక్కిరిసిపోయాయి. ముఖ్యంగా మహిళలు రాఖీలను కొనుగోలు చేసుకున్నారు. తమ సోదరులకు రాఖీలు కట్టేందుకు రంగురంగుల రాఖీలను కొన్నారు. నేడు తమ సోదరుల గృహాలకు వెళ్లి రాఖీలు కట్టి ఆశీర్వాదాలు తీసుకోనున్నారు. ఈ సందర్భంగా సోదరులు కానుకలను తమ సోదరీమణులకు అందజేయడం ఆనవాయితీ. గ్రామాల్లో, పట్టణాల్లో, నగరాల్లో రాఖీ పండుగ సందడి మొదలైంది. ప్రతి సంవత్సరం ఆనందోత్సవాలతో ఈ పండుగను జరుపుకుంటారు. రక్షాబంధన్, రాఖీ పౌర్ణమి అని పిలుస్తుంటారు. కొన్ని ప్రాంతాలలో ఈ పండుగను శ్రావణ పౌర్ణమి, జంధ్యాల పౌర్ణమి అని కూడా పిలుస్తుంటారు. అన్నా చెల్లెళ్లకు, అక్క తమ్ముళ్ల మధ్య ప్రేమానురాగాలకు సూచికంగా పండుగను జరుపుకుంటారు. రాఖీ అనగా రక్షణ బంధం. అన్నా చెల్లెలు, అక్క తమ్ముళ్లు జరుపుకునే మహోత్తరమైన పండుగ. సోదరీమణులు తమ సోదరులు మహోన్నత శిఖరాలకు ఎదగాలని కోరుకుంటూ రాఖీలను కడతారు. యజ్ఞోపవీతాన్ని ధరించేవారు నేడు పాతది తీసివేసి కొత్త యజ్ఞోపవీతాన్ని ధరిస్తారు. ఉపనయనం అయిన వారు కూడా పౌర్ణమి రోజు గాయత్రి పూజ చేసి కొత్త యజ్ఞోపవీతాన్ని ధరించి పాతది తీసివేస్తారు. రక్షాబంధన్ గురించి చెప్పేందుకు ఎన్నో కథలు ఉన్నాయి. పూర్వం దేవతలకు, రాక్షసులకు మధ్య పుష్కరకాలం యుద్ధం జరిగింది. యుద్ధంలో ఓడిపోయిన దేవతల రాజు దేవేంద్రుడు నిర్వీరుడై తన పరివారం అంతటినీ కూడగట్టుకొని అమరావతిలో తలదాచుకున్నాడు. భర్త నిస్సహాయతను చూసిన ఇంద్రాణి తరుణోపాయం ఆలోచించింది. రాక్షస రాజు అమరావతిని దిగ్బంధనం చేస్తున్నాడని తెలుసుకొని భర్త దేవేంద్రుడికి సమరం చేయడానికి ఉత్సాహాన్ని కల్పిస్తుంది. ఆరోజు శ్రావణ పౌర్ణమి కావడంతో పార్వతీ పరమేశ్వరులను, లక్ష్మీనారాయణ లను పూజించి రాఖీని దేవేంద్రుడు చేతికి కడుతుంది. గమనించిన దేవతలందరూ వారు పూజించిన రక్షణను తీసుకువచ్చి ఇంద్రుడికి కట్టి పంపుతారు. సమరంలో గెలిచిన ఇంద్రుడు తిరిగి త్రిలోక ఆదిపత్యాన్ని పొందుతాడు. శచీ దేవి ప్రారంభించిన ఆ రక్షాబంధనం నేడు రాఖీ పండుగగా జరుపుకుంటున్నారని పురాణాలు చెబుతున్నాయి. ఇతిహాసాల ప్రకారం చూస్తే ద్రౌపది, శ్రీకృష్ణుల అన్నా చెల్లెల అనుబంధం అత్యంత గొప్ప అనుబంధంగా కనిపిస్తుంది. శిశుపాలుడుని శిక్షించే క్రమంలో సుదర్శన చక్రాన్ని ప్రయోగించిన కృషిని చూపుడు వేలుకు రక్తం ధారగా కారుతుంది. అది గమనించిన ద్రౌపతి తన పట్టుచీర కొంగు చింపి వేలికి కట్టు కట్టింది. అందుకు కృతజ్ఞతగా ఎల్లవేళలా అండగా ఉంటానని శ్రీకృష్ణుడు ద్రౌపదికి హామీ ఇస్తాడు. అందుకు ప్రతిగా దుశ్శాసనుడి దురాగతము నుండి ఆమెను కాపాడుతాడు. రాఖీ పౌర్ణమి నిర్వహణకు ఇది ఒక కథగా చెబుతుంటారు. అదేవిధంగా శ్రీమహావిష్ణువు, బలి చక్రవర్తి, అలెగ్జాండర్ భార్య, పురుషోత్తముడి కథలు కూడా రాఖీ పౌర్ణమి సందర్భంగా చెప్తుంటారు. రాఖీ పౌర్ణమి రోజు మహిళలు సోదరుల గృహాలకు వెళ్లి ముందుగా తమ సోదరులకు కుంకుమ బొట్టు పెడతారు. కొందరు గంధం పెట్టిన తర్వాత కుంకుమ కూడా పెడతారు. ఆ తర్వాత అక్షింతలు వేయడం ఆనవాయితీ. రాఖీ కట్టిన తర్వాత సోదరి హారతి ఇస్తుంది. ఆ తర్వాత స్వీట్లు పంపిణీ చేసుకుంటారు. ఇది ఇలా ఉండగా రాఖీల ధరలు కూడా విపరీతంగా పెరిగాయి. మార్కెట్లోకి రంగురంగుల డిజైన్లతో కూడిన రాఖీలు రావడంతో మహిళలు ఎంత మాత్రం వెనకాడకుండా తమ సోదరులతో ఆత్మీయత అనుబంధాలను పంచుకునేందుకు రాఖీలను కొనుగోలు చేస్తున్నారు. నేడు రద్దీ తీవ్రంగా ఉండనున్న నేపథ్యంలో ఆర్టీసీ అధికారులు ప్రత్యేక బస్సు సర్వీసులను, అదనపు ట్రిప్పులను నడుపుతున్నారు. గురువారం, శుక్రవారం రెండు రోజులు అదనపు బస్సు ట్రిప్పులను నడుపుతూ ప్రయాణాలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకున్నారు. తమ సోదరులు ఉండే గ్రామాలకు వెళ్లి రాఖీలు కట్టేందుకు సోదరీమణులు సిద్ధమయ్యారు. కొందరు సోదరీమణులు గురువారం తమ సోదరుల గ్రామాలకు చేరుకున్నారు. నేడు రాఖీలు కట్టి తిరిగి ప్రయాణం కానున్నారు. ప్రయాణికుల సౌకర్యార్థం ఆర్టీసీ అధికారులు అదనపు బస్సు ట్రిప్పులను నడుపుతున్నారు. రాఖీ పౌర్ణమి సందర్భంగా ఆలయాలకు వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. శుభాలు కలగాలని భగవంతుడిని వేడుకుంటారు. వేద పండితుల ఆశీర్వాదం తీసుకుంటారు. సోదరుల ఆశీర్వాదం కూడా తీసుకొని మంచి జరగాలని కోరుకుంటారు.

ఉద్యోగుల సమరభేరి...

ఉద్యోగుల సమస్యలు పరిష్కరించే దాకా పోరాటం ఆపేది లేదు....

టిజిఇజెఎసి జగిత్యాల జిల్లా



జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: జగిత్యాల జిల్లా కేంద్రంలో కలెక్టరేట్ కార్యాలయం ఎదుట టీజీ ఇ జెఎసి రాష్ట్ర శాఖ ఇచ్చిన పిలుపుమేరకు రాష్ట్ర చైర్మన్ మారం జగదీశ్వర్ మరియు సెక్రటరీ జనరల్ ఏలూరి శ్రీనివాస్ రావు లు సూచనల మేరకు టీజీ ఈ జే ఎ సి జిల్లా అధ్యక్షులు మిర్యాల నాగేందర్ రెడ్డి మరియు జిల్లా కన్వీనర్ కందుకూరి రవి బాబు ల ఆధ్వర్యం లో గురువారం మహాధర్న నిర్వహించడం జరిగింది. ఆ మహాధర్న కార్యక్రమం లో సమస్త జెఏసి నాయకులు సభ్యులు అయిన ఉద్యోగులు ఉపాధ్యాయులు పెన్షనర్లు కాంట్రాక్టు ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు పాల్గొని వారి సమస్యలపై మాట్లాడుతూ ప్రభుత్వం ఉద్యోగులకు ఇచ్చిన హామీలైన సి పి ఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానం అమలు చేయుట, పిఆర్సి అమలు, ఆరు పెండింగ్ డిఏలు విడుదల, పెండింగ్ బిల్లుల విడుదల, ఉద్యోగుల ఆరోగ్య పథకం పటిష్టంగా అమలు మరియు శాఖల వారీగా 64 సమస్యల పరిష్కారం వంటి ప్రధాన అంశాల మీద ఈరోజు జరిగిన మహా ధర్నా కార్యక్రమంలో నాయకులు, ఉద్యోగులు మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల ముందు హామీలు ఇచ్చి మేనిఫెస్టోలో పెట్టి ఆ మేనిఫెస్టో ని ఇంతవరకు ప్రభుత్వం అమలు చేయకపోవడం చాలా శోచనీయమని తెలిపారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పి ఆర్ సి కి మూడు సంవత్సరాలు పూర్తవుతున్న ఇంతవరకు ప్రకటించకపోవడం దాని అమలు చేయకపోవడం ఉద్యోగుల పట్ల నిర్లక్ష్యయ వైఖరి కనిపిస్తుందని తెలిపారు. అదే విధంగా ఏ రాష్ట్రంలో కూడా 6 డి ఎ లు పెండింగ్లో లేవు కానీ మన రాష్ట్రంలో ఉండడం దురదృష్టకరమైన విషయమని వెంటనే వాటిని ప్రకటించాలని కోరారు. పదివేల కోట్ల పెండింగ్ బిల్లులు ఉండడం వల్ల పెన్షనర్ అవస్థలు ప్రభుత్వం గమనించాల్సిన అవసరం ఉందని వాళ్ళు ప్రభుత్వంలో భాగస్వామ్యమని ఇన్ని సంవత్సరాలు ప్రభుత్వానికి సేవ చేశారని ఆ సేవను గుర్తించి వెంటనే నెలకు రెండు వేయాలి కోట్ల ను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సీపీఎస్ రద్దుచేసి ఓ పి ఎస్ ను పునరుద్ధరిస్తామని ఎన్నికల మ్యానిఫెస్టోలో హామీ ఇచ్చి ఆ హామీని అమలు చేయక ఆ మేనిఫెస్టో ను అవమానపరుస్తున్నారని విమర్శించారు. ఉద్యోగులు ఉపాధ్యాయులు పెన్షనర్లు వారి పెండింగ్ డిమాండ్లను పరిష్కరించే వరకు ఈ పోరాటం ఆగదని హెచ్చరించారు. తదుపరి జిల్లా కలెక్టర్ గారికి ప్రభుత్వం ద్వారా సమస్యల పరిష్కారానికి వినతి పత్రం అందించారు. ఈ మహా ధర్నాలో టి జి ఇ జె ఎ సి కో చైర్మన్లు ఎండి. వకీల్, ఊకంటి అమరేందర్ రెడ్డి, బోయినపల్లి ఆనంద రావు, భైరం హరికిరణ్, తుంగూరి సురేష్, హరి అశోక్ కుమార్, కారబూజ రవీందర్, రవీందర్ రెడ్డి, గవర్దన్, గంగారాజం, అత్తినేని శ్రీనివాస్, యాళ్ళ అమర్నాథ్ రెడ్డి, శివరామకృష్ణ, శ్రీనివాస్ గౌడ్, సంతోష్ రెడ్డి, బోగ రమేష్, రాంచంద్రం, కొలిచాల రవీందర్, మచ్చ శంకర్, వేల్పుల స్వామి, నునవత్ రాజు, ఫ్ల్ల రమాదేవి, ఎంపీఓ మహేశ్వర్ రెడ్డి, మహమూద్, సాహెద్ బాబు, రవి చంద్ర, రవీందర్, రవి కుమార్, రాజేందర్, రాజేశం, సుగుణాకర్, హన్మంత రెడ్డి, విజేందర్, రాజేందర్ రెడ్డి, మధుకర్, సునీత్, హరి ప్రసాద్, రాజశేఖర్, శ్రీనివాస్, శ్రీనివాస్ స్వామి, హరి ప్రసాద్, గణేష్, రాములు, వంశీదర్ రెడ్డి, సంతోష్, మమత, శైలజ, శ్రావణి, విజయలక్ష్మి, శ్రీలత, దివ్య, రుక్మిణి, పద్మావతి, ముజాహిద్ ఖాన్, ఆనంద్, రాజ్ కుమార్, వెంకట రమణ, రవి, గంగా జామున, సురేఖ, నాల్గవ తరగతి ఉద్యోగుల అధ్యక్షురాలు అరుణ, నారాయణ, సతీష్, సృజన, విజయ, భవాని, శేఖర్, రాజశేఖర్ రెడ్డి, శ్రీనిధి, మధుకర్, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు, తదితరులు పాల్గొన్నారు

55 వేల మందికి నోటీసులు!

ఓటరు జాబితాలో మీ పేరు ఉందా?

రామగుండంలో 30 వేల ఓట్లు తగ్గింపు..

అర్హత ఉన్న ఒక్క ఓటు కూడా గల్లంతు కాకుండా అప్రమత్తత అవసరం

గోదావరిఖని, ప్రభాతవార్త: ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో రామగుండం నియోజకవర్గంలో ఓటర్ల సంఖ్య భారీగా తగ్గడం చర్చనీయాంశంగా మారింది. గతంలో ఉన్న ఓటర్ల సంఖ్యతో పోలిస్తే ముసాయిదా ఓటరు జాబితాలో దాదాపు 30 వేల ఓట్లు తగ్గాయి. మరోవైపు నో మ్యాపింగ్, పేర్లలో అక్షర దోషాలు తదితర కారణాలతో సుమారు 55 వేల మందికి నోటీసులు జారీ కావడం ప్రాధాన్యం సంతరించుకుంది. దీంతో ప్రతి ఓటరు తమ పేరు ముసాయిదా జాబితాలో ఉందో లేదో తప్పనిసరిగా పరిశీలించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది.

2.13 లక్షల నుంచి 1.83 లక్షలకు

రామగుండం నియోజకవర్గంలో 2,13,990 మంది ఓటర్లు ఉండగా.. ముసాయిదా జాబితాలో 1,83,233 మంది పేర్లు మాత్రమే ప్రచురితమయ్యాయి. అంటే 30,757 ఓట్లు తగ్గాయి. ఈ వ్యత్యాసానికి కారణాలు ఏమైనప్పటికీ.. అర్హత ఉన్న ఓటర్ల పేర్లు జాబితాలో లేకపోతే వెంటనే సంబంధిత ప్రక్రియ ద్వారా నమోదు చేయించుకోవాల్సిన అవసరం ఉంది. ముసాయిదా జాబితాను పరిశీలించకుండా చివరి జాబితా వెలువడే వరకు వేచి ఉంటే నష్టం జరిగే అవకాశం ఉంది.ఎస్ఐఆర్‌లో భాగంగా నో మ్యాపింగ్ కింద 5,500 మందికి, పేర్లలో అక్షర దోషాలు తదితర అనామలీస్ కింద 49,034 మందికి నోటీసులు జారీ అయ్యాయి. మొత్తం సుమారు 55 వేల మందికి నోటీసులు అందిన నేపథ్యంలో వాటిని తేలిగ్గా తీసుకోకూడదు. నోటీసులో పేర్కొన్న అంశానికి సంబంధించి అవసరమైన ఆధారాలు, ధ్రువపత్రాలను సిద్ధం చేసుకుని నిర్ణీత తేదీ, సమయానికి విచారణకు హాజరై తమ అభ్యంతరాలను తెలియజేయాలి.

నోటీసు అంటే అప్రమత్తతకు సంకేతం

నోటీసులు అందుకున్నవారు స్పందించకుండా ఉండటం సమస్యను మరింత క్లిష్టం చేసే అవకాశం ఉంది. తమ ఓటు హక్కుకు సంబంధించిన ఆధారాలను సమర్పించి వివరాలను ధ్రువీకరించుకోవడం ద్వారా జాబితాలో పేరు కొనసాగేందుకు చర్యలు తీసుకోవాలి. ఎస్ఐఆర్ ప్రక్రియపై అనుమానాలు ఉంటే బీఎల్ఓలు, వార్డు అధికారులను సంప్రదించి స్పష్టత పొందాలి.

కొత్త ఓటర్లకు అవకాశం

2026 సెప్టెంబరు 16 నాటికి 18 ఏళ్లు నిండే యువత ఫారం-6 ద్వారా కొత్త ఓటరుగా నమోదు చేసుకోవచ్చు. ఓటరు జాబితాలో అభ్యంతరం ఉంటే ఫారం-7, పేరు, వయసు, చిరునామా వంటి వివరాల్లో తప్పులు ఉంటే ఫారం-8 ద్వారా సవరణకు దరఖాస్తు చేసుకునే అవకాశం ఉంది. ఈ అవకాశాలను అర్హులైన ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలి.

ఒక్క ఓటు కూడా గల్లంతు కాకూడదు

ఓటు కేవలం ఎన్నికల సమయంలో వినియోగించే హక్కు మాత్రమే కాదు.. ప్రజాస్వామ్యంలో పౌరుడి కీలక హక్కు. అందువల్ల ఎస్ఐఆర్ ప్రక్రియలో అర్హత ఉన్న ఒక్క ఓటు కూడా గల్లంతు కాకుండా ప్రతి కుటుంబం తమ సభ్యుల ఓటర్ల వివరాలను పరిశీలించుకోవాలి. పేరు లేకపోతే నమోదు.. తప్పులుంటే సవరణ.. అభ్యంతరం ఉంటే దరఖాస్తు.. నోటీసు వస్తే ఆధారాలతో విచారణకు హాజరు కావడం ద్వారా ఓటు హక్కును కాపాడుకోవాలి. మన ఓటు.. మన హక్కు అన్న భావనను ఆచరణలో నిలబెట్టేందుకు ప్రస్తుతం అప్రమత్తంగా వ్యవహరించాల్సిన సమయం ఇదే.

అధైర్యపడొద్దు..అండగ ఉంటా..

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త: మామిడిపల్లి గ్రామంలో శిథిలావస్థలో ఉన్న ఇళ్లు పైకప్పు కూలి లక్ష్మి అనే మహిళ మృతిచెందగా బాధిత కుటుంబ సభ్యులను వేములవాడ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జీ చల్మెడ లక్ష్మీనరసింహారావు పరామర్శించారు. లక్ష్మిపై కూలిన ఇంటిని పరిశీలించి, ప్రమాదం జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు. బాధిత కుటుంబానికి ప్రగాఢ సానూభూతి వ్యక్తం చేసి, ఆధైర్యపడొద్దు అండగా ఉంటానని కుటుంబ సభ్యులకు భరోసా కల్పించారు. అనంతరం అదే గ్రామంలో కానిస్టేబుల్ పాముగారి రవీందర్ తండ్రి ఇటీవల ఆనారోగ్యంతో మృతిచెందగా కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఇక్కడ పార్టీ మండలాధ్యక్షుడు మల్యాల దేవయ్య, సింగిల్ విండో వైస్ చైర్మన్ అనుపాటి భూంరెడ్డి, సర్పంచ్ కుంటెల్లి నాగరాజు, ఉపసర్పంచ్ నవీన్, సీనియర్ నేతలు జిన్న అనిల్, కాశవేణి మహేష్‌యాదవ్, మాసం సుమన్, శివతేజరావు, మల్లయ్యగౌడ్, రవీందర్‌గౌడ్, నాగరాజుగౌడ్ తదితరులు ఉన్నారు.



బంగారం.. రాగి వెలికితీతకు సింగరేణి శ్రీకారం

అన్వేషణను వేగవంతం చేయాలి
దేవదుర్గలో సింగరేణి శిబిర కార్యాలయం
నిక్షేపాలు లభిస్తే భారీగా ఉపాధి
జాతీయ సంపదకు ఊతమివ్వాలి
ఉప ముఖ్య మంత్రి భట్టి విక్రమార్క
వివరాలు వెల్లడించిన స్థానిక అధికారులు



గోదావరిఖని, ప్రభాతవార్త:బంగారం, రాగి నిక్షేపాల అన్వేషణకు సింగరేణి సంస్థ శ్రీకారం చుట్టింది. కర్ణాటకలోని రాయచూర్ జిల్లా దేవదుర్గ తాలూకా లింగదహళ్లి వద్ద చేపట్టనున్న అన్వేషణ కార్యక్రమాన్ని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రారంభించారు. అనంతరం ఖనిజ అన్వేషణకు గుర్తించిన ప్రాంతాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.దేవదుర్గ ప్రాంతంలో బంగారం, రాగి నిక్షేపాలను గుర్తించి పెద్దఎత్తున వెలికితీస్తే దేశ ఖనిజ సంపద గణనీయంగా పెరుగుతుందని భట్టి విక్రమార్క అన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అధికారులు, స్థానిక ప్రజలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. అన్వేషణ పనులను సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు.కేంద్ర ప్రభుత్వం నిర్వహించిన టెండర్లలో సింగరేణి దేవదుర్గ ఖనిజ ప్రాంతంలో అన్వేషణ హక్కులను పొందిందని తెలిపారు. దాదాపు 136 ఏళ్లుగా గనుల రంగంలో పనిచేస్తున్న సంస్థకు ఉన్న అనుభవాన్ని ఈ ప్రాజెక్టులో వినియోగించుకోవాలని సూచించారు. అన్వేషణలో గణనీయమైన బంగారం, రాగి నిక్షేపాలు బయటపడితే స్థానిక ప్రాంతం ఆర్థికంగా అభివృద్ధి చెందడంతోపాటు యువతకు పెద్దఎత్తున ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని పేర్కొన్నారు.అక్కడే ఉండి పర్యవేక్ష.....అన్వేషణ పనులను నిరంతరం పర్యవేక్షించేందుకు దేవదుర్గలో సింగరేణి శిబిర కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలని భట్టి విక్రమార్క ఆదేశించారు. ఇందుకు అవసరమైన భూమిని కర్ణాటక రెవెన్యూ అధికారులు కేటాయించిన వెంటనే కార్యాలయ నిర్మాణ పనులు చేపట్టాలని సూచించారు. అధికారుల రాకపోకలకు సౌకర్యంగా హెలిప్యాడ్ ఏర్పాటుకు కూడా చర్యలు తీసుకోవాలని తెలిపారు.

ఇరు రాష్ట్రాల ప్రజల సహకారం అవసరం

కృష్ణానదికి ఇరువైపులా నివసించే తెలుగు, కన్నడ ప్రజల మధ్య తరతరాలుగా సన్నిహిత సంబంధాలు ఉన్నాయని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. ఈ ప్రాంతానికి ఉమ్మడి చారిత్రక, సాంస్కృతిక నేపథ్యం ఉందన్నారు. స్థానికుల సహకారంతో అన్వేషణ కార్యక్రమాన్ని త్వరితగతిన పూర్తి చేసి ఫలితాలు సాధించాలని కోరారు.

ఖనిజ నమూనాల పరిశీలన

లింగదహళ్లికి చేరుకున్న ఉప ముఖ్యమంత్రి స్థానికుల నుంచి స్వాగతం అందుకున్న అనంతరం దేవదుర్గ ఖనిజ ప్రాంతాన్ని పరిశీలించారు. సింగరేణి అధికారులు సేకరించిన ఖనిజ నమూనాలను పరిశీలించి బంగారం, రాగి నిక్షేపాల అన్వేషణకు అనుసరిస్తున్న విధానాలను అడిగి తెలుసుకున్నారు. అన్వేషణ అనంతరం ఖనిజాల వెలికితీతకు చేపట్టాల్సిన చర్యలపై అధికారులతో చర్చించారు.సింగరేణి చైర్మన్, ఎండీ బుద్ధప్రకాశ్ జ్యోతి మాట్లాడుతూ దేవదుర్గ ప్రాంతంతో తనకు గతంలోనే అనుబంధం ఉందన్నారు. ఇక్కడ గతంలో పనిచేసిన తాను ప్రస్తుతం సింగరేణి అధిపతిగా అదే ప్రాంతానికి వచ్చి బంగారం, రాగి అన్వేషణను ప్రారంభించడం ఆనందంగా ఉందని పేర్కొన్నారు. పరమానంద స్వామి ఆశీస్సులతో గణనీయమైన బంగారం నిక్షేపాలు లభించి స్థానికులకు ఉపాధి అవకాశాలు కలగాలని ఆకాంక్షించారు.

నేరాలు-దారుణాలు

సౌదిలో రుద్రంగి వాసి మృతి

బాధిత కుటుంబాన్ని పరామర్శించిన చల్మెడ

రుద్రంగి ప్రభాత వార్త:



బతుకుదెరువు కోసం సౌది దేశానికి వెళ్లిన గడ్డం మోహన్(48) బ్రెయిన్ స్ట్రోక్తో మృతి చెందగా బాధిత కుటుంబాన్ని నాయకులతో కలిసిబీఆర్ఎస్ నియోజకవర్గ ఇంచార్జు చల్మెడ లక్ష్మీనరసింహారావు గురువారం పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారు మాట్లాడుతూ.. నిరుపేద కుటుంబానికి చెందిన మోహన్వీసా గడువు ముగిసిందని, మోహన్ మృతదేహాన్ని దేశానికి తీసుకురావడానికి కుటుంబ సభ్యులు ఇబ్బందులు పడుతుండటంతో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ దృష్టికి తీసుకెళ్లి సౌదిఎంబసీతో మాట్లాడి మోహన్ మృతదేహాన్ని స్వగ్రామానికి తీసుకురావడానికి కృషి చేస్తామని చల్మెడ లక్ష్మీనరసింహారావు వారి కుటుంబ సభ్యులకు హామి ఇచ్చారు.స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రత్యేక చొరవ తీసుకొని మోహన్ మృతదేహాన్ని దేశానికి తీసుకురావడానికి తమ వంతు సాయం అందించాలనీ,వారి కుటుంబానికి ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని కోరారు.వారి వెంట గంగం మహేష్,మంచె రాజేశం,కంటే రెడ్డి, దయ్యాల కమలాకర్,దయ్యాల నారాయణ, ఉప్పులుటి గణేష్,గసింకటి కొండయ్య, నాగులపల్లి రవీందర్,కదాస్ లక్ష్మణ్,తర్రే గంగారెడ్డి,కోడిగంటి శ్యామ్,గెంటే ప్రశాంత్, తర్రే గంగారెడ్డి,ఏనుగు రాజు,రాగుట్ల నరేష్, గాజే నరేష్, రాములు,మణిదీప్, వేములవాడ రూరల్ మండలం నాయకులు ఉన్నారు.

పెళ్లింట విషాదం...

- ఒక మహిళ దుర్మరణం, ముగ్గురికి తీవ్ర గాయాలు

సైదాపూర్, ప్రభాత వార్త:



వివాహ వేడుకకు వెళ్లి సంతోషంగా తిరిగి వస్తున్న వారిని మృత్యువు కారు ప్రమాదం రూపంలో వెంటాడింది. అదుపు తప్పిన కారు వ్యవసాయ బావిలోకి దూసుకెళ్లిన ఘటన భీమదేవరపల్లి మండలం రాంనగర్ (మంగళపల్లి) శివారులో గురువారం చోటుచేసు కుంది. ఈ ఘోర ప్రమాదంలో ఒక మహిళ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా, మరో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. వివరాల్లోకి వెళితే... కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలం బొమ్మకల్ గ్రామానికి చెందిన ఏలూరి రాధా (61), ఏలూరి రవీందర్ రెడ్డి, ఏలూరి వీరారెడ్డి, చిట్టి కిరణ్ లు కలిసి గురువారం హుస్నాబాద్ మండలం పోతారంలోని శుభం గార్డెన్ లో జరిగిన ఓ వివాహ వేడుకకు హాజరయ్యారు. పెళ్లి అనంతరం వీరంతా తిరిగి కారులో స్వగ్రామానికి ప్రయాణమయ్యారు. ఈ క్రమంలో రాంనగర్ (మంగళపల్లి) శివారులోకి చేరుకోగానే వారు ప్రయాణిస్తున్న కారు ఒక్కసారిగా అదుపుతప్పింది. వేగంగా వెళ్లి పక్కనే ఉన్న వ్యవసాయ బావిలో పడిపోయింది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ఏలూరి రాధా (61) అక్కడికక్కడే ప్రాణాలు విడిచారు. కారులో ఉన్న మిగతా ముగ్గురు (రవీందర్ రెడ్డి, వీరారెడ్డి, కిరణ్) తీవ్రంగా గాయపడ్డారు. స్థానికుల ద్వారా సమాచారం అందుకున్న పోలీసులు హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. గాయపడిన క్షతగాత్రులను చికిత్స నిమిత్తం వెంటనే సమీప ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనతో బొమ్మకల్ గ్రామంలో తీవ్ర విషాదం అలుముకుంది.

పీఆర్సీ అమలుతో పాటు పెండింగ్ సమస్యలు వెంటనే పరిష్కరించాలి

టీజీఈజేఏసీ చైర్మన్ బొంకూరి శంకర్

పెద్దపల్లి, ప్రభాతవార్త:



పీఆర్సీ అమలుతో పాటు పెండింగ్ సమస్యలు వెంటనే పరిష్కరించాలి అని టీజీఈజేఏసీ చైర్మన్ బొంకూరి శంకర్ డిమాండ్ చేశారు. గురువారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ఐడీఓసీ గేట్ వద్ద తెలంగాణ ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల, కార్మికుల న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం టీజీఈజేఏసీ రాష్ట్రవ్యాప్తంగా ఇచ్చిన పిలుపు మేరకు మహా ధర్నా నిర్వహించారు. జిల్లా నలుమూలల నుంచి భారీ సంఖ్యలో ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు, కార్మికులు తరలివచ్చి ఉద్యమానికి తమ సంఘీభావాన్ని తెలియజేశారు. ఉదయం నుంచే ఉద్యమ ప్రాంగణం నినాదాలతో హోరెత్తగా, జానపద కళాకారుల బృందాలు తమ అద్భుత ప్రదర్శనలతో కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని గుర్తు చేసే జానపద గీతాలు, ఉద్యమ పాటలు, నృత్య ప్రదర్శనలతో ఐడీఓసీ ప్రాంగణం ఉద్యమోత్సాహంతో మార్మోగింది. ఈ సందర్భంగా టీజీఈజేఏసీ చైర్మన్ మాట్లాడుతూ పీఆర్సీ అమలు, పెండింగ్లో ఉన్న 6 డీఏలు విడుదల, సీపీఎస్ రద్దు చేసి ఓపీఎస్ పునరుద్ధరణ, పెండింగ్ బిల్లుల చెల్లింపు, హెల్త్ కార్డుల సమర్థవంతమైన అమలు, ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు, జీవో25 సవరణ, జీవో 190 అమలు వంటి ప్రధాన సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ తూము రవీందర్, టీఎన్జీఓ జిల్లా కార్యదర్శి అయిరెడ్డి సందీప్ రెడ్డి, టీఎన్జీఓ రాష్ట్ర నాయకులు సందీప్ రావు, టీఎన్జీఓ అసోసియేట్ అధ్యక్షులు గోపు అనిత, కోశాధికారి కొమురయ్య, జిల్లా సంఘ బాధ్యులు శ్రీనివాస్, మహేందర్ రెడ్డి, స్వప్న కుమారి, ప్రవీణ్, శ్రీధర్, రమేష్, రాజారత్నం, సౌమ్య, అంజయ్య, నిశాంత్ రావు, శిల్ప, స్వప్న, శివ, శ్రీనివాస్, టీజీఓ జిల్లా కార్యదర్శి గందు సురేష్, కార్యవర్గ సభ్యులు రవీంద్రనాథ్, గోడిశాల శ్రీనివాస్, సాజిద్ అలీ, జిల్లా అధికారుల సంఘం అధ్యక్షుడు ప్రవీణ్ రెడ్డి, సభ్యులు కంపెల్లి రమేష్, సురేష్, ఎంపీడీఓ సంఘం జిల్లా అధ్యక్షులు దివ్యదర్శన్ రావు, పెన్షనర్స్ సంఘం కార్యదర్శి రాజంరాజు, వక్ఫ తూము నర్సయ్య, జీహెచ్ఎం అధ్యక్ష, కార్యదర్శులు జింక మల్లేశం, సురేందర్, పీఆర్టీయూ అధ్యక్ష, కార్యదర్శులు జి కృష్ణమూర్తి, కానుగంటి శ్రీనివాస్, టీఎస్యూటీఎఫ్ అధ్యక్ష, కార్యదర్శులు కే కుమారస్వామి, రీటా కుమారి, స్వాతి, స్నేహా, మంగ, అంగన్వాడీ టీచర్స్ లు పాల్గొన్నారు.

కోతుల బెడద నివారణకు చర్యలు

-పంచాయతీ ఆధ్వర్యంలో పట్టివేత



కొడిమ్యాల, ప్రభాతవార్త:గ్రామంలో పెరుగుతున్న కోతుల బెడదకు అడ్డుకట్ట వేసేందుకు గ్రామ పంచాయతీ చర్యలు చేపట్టింది. ఇటీవల పలు ప్రాంతాల్లో కోతుల సంచారం పెరగడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చిన్నారులు, వృద్ధుల భద్రతను దృష్టిలో ఉంచుకుని కోతులను పట్టించే కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు సర్పంచ్ గడ్డం జీవన్రెడ్డి తెలిపారు. సంబంధిత సిబ్బంది సహకారంతో కోతులను సురక్షితంగా పట్టించి, అటవీ శాఖ నిబంధనల మేరకు అటవీ ప్రాంతాల్లో వదిలేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు, ప్రమాదాలు తలెత్తకుండా కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు. కోతులకు ఆహారం వేయకుండా ప్రజలు సహకరించాలని సర్పంచ్ కోరారు. ఇళ్ల పరిసరాల్లో చెత్త, ఆహార వ్యర్థాలు లేకుండా పరిశుభ్రత పాటించాలని సూచించారు. కోతులు కనిపించినప్పుడు వాటిని రెచ్చగొట్టకుండా అప్రమత్తంగా ఉండాలని, చిన్నారులను వాటి సమీపానికి వెళ్లనివ్వకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. గ్రామ ప్రజల భద్రతకు పంచాయతీ ప్రాధాన్యం ఇస్తుందని స్పష్టం చేశారు.

కాంగ్రెస్ సీనియర్ నాయకుడికి పరామర్శ

ముత్తారం, ప్రభాతవార్త:

ముత్తారం మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జక్కుల రమేష్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డాడు. గురువారం కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు, ముత్తారం మాజీ జడ్పిటిసి చొప్పరి సదానందం రమేష్ను ఆయన ఇంటికి వెళ్లి పరామర్శించారు. ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏఏంసి డైరెక్టర్ బోలినేని బుచ్చం రావు, ముత్తారం మాజీ సర్పంచ్ తూటి రజిత రఫీ, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు గాదం శ్రీనివాస్, పిఎ సిఎస్ డైరెక్టర్ అల్గం నిర్మల పాపయ్య, ముత్తారం గ్రామ శాఖ అధ్యక్షుడు కోల విజయ్, గ్రామ శాఖ ఉపాధ్యక్షుడు అమ్ము రవి, ముత్తారం గ్రామ మాజీ ఉప సర్పంచ్ కలవేన శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అనుము సమ్మయ్య, ఆల్గం సంపత్, డాక్టర్ చారి, గుడి కొండాల్ రెడ్డి, మూడేళ్ల మధుకర్, మర్రి కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు..



సహకార సంఘాల తో రైతులకు మెరుగైన సేవలు : రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

– ఇప్పపల్లిలో 500 మెట్రిక్ టన్నుల గోదాము ప్రారంభించిన విప్

కథలాపూర్ ప్రభాతవార్త:



రాష్ట్రంలో సహకార సంఘాల ఆధ్వర్యంలో రైతులకు మెరుగైన సేవలు అందిస్తున్నామని వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు.కథలాపూర్ మండలం ఇప్పపల్లి గ్రామంలో ప్రాథమిక సహకార సంఘం భూషణ్‌రావుపేట ఆధ్వర్యంలో నిర్మించిన, 500 మెట్రిక్ టన్నుల గోదామును గురువారం ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సహకార సంఘాల ఆధ్వర్యంలో అనేక గ్రామాల్లో రైతులకు మెరుగైన సేవలు అందించడంతో పాటు నూతన రుణాలను అందిస్తున్నామని తెలిపారు. గతంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి, సహకార సంఘాలను బలోపేతం చేశారని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం రైతును రాజుగా చేయాలనే సంకల్పంతో ముందుకు సాగుతోందన్నారు. రైతులకు ఒకే టోకెన్‌తో రుణమాఫీ చేయడంతో పాటు ప్రజా ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి రైతుల సంక్షేమం కోసం సుమారు రూ.1 లక్ష కోట్ల నిధులు ఖర్చు చేసినట్లు తెలిపారు. వేములవాడ నియోజక వర్గానికి కీలకమైన కళికోట సూరమ్మ ప్రాజెక్టు కోసం నిధులు విడుదల చేశామని, మూడు రోజుల క్రితం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రాజెక్టు పనుల పురోగతిపై ఆరా తీశారని తెలిపారు. కుడి, ఎడమ కాలువల భూసేకరణకు నిధులు విడుదల చేశామని, ప్రాజెక్టు పూర్తయితే సుమారు 42 వేల ఎకరాలకు సాగునీరు అందుతుందని చెప్పారు.ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని, సంక్షేమం, అభివృద్ధిని రెండు కళ్లుగా భావిస్తూ సమపాళ్లలో ముందుకు సాగుతున్నామని ఆది శ్రీనివాస్ అన్నారు. రాజకీయాలకు అతీతంగా నియోజకవర్గ అభివృద్ధి కి కృషి చేస్తూ, ప్రతి గ్రామానికి అవసరమైన మౌలిక వసతులు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ లోక బాపురెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ పుండ్ర నారాయణరెడ్డి, మాజీ జెడ్పిటిసి సభ్యులు నాగం భూమయ్య, భూషణ్ రావ్ పేట సింగిల్ విండో వైస్ చైర్మన్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎండి అజీమ్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కాయతి నాగరాజు, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు న్యావనంది శేఖర్, ఇప్పపెల్లి సర్పంచ్ నవీన్.ఉపసర్పంచ్ రంజిత్,వెలి చాలా సత్య నారాయణ, జవ్వాజి రవి, యాగండ్ల రమేష్ గౌడ్, పీఏసీఎస్ సభ్యులు తొట్ల అంజయ్య, పులి హరి ప్రసాద్, నరేష్ చారి, బిఆర్ఎస్ నాయకులు కల్లెడ శంకర్,గుండారపు గంగాధర్, పూండ్ర జనార్దన్ రెడ్డి, కలిగోట గంగారెడ్డి, అన్ని గ్రామాల సర్పంచులు,మాజీ సర్పంచులు,మాజీ ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

ఓటు హక్కు ప్రాధాన్యతను ప్రతి ఒక్కరు గుర్తించాలి

– సమగ్ర ఓటర్ సవరణలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి

కోరుట్ల, ప్రభాతవార్త:



కోరుట్ల పట్టణంలోని 13 వ వార్డు 143, 145, 6వ వార్డు 125, 126 127వ బూతుల్లో ఓటర్ జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం, స్థానిక 13వ వార్డు కౌన్సిలర్ మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్, 6వ వార్డు కౌన్సిలర్ మేడిపల్లి శిరీష శేఖర్ రెడ్డి ల ఆధ్వర్యంలో ఎస్ఐఆర్ కార్యక్రమం పై వార్డు సభ నిర్వహించారు.ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్, కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు,తెలంగాణ రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి లు ఓటు హక్కు ప్రాధాన్యతను ప్రతి ఒక్కరు గుర్తించాలని, సమగ్ర ఓటర్ సవరణలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులు, అధికారులు బాధ్యత తీసుకొని ఓటర్ మ్యాపింగ్ ప్రత్యేక చొరవ చూపాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఓటరు జాబితా సవరణ మ్యాపింగ్ కోసం ప్రతి వార్డు లో వార్డు సభలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఓటు జాబితాలో ప్రజలు భారీ ఓటు లేనిచో సంబంధిత ధ్రువపత్రాన్ని బిఎల్ఓ లకు అందజేయాల్సి ఉంటుందన్నారు. నూతన ఓటర్ల నమోదు కోసం ఫారం 6 ఓటర్ లిస్టు, సవరణ కోసం ఫారం నెంబర్ 8, అభ్యంతరాల కోసం ఫారం నెంబర్ 7 ద్వారా ఇవ్వాలని అవగాహన కల్పిస్తూ వార్డు సభ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రాఘవేంద్ర, వైస్ చైర్మన్ షాహీద్, కౌన్సిలర్లు, నాయకులు అన్నం అనిల్, ఎడ్లరమేష్, తోట గంగాధర్,గంగుల అరుణ, హిమగిరి, వార్డ్ ఆఫీసర్ రవళి, బిఎల్ఎ వోలెపు రాజేష్, వార్డు ప్రజలు అధికారులు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సామాన్య ప్రజలను సతాయిస్తే సహించబొం : విద్యుత్ కోసం ప్రీపెయిడ్ విధానానికి వ్యతిరేకం

– టీఆర్ఎస్ కోరుట్ల ఇన్‌చార్జ్ డా.రఘు

కోరుట్ల,ప్రభాతవార్త :



విద్యుత్ వినియోగానికి ప్రీపెయిడ్ విధానాన్ని తీసుకురావాలన్న రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని తెలంగాణ రక్షణ సేన కోరుట్ల నియోజకవర్గ ఇన్‌చార్జ్ డా. రఘు అన్నారు. ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ ఆయన ఆధ్వర్యంలో టీఆర్ఎస్ నేతలు గురువారం కోరుట్ల బస్టాండ్ వద్ద భారీ ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా డా. రఘు మాట్లాడుతూ స్మార్ట్ మీటర్ల ఏర్పాటుకు తాము వ్యతిరేకం కాదని అయితే విద్యుత్ వినియోగానికి ముందుగానే డబ్బులు చెల్లించే ప్రీపెయిడ్ విధానాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. మొబైల్ ఫోన్‌కు రీఛార్జ్ చేసుకుంటేనే సేవలు అందుబాటులోకి వచ్చినట్లుగా విద్యుత్‌కు కూడా ముందుగా రీఛార్జ్ చేసుకుంటేనే సరఫరా జరిగే విధానం ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తుందన్నారు.ప్రభుత్వ నిర్ణయం ముఖ్యంగా పేద గ్రామీణ వర్గాలపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉందని, గ్రామీణ ప్రాంతాల్లోని పేద ప్రజలకు ముందస్తు రీఛార్జ్ విధానం గురించి అవగాహన లేకపోవడంతో మరిన్ని సమస్యలు ఎదురయ్యే అవకాశం ఉందన్నారు. ఈ విధానాన్ని ఉత్తరప్రదేశ్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాలు కూడా వ్యతిరేకించాయని, స్మార్ట్ మీటర్లకు సంబంధించిన విధివిధానాలను ప్రభుత్వం స్పష్టంగా వ్రాతపూర్వకంగా ప్రజలకు అందించాలని డిమాండ్ చేశారు. టీఆర్ఎస్ అధినేత్రి కల్వకుంట్ల కవిత ప్రతిపాదిస్తున్న పంచాజన్య సంకల్పం లోని ఉచిత విద్య ఉచిత వైద్యం యువతకు ఉపాధి రైతు భరోసా సామాజిక న్యాయం వంటి అంశాలను ప్రజలకు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పంటకుంట పనుల పరిశీలన

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :



జలసిరి కార్యక్రమంలో భాగంగా కోరుట్ల మండలంలోని మాదాపూర్ గ్రామంలో గురువారం పంటకుంట పనులను సర్పంచ్ జంగ భూలక్ష్మి దేవేందర్, ఎంపీడీవో వోడెల రామకృష్ణ పరిశీలించారు. ఈ సందర్భంగా పంటకుంట,పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. పనులకు ప్రతిరోజూ 40 మందికి పైగా కూలీలు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.కూలీల హాజరు,పనుల నాణ్యత, పురోగతిపై ప్రత్యేక దృష్టి సారించాలని సిబ్బందికి సూచించారు.జలసిరి కార్యక్రమం లక్ష్యాలను సాధించే దిశగా ప్రతి గ్రామంలో నీటి సంరక్షణ పనులను ప్రాధాన్యతతో చేపట్టాలని ఎంపీడీవో తెలిపారు.ఈ కార్యక్రమంలో కార్యదర్శి అపర్ణ, పాల్గొన్నారు.



చిన్న మెట్‌పల్లి గ్రామంలో గ్రామ సభ

కోరుట్ల రూరల్,ప్రభాతవార్త :



కోరుట్ల మండలంలోని చిన్న మెట్‌పల్లి గ్రామంలో గురువారం గ్రామసభ నిర్వహించారు.ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్, కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ్ రావు మాట్లాడుతూ స్పెషల్ ఇంటెన్సివ్ రెవిషన్ కార్యక్రమంలో భాగంగా ఓటరు జాబితాలో నమోదైన వివరాలను ప్రతి ఒక్కరూ పరిశీలించుకోవాలని సూచించారు.ఓటరు జాబితాలో పేర్లు, చిరునామా, వయస్సు తదితర వివరాల్లో ఏవైనా తప్పులు ఉన్నట్లయితే వాటిని సరిచేసుకోవాలని, అర్హత కలిగిన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో ఉండేలా చూసుకోవాలని తెలిపారు.ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఎంతో కీలకమైనదని, ప్రతి అర్హత కలిగిన పౌరుడు తన ఓటు హక్కును సక్రమంగా వినియోగించుకునేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో కోరుట్ల ఆర్డీవో, ఎమ్మార్వో, గ్రామ సర్పంచ్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు,గ్రామ పంచాయతీ సిబ్బంది,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,గ్రామప్రజలు పాల్గొన్నారు.

సరస్వతి విద్యామందిర్‌లో ముందస్తు రాఖీ వేడుకలు

భీమారం, ప్రభాతవార్త:



భీమారం మండలంలోని మన్నెగూడెం గ్రామంలోని శ్రీ సరస్వతి విద్యా మందిర్ లో ముందస్తు రాఖీ పండుగ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినులు విద్యార్థులకు రాఖీలు కట్టి అన్నాచెల్లెళ్ల ప్రేమ, ఆప్యాయత, పరస్పర రక్షణకు ప్రతీకగా నిలిచారు. పాఠశాల ప్రిన్సిపాల్ దాసరి పరంధామ్ మాట్లాడుతూ రక్షాబంధన్ సోదరసోదరీమణుల మధ్య ప్రేమ, నమ్మకం, బాధ్యత, పరస్పర రక్షణకు ప్రతీక అని తెలిపారు. ఇలాంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో సోదరభావం, ఐక్యత, మానవతా విలువలు పెంపొందుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్లు తోగిటి జగదీశ్వర్, చిలువేరి శంకర్, ఉపాధ్యాయులు దాసరి రేఖ,రాజ్యలక్ష్మి,రాణి, లక్ష్మి, సునీత, శిరీష, వసంత, చందన, సుస్మిత, విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా ఓనం వేడుకలు

కోరుట్ల,ప్రభాతవార్త : కేరళ సంప్ర దాయంలో భాగంగా శబరిమలలో నిర్వహించే ఓనం వేడుకలను స్థానిక శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో ఘనంగా నిర్వహించారు. ఉదయం స్వామివారికి పంచామృతాలతో అభిషేకాలు,ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ గురుస్వామి చిదురాల నారాయణ, అధ్యక్షులు అంబటి శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శి తోటరాజు, సహాయ కార్యదర్శులు శ్రీరాముల శ్రీనివాస్, కాసు క్రాంతి, గెల్లె గంగాధర్, బొమ్మ రాజేశం , గురుస్వాములు మంచాల రాజలింగం, సుధాకర్, గడ్డం మధు, గాజంగి లక్ష్మీపతి, వందలాదిమంది భక్తులు, మహిళలు పాల్గొన్నారు.



ప్రభుత్వం ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

ఉద్యోగుల మహా ధర్నాకు సంఘీభావం
తెలిపిన మాజీ మంత్రి జీవన్ రెడ్డి



జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని, లేకుంటే డిమాండ్లు సాధించేవరకు పోరాటాన్ని ఉధృతం చేయాలనీ బిఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీమంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి పేర్కొన్నారు జిల్లా ఉద్యోగ జేఏసీ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం జిల్లా కలెక్టరేట్ ఎదుట చేపట్టిన మహా ధర్నా శిబిరాన్ని మాజీ మంత్రి, బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటిపర్తి జీవన్ రెడ్డి సందర్శించి సంఘీభావం తెలిపారు. ఆయనతో పాటు కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్, తొలి జెడ్పీ చైర్ పర్సన్ దావా వసంతలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జీవన్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు.ఎన్నికల మేనిఫెస్టోలో 6 నెలల్లో ఉద్యోగుల సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చి, వెయ్యి రోజులు గడుస్తున్నా ఒక్కటీ అమలు చేయలేదని విమర్శించారు. సమ్మె అనేది ఉద్యోగుల చివరి అస్త్రమని,తెలంగాణ ఉద్యమంలో ఉద్యోగులకు కేసీఆర్ అండగా నిలిచి దేశంలో ఎక్కడా లేని విధంగా 85 శాతం స్థానిక రిజర్వేషన్ అమలు చేశారని జీవన్ రెడ్డి గుర్తు చేశారు.పీఆర్సీ అనేది ఇంక్రిమెంట్ కాదని, మార్కెట్ ధరలకు అనుగుణంగా ఇవ్వాల్సి ఉండగా, పీఆర్సీతో పాటు 6 డీఏలు పెండింగ్ లో పెట్టడం బాధాకరమన్నారు. ఐదేళ్ల పీఆర్సీ కాలంలో ఇప్పటికే మూడేళ్లు గడిచిపోయిందని, ఉద్యోగులు గొంతెమ్మ కోరికలు కోరడం లేదని, న్యాయమైన డిమాండ్లే అడుగుతున్నారని ఆయన పేర్కొన్నారు.ఓపీఎస్ అమలుపై శాసన మండలిలో తాను మాట్లాడానని, ఉద్యోగులు చెల్లిస్తున్న 10 శాతం, ప్రభుత్వం చెల్లిస్తున్న 10 శాతం ఎటు పోతుందో చెప్పాలన్నారు. కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు జీతాలు ఎప్పుడు వస్తాయో తెలియని పరిస్థితి ఉందని, రాష్ట్ర వ్యాప్తంగా 600 మంది కంప్యూటర్ ఆపరేటర్లను తొలగించారని మండిపడ్డారు. “ఉద్యోగాల కోసం తెలంగాణ తెచ్చుకుంటే, రేవంత్ రెడ్డి ఉన్న ఉద్యోగాలనే తొలగిస్తున్నారని విమర్శించారు.విద్యా వ్యవస్థపై మాట్లాడుతూ, కేసీఆర్ హయాంలో 600కు పైగా గురుకుల పాఠశాలలు ప్రారంభిస్తే, రేవంత్ ప్రభుత్వం పాఠశాలలు మూసివేసి ఒకే చోట చేరుస్తోందని, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల విధివిధానాలపై స్పష్టత లేదన్నారు.స్మార్ట్ రేషన్ కార్డులో కేవలం కుటుంబ యజమాని పేరు మాత్రమే ఉండి, రేవంత్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి ఫోటోలతో అది కాంగ్రెస్ పార్టీ సభ్యత్వ కార్డులా మారిందని ఎద్దేవా చేశారు.జాబ్ క్యాలెండర్ జాడ లేదని, 17 వేల ఉద్యోగాలు భర్తీ చేసి 70 వేలు భర్తీ చేశామని గొప్పలు చెప్పుకుంటున్నారని తెలిపారు.తనకు పంచాయతీ సమితి అధ్యక్షుడిగా ఉన్నప్పటి నుండి ఉన్న రక్షణను ప్రభుత్వం తొలగిస్తే, బీఆర్ఎస్ పార్టీ రక్షణ కల్పిస్తుందన్నారు.“రేవంత్ రెడ్డికి పాలన చేతకావడం లేదనీ,. రేవంత్ రెడ్డి పోవాలి. కేసీఆర్ రావాలి అనే నినాదం జగిత్యాల గడ్డ మీద పుట్టిందన్నారు. ఉద్యోగులు, యువతతో పెట్టుకున్న వారు ఎవరూ బాగుపడలేదన్నారు. విశాంత ఉద్యోగులను రోడ్ల మీదకు తెచ్చిన ఈ ప్రభుత్వానికి చీకటి రోజులు తప్పవని చెప్పారు.కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్ మాట్లాడుతూ రాబోయే బీఆర్ఎస్ సర్కారులో మొదటి సంతకం ఉద్యోగుల సమస్యల పరిష్కారంపైనే కేసీఆర్ పెడతారని ఉద్యోగులకు బీఆర్ఎస్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఆయన తెలిపారు.తెలంగాణ సాధించుకున్న స్ఫూర్తితో మీ న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని ఎమ్మెల్యే ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.దావ వసంత మాట్లాడుతూ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలన్నారు.ధర్నాలో టిఎన్జిఒ అధ్యక్షులు నాగేందర్ రెడ్డి,పిఆర్టియు జిల్లా అధ్యక్షులు బోయినిపెల్లి ఆనందరావు, కార్యదర్శి యాళ్ల అమర్నాథ్ రెడ్డి, నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షురాలు క్యారంగుల అరుణ,ఉమ్మడి నారాయణ, చిర్ర సతీష్,భైరం హరికిరణ్, కందుకూరి రవిబాబు,అన్ని శాఖల ఉద్యోగులు, తదితరులు ఉన్నారు. అనంతరం ఉద్యోగ సంఘం నాయకులు,ఉద్యోగులు తదితరులు అదనపు కలెక్టర్ బి. ఎస్ లత కు న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని వినతిపత్రం సమర్పించారు.

వాతావరణ మార్పులకు తగ్గట్టు సాగు చేయాలి

కొడిమ్యాల, ప్రభాతవార్త:మారుతున్న వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటల సాగులో మార్పులు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి పి. జ్యోతి రైతులకు సూచించారు. తిర్మలాపూర్ రైతువేదికలో వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ ఏటిఎంఏ ఆధ్వర్యంలో వాతావరణ మార్పులకు అనుగుణంగా సుస్థిర వ్యవసాయం అంశంపై రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి సర్పంచ్ టి. అంజయ్య అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా పి. జ్యోతి మాట్లాడుతూ ఒకే పంటపై ఆధారపడకుండా పంటల వైవిధ్యాన్ని పాటించాలని సూచించారు. వాతావరణ పరిస్థితులను బట్టి వరి, పత్తి, కంది, పెసర, మొక్కజొన్న, నువ్వులు, కూరగాయలు తదితర పంటలను ఎంపిక చేసుకోవాలని తెలిపారు. ఒక పంటకు ప్రతికూల పరిస్థితుల వల్ల నష్టం వాటిల్లినా, మరో పంట ద్వారా ఆదాయం పొందే అవకాశం ఉంటుందన్నారు. తక్కువ నీటి లభ్యతతో సాగు చేయగల పంటలకు ప్రాధాన్యం ఇవ్వాలని, సాగునీటి వినియోగాన్ని తగ్గించుకోవడంతో పాటు సమగ్ర చీడపీడల యాజమాన్య పద్ధతులను అవలంబించాలని రైతులకు వివరించారు. సన్న రకాల వరి సాగు చేసే రైతులు తప్పనిసరిగా ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలని సూచించారు. డీలర్ వద్ద విత్తనాలు కొనుగోలు చేసిన రైతులు డీలర్ ద్వారా, సొంత విత్తనం వినియోగించే రైతులు సంబంధిత ఏఈఓ వద్ద ఆన్‌లైన్ నమోదు చేయించుకోవాలని తెలిపారు. నమోదు లేకపోతే ప్రభుత్వం అందించే బోనస్ పొందే అవకాశం ఉండదని స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ ప్రశాంత్, ఏఈఓ శ్రీలత, పీఏసీఎస్ వైస్ చైర్మన్ సురేష్‌రావు, మాజీ ఎంపీటీసీ మల్లేశ్ రైతులు పాల్గొన్నారు.



అర్హులైన ప్రతి ఒక్కరి ఓటు జాబితాలో ఉండేలా చూసుకోవాలి

అంతర్గాం,ప్రభాత వార్త:

అర్హులైన ప్రతి ఒక్కరి ఓటు ఓటరు జాబితా లో ఉండేలా అధికారులు, బి.ఎల్.ఓ.లు చూసుకోవాలని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాగూర్ అన్నారు. గురువారం అంతర్గాం మండల కేంద్రం లో ఓటరు సవరణ ప్రక్రియ లో భాగంగా నిర్వహించిన గ్రామ సభలో ముఖ్య అతిథి గా పాల్గొని ఈ మేరకు మాట్లాడారు. ఓటరు జాబితా పరిశీలన ప్రక్రియ లో ప్రజలు బి. ఎల్. ఓ. లు, అధికారులకు సహకరించి కార్యక్రమం ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం అర్హులైన లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డు లను పంపిణి చేశారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వం లోని తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి కుటుంబానికి అందేలా తాను ప్రత్యేక చర్యలు తీసుకుంటానని



పేర్కొన్నారు. కార్యక్రమం లో మాజీ ఎంపీపీ ఉరిమెట్ల రాజలింగం,జిల్లా కాంగ్రెస్ నాయకులు పెండ్యాల మహేష్,పూదరి సత్తయ్య గౌడ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మడ్డి తిరుపతి గౌడ్, సింగం కిరణ్ గౌడ్,సర్పంచ్ లు అంగోతు రవి కుమార్, కొలిపాక చంద్రా రెడ్డి,దారవేణి పరమేష్, లోకేష్, విమల, దారవేణి సాయి కుమార్, ఆరుముల్లా మల్లేష్, కాంగ్రెస్ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

మోడల్ స్కూల్‌లో తహశీల్దార్ ఆకస్మిక తనిఖీ

ఓదెల,ప్రభాతవార్త: ఓదెల మండలంలోని మోడల్ స్కూల్‌ను స్పెషల్ ఆఫీసర్, ఓదెల తహశీల్దార్ (ప్రొబేషనరీ డిప్యూటీ కలెక్టర్) బి. వనజ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు అందుతున్న విద్యా ప్రమాణాలు, బోధన విధానం, మోలిక వసతులు తదితర అంశాలను ఆమె పరిశీలించారు. అలాగే విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం నాణ్యత, పరిశుభ్రత, భోజన ఏర్పాట్లను స్వయంగా తనిఖీ చేశారు.పాఠశాలలో విద్యార్థులకు మెరుగైన విద్యతో పాటు అవసరమైన మోలిక సదుపాయాలు అందేలా చర్యలు తీసుకోవాలని, మధ్యాహ్న భోజనంలో నాణ్యతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని సంబంధిత సిబ్బందికి సూచించారు.



అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీక రక్షాబంధన్

మంథని ప్రభాతవార్త :



భారతదేశ గొప్ప సంస్కృతి సాంప్రదాయాలకు నిలయమని, రక్షాబంధన్ పండుగ అన్నాచెల్లెళ్ల అనురాగానికి అనుబంధానికి ప్రతి రూపమని కాకతీయ పాఠశాల ప్రిన్సిపల్ ప్రదీప్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం మంథని పట్టణం కాకతీయ పాఠశాలలో ప్రిన్సిపాల్ ప్రదీప్ రెడ్డి ఆధ్వర్యంలో ముందస్తు రక్షాబంధన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినిలు విద్యార్థులకు రాఖీ కట్టి రక్షాబంధన్ వేడుకలు జరుపుకున్నారు. నువ్వు నాకు రక్ష, నేను నీకు రక్ష, మనం ఇద్దరం దేశానికి రక్ష అనే నినాదాలతో రక్షాబంధన్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. అనంతరం ప్రిన్సిపల్ ప్రదీప్ రెడ్డి మాట్లాడుతూ భారతదేశం ఒక గొప్ప సాంప్రదాయ సాంస్కృతిక నిలయమని పేర్కొన్నారు. చరిత్రలో రక్షాబంధన్ కు అత్యంత విశిష్టమైన ప్రాధాన్యతను సంతరించుకుందని, ప్రతి ఒక్కరు మన సాంప్రదాయం గౌరవించుకోవాలని గుర్తు చేశారు. రక్షాబంధన్ సోదర సోదరీమణుల అనుబంధానికి ప్రత్యేకగా జరుపుకునే పండుగ అని తెలిపారు. కులాలకు మతాలకు అతీతంగా ప్రతి ఒక్కరు సోదర భావంతో మెలగాలని అప్పుడే ఐక్యంగా ఉంటామని ప్రిన్సిపల్ విద్యార్థులకు అవగాహన కల్పించారు. రక్షాబంధన్ పండుగ విశిష్టతను వివరించారు. ఈ కార్యక్రమంలో కాకతీయ పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

రైతులు ప్రత్యామ్నాయ పంటల మీద దృష్టి సారించాలి

-కునారం శాస్త్రవేత్త సతీష్ చంద్ర





జూలపల్లి,ప్రభాతవార్త: జూలపల్లి మండలం అబ్బాపూర్ గ్రామంలో బుధవారం రైతు వేదికలో గ్రామ సర్పంచ్ దండే వెంకటేశ్వర్లు అధ్యక్షతన వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ (ఆత్మ) వారి ఆధ్వర్యంలో కూనారం శాస్త్రవేత్త డాక్టర్ సతీష్ చంద్ర రైతులకు వరి,పత్తి,మక్క పంటలలో సస్యరక్షణ చర్యలు గురించి,భూసార పరీక్షల ఆధారంగా ఎరువుల వాడకం,ప్రకృతి వ్యవసాయం మీద అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా శాస్త్రవేత్త మాట్లాడుతూ రైతులకు వరి పంటలో కలుపు మందుల వాడకం,పురుగు మందుల వాడకం,ఎరువుల వాడకం కాండం తొలిచే పురుగు నివారణ సుడిదోమ నివారణ బ్యాక్టీరియా ఎండాకు తెగులు,ఉల్లికోడు గురించి వివరించారు.రైతులు భూసార పరీక్షల ఆధారంగా ఎరువుల వినియోగించి అధిక దిగుబడులు పొందవచ్చు అని తెలిపారు.అలాగే రైతులు పురుగు మందులు వాడకం తగ్గించి ఆవుపేడ గోమూత్రం వేప కాషాయం వంటి ప్రకృతి సిద్ధమైన వాటిని ఉపయోగించాలని దాని వల్ల భూమి ఆరోగ్యాన్ని భూసారాన్ని కాపాడాలని సూచించారు.మండల వ్యవసాయ అధికారిణి టి. ప్రత్యూష మాట్లాడుతూ రైతులు ప్రభుత్వం సూచించిన సన్న రకాలు వేసిన రైతులు వారి యొక్క పేర్లను సంబంధిత డీలర్లు,వ్యవసాయ విస్తరణ అధికారుల వద్ద పేర్లను నమోదు చేసుకోవాలని రైతులకు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దండే వెంకటేశ్వర్లు,ఏఈఓ లు శ్రీవాణి,కిరణ్మయి,రాకేష్ లు,రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రేమ, ఆత్మీయత, అనుబంధానికి ప్రతీగా రక్షాబంధన్ పండుగ

– వెల్మ కార్పొరేషన్ చైర్మన్ జువ్వాడి నర్సింగరావు

మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త:

సోదరి సోదరుల మధ్య ప్రేమ, ఆత్మీయత, అనుబంధానికి ప్రతీకగా రక్షాబంధన్ పండుగని వెల్మ కార్పొరేషన్ చైర్మన్ జువ్వాడి నర్సింగరావు పేర్కొన్నారు.గురువారం మెట్‌పల్లి పట్టణంలోని జువ్వాడి భవన్‌లో రక్షాబంధన్ పర్వదినాన్ని పురస్కరించుకుని రక్షాబంధన్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్, కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు కు మహిళలు, అర్పిలు, మహిళా సంఘాల అధ్యక్షురాలు ఆత్మీయంగా రాఖీ కట్టి రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు. అలాగే మెట్‌పల్లి మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ గౌడ్ కు కూడా ఆత్మీయంగా రాఖీలు కట్టి రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా నర్సింగ్ రావు మాట్లాడుతూ సోదర, సోదరీమణుల మధ్య ప్రేమ,ఆప్యాయత,అనుబంధానికి ప్రతీకగా రక్షాబంధన్ పండుగ అని పేర్కొన్నారు. అనంతరం మహిళా సోదరీమణులకు రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి కుటుంబంలో సుఖసంతోషాలు, సౌభాగ్యం,



శాంతి వెల్లివిరియాలని ఆకాంక్షించారు. మహిళల భద్రత, సంక్షేమం, గౌరవం కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా కృషి చేయాలని పేర్కొన్నారు. అనంతరం వారికి స్వీట్లను పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో మహిళా సోదరీమణులతో పాటు,మెప్మా ఆర్పిలు, కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల్లో ఉన్న నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

గుండెకు రధ్రం
చిన్నారులకు ఎమ్మెల్యే సంజయ్ అండ

ఇద్దరు పేద చిన్నారులకు ఉచిత ఆపరేషన్ చేయించిన ఎమ్మెల్యే సంజయ్.

మెట్‌పల్లి రూరల్, ప్రభాతవార్త:

గుండెకు రంధ్రంతో బాధపడుతున్న నిరుపేద కుటుంబాలకు చెందిన ఇద్దరు చిన్నారులకు అండగా నిలిచి..ఉచితంగా ఆపరేషన్ చేయించేందుకు కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ చొరవ చూపారు.వివరాల్లోకి వెలితే..మండలంలోని ఆత్మకూర్ గ్రామానికి చెందిన పిట్ల శివాని, రాజేశ్వరరావుపేట గ్రామానికి చెందిన శాన్విత లు గుండెకు రంధ్రం పడి ఆపరేషన్ చేయించడానికి ఇరువురు బాలికలకు పేదరికం అడ్డు రావడంతో.. విషయం తెలుసుకున్న కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ సిద్ధిపేట



లోని శ్రీ సత్యసాయి సంజీవని ఆసుపత్రి వైద్యులతో మాట్లాడి చికిత్సకు అవసరమైన ఏర్పాట్లు చేయించగా.. ఇరువురు చిన్నారులకు వైద్యులు మంగళవారం విజయవంతంగా ఆపరేషన్ నిర్వహించారు. గుండె ఆపరేషన్ నిమిత్తం ఇరువురు చిన్నారుల తల్లితండ్రులు ఆర్థిక స్థోమత లేక చికిత్స కోసం ఇబ్బందులు పడుతున్న సమయంలో ఎమ్మెల్యే సంజయ్ స్పందించి అండగా నిలవడంతో కుటుంబ సభ్యులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. కాగా నిరుపేదలకు అండగా నిలిచిన ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ ను పలువురు అభినందించారు.

మెట్‌పల్లి తహసీల్దార్ నీత సస్పెన్షన్

మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త:

జగిత్యాల జిల్లా మెట్‌పల్లి తహసీల్దార్ నీతను సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ గురువారం ఆదేశాలు జారీచేశారు. భూభారతి కార్యక్రమం పురోగతిలో నిరక్ష్యం వ్యవహరించడమే సస్పెన్షన్‌కు ప్రధాన కారణంగా తెలుస్తోంది.భూభారతి కార్యక్రమంలో నిర్దేశించిన లక్ష్యాల మేరకు పనులు పూర్తి చేయడంలో నిరక్ష్యం వహించిన నేపథ్యంలో ఉన్నతాధికారులు చర్యలు తీసుకున్నట్లు సమాచారం. తహసీల్దార్ నీత స్థానంలో ముఫ్తర్ పాషాను మెట్‌పల్లి తహసీల్దార్‌గా నియమిస్తూ కలెక్టర్ ఆదేశాలుజారీ చేశారు. కొత్తగా బాధ్యతలు స్వీకరించనున్న ముఫ్తర్ పాషా ఆధ్వర్యంలో భూభారతి కార్యక్రమం, రెవెన్యూ సంబంధిత పనులు మరింత వేగవంతం కానున్నాయి.

ఐఎంఏ అధ్యక్షునిగా రవికిరణ్

కోరుట్ల, ప్రభాతవార్త :



కోరుట్ల పట్టణంలోని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఎన్నికలు బుధవారం రాత్రి జరిగాయి. ఈ ఎన్నికల్లో అధ్యక్షులుగా డాక్టర్ రవికిరణ్, ఉపాధ్యక్షులుగా రమేష్, ప్రధాన కార్యదర్శిగా పసునూరి మనోజ్ కుమార్, కోశాధికారిగా ముక్క ఇంద్రనీల్, సహాయ కార్యదర్శిగా నరేష్ లు ఎన్నికయ్యారు. ఈ ఎన్నికల్లో గెలిచిన వైద్యులను పలువురు వైద్యులు, పుర ప్రముఖులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వైద్యులు అనూప్ రావు, మహదేవ్, ప్రభాకర్, శంకర్, రాజేష్, జగదీశ్వర్, అన్వేష్, సంపత్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడిగా చరణ్ యాదవ్

తంగళ్ళపల్లి ప్రభాతవార్త: తంగళ్ళపల్లి మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడిగా చింతల్ తాన గ్రామానికి చెందిన మెడకుక్కల చరణ్ యాదవ్ నియామకమయ్యారు. ఈ మేరకు చరణ్ యాదవ్ ను నియామకం చేస్తూ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్ నియామక పత్రాన్ని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మునిగల రాజుకు అందజేశారు. ఈ సందర్భంగా చరణ్ యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి, అభివృద్ధికి కృషి చేస్తానని పేర్కొన్నారు.తన నియామకానికి సహకరించిన కాంగ్రెస్‌అధినాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.



విద్యార్థులకు నోట్ బుక్కలు, పలకలు పంపిణీ

కోరుట్ల, ప్రభాతవార్త :



సంస్కృతి సేవసమితి వ్యవస్థాపకుడు,సామాజిక సేవకుడు నీలి మణి దీపాక్ జన్మదినం సందర్భంగా కోరుట్ల పట్టణంలోని 19వ వార్డులో గల ప్రభుత్వ ప్రీప్రైమరీ పాఠశాలలో విద్యార్థులకు నోట్ బుక్కులు,పలకలు అందజేశారు. విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేసి నీలి మణిదీపాక్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపి స్వీట్స్ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఎండి ఆలీక్,మిట్టపల్లి శేఖర్,ఎండి ఆమేర్,జిల్లా మణిరాజ్, నీకుంజ్ కృష్ణ, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

గడి పాఠశాలలో ముందస్తు రక్షాబంధన్ వేడుకలు

కోరుట్ల అర్బన్, ప్రభాతవార్త :



కోరుట్ల పట్టణంలోని కల్లూరు రోడ్‌లో ఉన్న ప్రాథమిక పాఠశాల ఎస్ఆర్ఎస్పీ.ల్ క్యాంప్ గడిలో గురువారం ముందస్తు రక్షాబంధన్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మండల విద్యాధికారి గంగుల నరేశం మాట్లాడుతూ రక్షాబంధన్ పండుగ సోదర-సోదరీమణుల మధ్య ప్రేమ, ఆప్యాయత, అనుబంధానికి ప్రతీకగా నిలుస్తుందని తెలిపారు. విద్యార్థుల్లో సోదరభావం, మానవీయ విలువలను పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని అన్నారు.ఈ సందర్భంగా విద్యార్థినులు విద్యార్థులకు రాఖీలు కట్టి రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నునావత్ రాజు, ఉపాధ్యాయులు అబ్దుల్ రహూఫ్, పూర్ణ చందర్, శ్రీనివాస్, ధనలక్ష్మి, సుమలత, ఇన్‌స్ట్రక్టర్ ప్రసన్నతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

మెట్‌పల్లి వార్త

డాక్టర్ ముత్యాల వెంకటరెడ్డి కి ఘనసన్మానం

మెట్‌పల్లి డివిజన్,ప్రభాతవార్త:



మెట్‌పల్లి పట్టణానికి చెందిన ప్రముఖ వైద్యులు డాక్టర్ ముత్యాల వెంకటరెడ్డికి ప్రతిష్ఠాత్మక నేషనల్ ఎక్స్‌లెన్స్ అవార్డు-2026లో భాగంగా రూరల్ హెల్త్ కేర్ ఎక్స్‌లెన్స్ అవార్డు-2026 లభించింది. వెల్ కేర్ ఇండియా సోషల్ వెల్ఫేర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో ఇటీవల నిర్వహించిన అవార్డు కార్యక్రమంలో డాక్టర్ వెంకటరెడ్డికి ఈ పురస్కారాన్ని అందజేశారు. డాక్టర్ వెంకటరెడ్డికి జాతీయ స్థాయి పురస్కారం రావడం పట్ల ఆయా ప్రాంతాల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మెట్‌పల్లి లో రాజకీయ, వ్యాపార, మార్కెటింగ్ రంగాలకు చెందిన ప్రముఖులు, బీసీ, ఎస్సీ కుల సంఘాల నాయకులు గురువారం ఆయనను ఘనంగా సన్మానించారు. శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు.కార్యక్రమంలో ఓజ్జల బుచ్చిరెడ్డి, బోతుకూరి రాజారెడ్డి, శ్రీధర్, గోనెల రాజారెడ్డి, గోరుమంతుల సురేందర్, కురుమ దేవయ్య, పవన్, రాజు, గణేష్, శేఖర్‌తో పాటు ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

మల్లాపూర్ లో కోతుల బెడద నివారించండి

మల్లాపూర్ ప్రభాతవార్త:



మల్లాపూర్ మండల కేంద్రంలో కోతుల బెడదను నివారించాలని కోరుతూ మండల కేంద్రానికి చెందిన ప్రముఖ సామాజిక కార్యకర్త ఏనుగు వెంకటరెడ్డి మల్లాపూర్ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ చిట్యాల లక్ష్మణ్, కార్యదర్శి,ఉప సర్పంచ్ గడ్డం సోమరెడ్డి పాలక వర్గం కు గురువారం వినతిపత్రం అందజేశారు.ఇటీవలే మూడవ వార్డులో నిండు గర్భిణీ కి కోతుల భయం చేత భవనంపై నుంచి పడి గాయాలు అయినాయి, ఇండ్లలో కి వచ్చి నిత్యవసర వస్తువులు బియ్యం, పప్పులు నష్టపరుస్తున్నాయని, కోతుల బెడద నివారించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ దేవాలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు క్యాతం సురేష్ రెడ్డి, ఉపాధ్యక్షులు గండికోట నర్సయ్య,పూండ్ర లక్ష్మారెడ్డి,మిట్టపల్లి జీవన్ రెడ్డి, ముద్దం శరత్ గౌడ్, డబ్బ రమేష్ రెడ్డి,బండి లింగస్వామి గౌడ్,పెద్దిరెడ్డి లక్ష్మణ్, వెల్మల రాజారెడ్డి,కొప్పెల శేఖర్,ఎలాల నడిపి రాజారెడ్డి, చిన్నోళ్ల చంద్రయ్య,వార్డు సభ్యులు ముష్కరి రమేష్, కదుర్క లక్ష్మి,అల్లె లత,ఏనుగు లక్ష్మిఏ.వి.ఆర్ గ్రామస్తులు పాల్గొన్నారు.

పేదల ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం

ప్రతి పేదోడికి గూడు కాంగ్రెస్ లక్ష్యం

మల్లాపూర్ ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రేవంత్ రెడ్డి సర్కార్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ ప్రక్రియలో భాగంగా గురువారం రోజున మొగిలిపేట గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకొని గృహప్రవేశం చేసిన పల్లెపూ పుష్ప సురేష్ గృహప్రవేశ వేడుకలో పాల్గొని రిబ్బన్ కట్ చేసిన మొగిలిపేట సర్పంచ్ గోల్కొండ కళా రమేష్ గృహప్రవేశాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దండ వేణి రాజేందర్, సెక్రటరీ శ్రీకాంత్ వార్డు సభ్యులు విజయ్ , దేవదాస్ సాయిలు, రమేష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎలేటి జలపతి రెడ్డి , నైనేని రాజేందర్, ఎలేటి రాజారెడ్డి , నర్సయ్య పాల్గొన్నారు.

ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు తక్షణమే విడుదల చేయాలి

- విద్యార్థుల భవిష్యత్తుతో ప్రభుత్వం చెలగాటం
- బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు రాగుల రాజిరెడ్డి
- గాంధీ చౌక్ వద్ద ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం

సిరిసిల్ల అర్బన్,ప్రభాతవార్త:

రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు రాగుల రాజిరెడ్డి డిమాండ్ చేశారు. రాష్ట్ర శాఖ పిలుపు మేరకు గురువారం రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని గాంధీ చౌక్ వద్ద బీజేవైఎం ఆధ్వర్యంలో భారీ నిరసన ధర్నా నిర్వహించి, ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు.ఈ సందర్భంగా రాజిరెడ్డి మాట్లాడుతూ.. ఫీజుల బకాయిల విడుదలలో ప్రభుత్వం తీవ్ర నిరక్ష్యం ప్రదర్శిస్తోందని, దీంతో వేలాది మంది పేద, మధ్యతరగతి విద్యార్థుల భవిష్యత్తు అంధకారంలో పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ బకాయిలు అందకపోవడంతో కాలేజీ యాజమాన్యాలు సర్టిఫికెట్లు నిలిపివేస్తున్నాయని మండిపడ్డారు. ఫలితంగా విద్యార్థులు పైచదువులు, ఉద్యోగ అవకాశాలు కోల్పోతూ తీవ్ర మానసిక



ఆందోళనకు గురవుతున్నారని పేర్కొన్నారు.ఖిఫీజుల బకాయి – బీజేపీ లడాయిఖి నినాదంతో విద్యార్థుల హక్కుల కోసం రాజీలేని పోరాటం చేస్తామని స్పష్టం చేశారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి నిధులు విడుదల చేయకపోతే, విద్యార్థి, యువజనులతో కలిసి జిల్లా వ్యాప్తంగా ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా, పట్టణ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఓటర్ల జాబితా సవరణపై వార్డు సభ

మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా హాజరు

సిరిసిల్ల అర్బన్, ప్రభాతవార్త:



సిరిసిల్ల పట్టణంలోని 18వ వార్డు పరిధిలో ప్రత్యేక ఓటర్ల సంక్షిప్త సవరణ (ఎస్ఐఆర్2) ముసాయిదా ఓటర్ల జాబితాపై గురువారం వార్డు సమావేశం నిర్వహించారు. స్థానిక గాజుల మల్లయ్య ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా హాజరై మాట్లాడారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడమే కాకుండా, తప్పుల్లేని పారదర్శక ఓటర్ల జాబితాను రూపొందించడమే లక్ష్యంగా ఈ ప్రత్యేక డ్రైవ్ చేపట్టినట్లు కమిషనర్ తెలిపారు. ఈ సందర్భంగా వార్డు ప్రజలు తమ పేర్లు నూతన ఓటర్ జాబితాలో సరిగా నమోదయ్యాయా లేదా అన్నది బీఎల్‌వోల వద్ద నేరుగా పరిశీలించుకున్నారు.ముఖ్యంగా ఓటర్ల జాబితాలో పేర్ల తప్పులు, మ్యాపింగ్ లోపాలు, మార్పులు చేర్పులు , ఇతర అభ్యంతరాల పరిష్కారంపై అధికారులకు దరఖాస్తులు అందజేశారు. ఓటర్లు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ వివరాలను సరిచూసుకోవాలని వార్డు కౌన్సిలర్ మెరుగు మంజుల శ్రీనివాస్ కోరారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషాతో పాటు 18వ వార్డు కౌన్సిలర్ మెరుగు మంజుల శ్రీనివాస్, వార్డ్ ఆఫీసర్ ఆర్. కృష్ణకుమార్, బూత్ స్థాయి అధికారులు సౌజన్య, మల్లీశ్వరి, మేఘన , వార్డు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

హక్కుల సాధనకై గర్జించిన ఉద్యోగ లోకం

సిరిసిల్ల కలెక్టరేట్ ఎదుట ఉద్యోగ, ఉపాధ్యాయ, విశ్రాంత ఉద్యోగుల మహాధర్నా

- హామీలు నెరవేర్చకుంటే సెప్టెంబర్ పది నాడు చలో హైదరాబాద్
- ఐక్య కార్యాచరణ సమితి హెచ్చరిక

సిరిసిల్ల అర్బన్, ప్రభాతవార్త:

తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగుల న్యాయమైన సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ రాజన్న సిరిసిల్ల జిల్లా వ్యాప్తంగా ఉద్యోగులు, ఉపాధ్యాయులు కదం తొక్కారు. తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగుల ఐక్య కార్యాచరణ సమితి రాష్ట్ర కమిటీ చైర్మన్ మారం జగదీష్, కన్వీనర్ ఏలూరి శ్రీనివాస్ పిలుపు మేరకు సిరిసిల్ల కలెక్టర్ కార్యాలయ ప్రధాన ద్వారం ఎదుట జిల్లా నాయకుల ఆధ్వర్యంలో మహాధర్నా హోరెత్తింది. జిల్లా చైర్మన్ ఎలుసాని ప్రవీణ్ కుమార్, జిల్లా కన్వీనర్ సయ్యద్ జబీ అధ్యక్షతన జరిగిన ఈ ఆందోళనలో గెజిటెడ్, నాన్ గెజిటెడ్, ఉపాధ్యాయ, విశ్రాంత ఉద్యోగుల సంఘాల నాయకులు, ఉద్యోగులు వేలాదిగా తరలివచ్చి నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ప్రభుత్వం గతంలో ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. తామేమీ కొత్త కోరికలు కోరడం లేదని, గతంలో ఇచ్చిన ఐదు ప్రధాన హామీలను నెరవేర్చాలని స్పష్టం చేశారు.ప్రధాన డిమాండ్లు: నూతన వేతన సవరణ సంఘం నివేదికను వెంటనే తెప్పించి అమలు చేయాలి. పాత పెన్షన్ విధానాన్ని తక్షణమే పునరుద్ధరించాలి. సుదీర్ఘకాలంగా



బకాయి ఉన్న ఆరు కరవు భత్యాలను వెంటనే విడుదల చేయాలి. దాదాపు పది వేల కోట్ల రూపాయల వరకు పేరుకుపోయిన పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలి. జూన్ రెండు నాటికే ఇస్తామన్న ఉద్యోగుల ఆరోగ్య కార్డులను తక్షణమే జారీ చేయాలి.రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ఆరు కరవు భత్యాలు బకాయి ఉండడం ప్రభుత్వ నిరక్ష్యానికి నిదర్శనమని నాయకులు మండిపడ్డారు. పెండింగ్ బిల్లులు రాక ఉద్యోగులు, పదవీ విరమణ పొందిన విశ్రాంత సిబ్బంది పడుతున్న కష్టాలు వర్ణనాతీతమని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి స్పందించి సమస్యలను పరిష్కరించకపోతే,సెప్టెంబర్ పది నాడు చేపట్టే చలో హైదరాబాద్ కార్యక్రమం ద్వారా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ ధర్నా కార్యక్రమంలో వివిధ ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల నాయకులు గాజుల సుదర్శన్, మొహమ్మద్ రియాజ్, బొల్గం సాగర్, మెట్ట శ్రీకాంత్, జీ.శ్రీనివాస్ రావు, రాంనాథ్ రెడ్డి, మధుసూదన్ రావు, సదానందం, సుధాకర్ రెడ్డి, బాల్ రెడ్డి,రవీందర్ రెడ్డి,హరికిషన్, నయిమోద్దీన్,లాల శ్రీనివాస్, మోతీలాల్, పురుషోత్తం, క్రిష్ణప్రసాద్, కొమ్ము రమేష్, సాయికిరణ్, విశ్వాన్, రామస్వామి,సురేష్,ప్రవీణ్,అనిల్,మహేందర్ రావు, బి.శ్రీనివాస్, శివసాయి, ఆర్.శేఖర్,లక్ష్మణ్ తదితర సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

ప్యాక్స్ చైర్మన్ కు సన్మానం



ఇల్లంతకుంట, ప్రభాతవార్త: నూతనంగా ఎన్నికైన ఇల్లంతకుంట ప్యాక్స్ చైర్మన్ ఉట్కూరి రమణారెడ్డిని దాచారం గ్రామస్తులు గురువారం ఘనంగా సన్మానించారు.కార్యాలయములో ముందుగా ఆయనను శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గంగాధర్, మాజీ ఎంపిటిసి బర్ల తిరుపతి, ఉప సర్పంచ్ అనిత, విక్రమ్,శ్రీనివాస్ రెడ్డి, పొన్నం రమేష్, సూదుల కిషన్, ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీనివాస్,బర్ల శేఖర్, ముత్యం కనుకయ్య, గజ్జెల దేవయ్య, పొన్నం శ్రీనివాస్,రాజశేఖర్ రాజు,తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గోపాల్ పల్లిలో తీజ్ ఉత్సవాలు



ముస్తాబాద్ ప్రభాతవార్త: ముస్తాబాద్ మండలం గోపాల్ పల్లె గ్రామ తండాలో గురువారం తీజ్ ఉత్సవాలు గ్రామ సర్పంచ్ సునీత గురుబాబు, ఆధ్వర్యములో ఘనంగా నిర్వహించారు.గోపాల్ పల్లె మహిళలు,పార్టీ నాయకులు వరి నారు మొలకలను పట్టుకొని దైవాన్ని పూజించేందుకు బయలుదేరారు.తండాలో తీజ్ ఉత్సవ సంబరాలు అంబరాన్నంటాయి. ఈ కార్యక్రమములో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గజ్జెల రాజు,గుండెల్లి శ్రీనివాస్,భాను,రాకేష్,గ్రామ యువతి, యువకులు,మహిళలు,పాల్గొన్నారు.

సిరిసిల్ల వార్త

అర్హులైన ఓటర్లను జాబితా నుండి తొలగిపోకుండా చర్యలు తీసుకోవాలి

కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సూర దేవరాజు

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త:



అర్హులైన ఓటర్ల పేర్లు జాబితా నుండి తొలగిపోకుండా చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సూర దేవరాజ్ అన్నారు . గురువారం 12 వార్డు లో డ్రాఫ్ట్ లిస్టు ను పట్టణ అధ్యక్షులు పరిశీలించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ డ్రాఫ్ట్ లిస్టులో నమోదైన వివరాలను క్షుణ్ణంగా పరిశీలిస్తూ, అర్హులైన ఓటర్ల పేర్లు ఎలాంటి కారణం చేతనైనా జాబితా నుంచి తొలగిపోకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు.ప్రతి బూత్ పరిధిలోని డ్రాఫ్ట్ లిస్టును పరిశీలించి, సంబంధిత ఓటర్ల వివరాలను క్షేత్రస్థాయిలో ధృవీకరించాలని, ఏవైనా అభ్యంతరాలు లేదా తప్పులు ఉన్నట్లయితే వాటిని గుర్తించి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆడెపు ప్రసాద్,అనబోయిన మల్లేశం, నర్మెట సురేష్ ,నాయకులు నాగభూషణం,రాజేశం,శ్రీనివాస్ రెడ్డి ,శంకర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

డిజిటల్ సర్వే సక్రమంగా నిర్వహించాలి

అదనపు కలెక్టర్ గడ్డం నగేష్

ఇల్లంతకుంట, ప్రభాతవార్త:



ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూ భారతి కార్యక్రమంలో భాగంగా భూముల రీ సర్వే ఎలాంటి లోపాలు లేకుండా నమోదు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ అధికారులను ఆదేశించారు.మండలంలోని సిరికొండ గ్రామంలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కొనసాగుతున్న భూముల రీ సర్వే పనులను గురువారం ఆయన క్షేత్రస్థాయిలో ఆకస్మికంగా పరిశీలించారు.అధికారులతో కలిసి క్షేత్రస్థాయికి వెళ్లిన ఆయన,సర్వే కొలతలు ఎలా తీసుకుంటున్నారని ఆరాదీశారు.వివరాల నమోదు విధానం ఎలా ఉందనే అనే అంశాలను స్వయంగా పరిశీలించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.రీ సర్వే పనులను పకడ్బందీగా,వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు.గ్రామాల్లోని రైతులకు ముందుగానే స్పష్టమైన సమాచారం అందించాలన్నారు.తద్వారా వారికి ఎలాంటి అనుమానాలు తలెత్తకుండా సమన్వయం చేసుకోవాలన్నారు.డిజిటల్ డేటా నమోదులో ఎక్కడా తప్పులు దొర్లకుండా అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఏడీ శ్రీనివాస్,స్థానిక తహసీల్దార్ సురేష్‌తో పాటు పలువురు రెవెన్యూ, అటవీ శాఖ అధికారులు, క్షేత్రస్థాయి సర్వే సిబ్బంది పాల్గొన్నారు.

గంభీరావుపేట మండలంలో సర్ గ్రామసభలు

గంభీరావుపేట, ప్రభాతవార్త:గంభీరావుపేట మండలంలోని పలు గ్రామాలలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ లో భాగంగా గురువారం సర్ గ్రామసభలు నిర్వహించారు. మండల పరిధిలోని పలు పోలింగ్ కేంద్రాలలో గ్రామసభలు నిర్వహించారు. సర్ పై ఉన్న సందేహాలను గ్రామసభ ద్వారా నివృత్తి చేశారు. ఆయా గ్రామాలలో నిర్వహించిన గ్రామ సభలో నాస్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్రావు, తహసిల్దార్ మారుతి రెడ్డి లతోపాటు ఆయా గ్రామాల సర్పంచ్ లు, పంచాయతీ కార్యదర్శులు, బి ఎల్ వో లు తదితర రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

ఉచిత పోలీసు శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

జగిత్యాల రూరల్ సీఐ దామెర సుధాకర్

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:





జగిత్యాలలోని వాల్మీకి ఆవాసం సేవా భారతి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత పోలీసు శిక్షణ శిబిరాన్ని రూరల్ సీఐ దామెర సుధాకర్ సందర్శించి,అభ్యర్థులకు పలు విలువైన సూచనలు చేశారు.కృషి పట్టుదల ఉంటే మనం అనుకున్న లక్ష్యాన్ని సాధించగలుగుతామని,ప్రణాళికాబద్ధంగా చదవడంతో పాటు శారీరక కార్యక్రమాలను నిరంతరంగా కొనసాగించి నట్లయితేనే పోటీ పరీక్షలో విజయం సాధించగలుగుతారని వివరించారు.ఈ మూడు నెలల కాలంలో ఎలాంటి ఆకర్షణలకు లోను కాకుండా ఉద్యోగం సాధించాలనే పట్టుదల ఉండాలన్నారు.పోలీసు వృత్తి అనేది సమాజంలో ఒక బాధ్యత గల ఉద్యోగం అని దీన్ని సాధించడానికి శారీరక శ్రమతో పాటు విషయ పరిజ్ఞానం,క్రమశిక్షణ కఠోర పరిశ్రమ కూడా అవసరమని తెలిపారు. ఎంతోమంది గ్రామీణ యువకులకు పోలీస్ ఉద్యోగం మీద మక్కువ ఉన్నప్పటికీ ఆర్థిక భారంతో కూడిన కోచింగ్ తీసుకోలేని పరిస్థితిలో వారి పోలీస్ ఉద్యోగం కల నెరవేరడం లేదన్నారు.జగిత్యాల జిల్లా కేంద్రంలో వాల్మీకి ఆవాసం ద్వారా హైదరాబాద్ స్థాయిలో శిక్షణనిస్తున్నారని దీన్ని సద్వినియోగం చేసుకొని పోలీసు ఉద్యోగం సాధించాలని ఆకాంక్షించారు.దేశ సేవ,సమాజ సేవ చేయాలనే ఉద్దేశంతో శిక్షణ పొందడానికి వచ్చిన యువకులు క్రమశిక్షణతో, ప్రణాళికాబద్ధంగా చదువుకొని లక్ష్యాన్ని సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో సేవా భారతి జిల్లా అధ్యక్షులు ఎస్పి సుబ్రహ్మణ్యం,వాల్మీకి ఆవాస కార్యదర్శి మదన్మోహన్రావు,కమిటీ సభ్యులు సంపూర్ణ చారి, చంద్రశేఖర్,బొమ్మెర సత్యనారాయణ, సురేష్,సుమన్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

నూతన డిటిఓ,ఎంవిఐ అధికారులను కలిసిన టాక్సీ డ్రైవర్స్ అసోసియేషన్

ప్రైవేట్ యాప్‌ల అక్రమాలపై చర్యలకు వినతి

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:





జగిత్యాల జిల్లాకు నూతనంగా విచ్చేసిన జిల్లా రవాణా అధికారి, మోటార్ వెహికల్ ఇన్ స్పెక్టర్ లను జగిత్యాల జిల్లా టాక్సీ డ్రైవర్స్ అసోసియేషన్ సురుగు వెంకటేష్ ఆధ్వర్యంలో గురువారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా జిల్లాలో రవాణా రంగం టాక్సీ డ్రైవర్లు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై అధికారులతో చర్చించి వినతిపత్రం సమర్పించారు.ముఖ్యంగా ఎలాంటి అనుభవం లేని డ్రైవర్లతో కొన్ని ప్రైవేట్ యాప్‌ల ద్వారా చట్టవిరుద్ధంగా వాహనాలను నడుపుతూ,కొందరు వ్యక్తులు అమాయక ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని డిటిఓ దృష్టికి తీసుకెళ్లారు.సరైన పత్రాలు, అనుభవం లేని డ్రైవర్ల వల్ల నిత్యం రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని,దీనివల్ల ప్రయాణికుల భద్రత ప్రశ్నార్థకంగా మారడమే కాకుండా నిబంధనల ప్రకారం నడుచుకునే టాక్సీ డ్రైవర్ల ఉపాధి దెబ్బతింటోందని ఆవేదన వ్యక్తం చేశారు.ఇలాంటి అక్రమ రవాణా అనధికారిక ప్రైవేట్ యాప్‌ల నిర్వహణపై వెంటనే సమగ్ర విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు.దీనిపై డిటిఓ స్పందిస్తూ,నిబంధనలు ఉల్లంఘిస్తూ ప్రజల ప్రాణాలకు ప్రమాదం కలిగించే వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా టాక్సీ డ్రైవర్స్ అసోసియేషన్ నాయకులు,సభ్యులు శివకాంత్, కిషన్,తరుణ్, జోసెఫ్, మహేష్, శ్రీకాంత్,తిరుపతి,మల్లేష్,రాజు తదితరులు పాల్గొన్నారు.

నిరుపేద విద్యార్థుల అభివృద్ధికి కృషి చేయాలి

ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



వెలమ నిరు పేద విద్యార్థుల అభివృద్ధికి కృషి చేయాలని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పేర్కొన్నారుజగిత్యాల జిల్లా కేంద్రంలో పద్మనాయక వెలమ ఎ సి కన్వెన్షన్ ను ప్రారంభించిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ వెలమ కార్పొరేషన్ చైర్మన్ జువ్వాడి నర్సింగ రావు ,కోరుట్ల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ మాట్లాడుతూవెలమ సంఘం లో పేద మధ్యతరగతి మెరిట్ విద్యార్థుల విద్య అభివృద్ధి కి కృషి చేయాలని ఆకాంక్షించారు...విద్య తోనే సామాజిక ఆర్థిక పురోగతి సాధ్యం.అందరి భాగస్వామ్యం తో సంఘం అభివృద్ధి సాధ్యం అవుతుంది.ఐక్యత తో కలిసి ఉండి వెలమ సంక్షేమ సంఘం ఉన్నతికి తోడ్పడాలి..ఈ కార్యక్రమంలో వెలమ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆయిల్నేని సాగర్ రావు,ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్ రావు,కార్యవర్గ సభ్యులు, మాజీ అధ్యక్షులు రాజేశ్వర్ రావు ,పురుషోత్తం రావు, ముప్పాళ్ళ రాంచందర్ రావు ,యాచమనేని వెంకటేశ్వర రావు, వెలమ సంఘం సభ్యులు,నాయకులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్‌కి రాఖీ కట్టిన బ్రహ్మకుమారిలు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

ప్రకారం జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ గారినీ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కలిసి రాఖీ కట్టిన బ్రహ్మ కుమారీలు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సత్య ప్రణవ్, కో ఆప్షన్ సభ్యులు గట్టు సతీష్, నాయకులు సమీండ్ల శ్రీనివాస్,శరత్ రావు,జిల్లా యూత్ వైస్ ప్రెసిడెంట్ సాయి,తదితరులు పాల్గొన్నారు.



జగిత్యాల వార్త



అంగన్వాడీ కేంద్రంలో ఆరోగ్య లక్ష్మి కమిటీ ఏర్పాటు

జగిత్యాల అర్బన్, ప్రభాత వార్త:



జగిత్యాల మున్సిపాలిటీ పరిధిలోని 25వ వార్డులో గల అంగన్వాడీ కేంద్రంలో వార్డు కౌన్సిలర్ సామల జమున రాజశేఖర్ సమక్షంలో ఆరోగ్య లక్ష్మి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి సీడీపీఓ జయప్రద హాజరై కమిటీ సభ్యులకు బాధ్యతలను వివరించారు.ఆరోగ్య లక్ష్మి కమిటీలో మొత్తం 11 మంది సభ్యులు ఉంటారని, వార్డు కౌన్సిలర్ సామల జమున చైర్మన్‌గా, అంగన్వాడీ, ఉపాధ్యాయురాలు కన్వీనర్‌గా, మరో తొమ్మిది మంది సభ్యులుగా కమిటీని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కమిటీ సభ్యులు ప్రతి నెల ఒకటో తేదీన అంగన్వాడీ కేంద్రంలో తల్లుల సమావేశం ఏర్పాటు చేసి సమగ్ర శిశు అభివృద్ధి కార్యక్రమాలపై వార్డులోని ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. మూడు నుంచి ఆరు సంవత్సరాల పిల్లలందరినీ అంగన్వాడీ కేంద్రానికి పంపించేలా తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని తెలిపారు. పిల్లల బరువు, ఎత్తు నమోదు కార్యక్రమానికి సహకరించాలని సూచించారు. గర్భిణులు, బాలింతలు ప్రతిరోజూ అంగన్వాడీ కేంద్రానికి వచ్చి భోజనం చేసేలా అవగాహన కల్పించాలని తెలిపారు. గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు ప్రభుత్వం అందిస్తున్న పోషకాహార కార్యక్రమాలు సక్రమంగా అందేలా కమిటీ సభ్యులు కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో బాలల అభివృద్ధి ప్రాజెక్టు అధికారి జయప్రద, సహాయ బాలల అభివృద్ధి ప్రాజెక్టు అధికారి రాజశ్రీ, పర్యవేక్షకురాలు స్వరూప రాణి, వార్డు పెద్దలు సామల రాజశేఖర్, అంగన్వాడీ ఉపాధ్యాయురాలు కళ్యాణి, సహాయక నర్సు జ్యోతి, ఆశా కార్యకర్త పావని, ఆర్పీ సంధ్యారాణితో పాటు అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

నర్సింగాపూర్‌లో ఓటర్ల అవగాహన సదస్సు

-పాల్గొన్న స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ప్రసన్న

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం రూరల్ నర్సింగాపూర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో గురువారం నిర్వహించిన ప్రత్యేక గ్రామసభలో భారత ఎన్నికల సంఘం సీఈవో కార్యాలయ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ప్రసన్న,జగిత్యాల ఆర్డీవో పి. మధుసూదన్,రూరల్ తహసీల్దార్ ఎం.ఎ.షాదాబ్ హకీమ్ లతో కలిసి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా గ్రామంలో ప్రచురించిన కొత్త ఓటరు జాబితాను పరిశీలించి, ఓటరు నమోదు,సవరణల ప్రక్రియపై గ్రామస్తులకు సమగ్ర అవగాహన కల్పించారు.అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు నమోదు చేసుకోవాలని, జాబితాలో పేర్ల తప్పుల సవరణలు ఉంటే సంబంధిత అధికారులకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత కీలకమైనదని, ప్రలోభాలకు లొంగకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని అధికారులు ఈ సందర్భంగా కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కుక్కునూరి వంశీ స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామ పంచాయతీ సిబ్బంది,గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ వేగవంతం చేయాలి

■ నగరపాలక సంస్థ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్

కరీంనగర్ కార్పొరేషన్, ప్రభాతవార్త:



అర్హులైన ప్రతి ఒక్కరికీ స్మార్ట్ రేషన్ కార్డులు అందేలా పంపిణీ ప్రక్రియను వేగవంతం చేయాలని కరీంనగర్ నగరపాలక సంస్థ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ అధికారులను ఆదేశించారు. గురువారం నగరపాలక సంస్థ కార్యాలయంలో అధికారులు, ఎమ్మార్వోలతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ, చేయూత పెన్షన్ల ఆన్‌లైన్ ప్రక్రియ, కొత్త పెన్షన్ దరఖాస్తుల స్వీకరణ, ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ నోటీసుల విచారణ తదితర అంశాలపై సమీక్షించారు.అనంతరం నగరపాలక సంస్థ కళాభారతి ఆవరణలో ఏర్పాటు చేసిన సర్ నోటీసు విచారణ కౌంటర్లను కమిషనర్ పరిశీలించారు. సెప్టెంబర్ 22 వరకు కౌంటర్లు అందుబాటులో ఉంటాయని తెలిపారు. నోటీసులు అందుకున్న ఓటర్లు నిర్ణయించిన తేదీల్లో నోటీసుతో పాటు అవసరమైన ధ్రువీకరణ పత్రాలతో కౌంటర్లను సంప్రదించి విచారణ ప్రక్రియను పూర్తి చేసుకోవాలని సూచించారు. సర్ విచారణ కోసం మొత్తం 20 కౌంటర్లు ఏర్పాటు చేయాలని, టేబుల్స్, కుర్చీలు, కూలర్లు, టెంట్లు, తాగునీరు, పోలింగ్ బూత్ నంబర్లతో ప్లెక్సీలు, పత్రాల భద్రతకు ట్రంకు పెట్టెలు, కంప్యూటర్లు, సిబ్బంది, ప్రత్యేక హెల్ప్‌డెస్క్, మెడికల్ కౌంటర్ వంటి సౌకర్యాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. నోటీసులు అందుకున్న వారు బీఎల్ఓల ద్వారా ఆన్‌లైన్ ప్రక్రియ పూర్తి చేసుకోవాలని సూచించారు. చేయూత పెన్షన్లకు సంబంధించిన కొత్త దరఖాస్తులను ఆగస్టు 31 వరకు స్వీకరిస్తామని కమిషనర్ తెలిపారు. స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ, చేయూత పెన్షన్ల ఆన్‌లైన్ ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. సమావేశంలో అదనపు కమిషనర్ ఆయాజ్, డిప్యూటీ కమిషనర్లు ఖాదర్ మొహియుద్దీన్, వేణు మాధవ్, అసిస్టెంట్ కమిషనర్ రాజమనోహర్, ఈఈ లచ్చిరెడ్డి, ఏఈఆర్వో రాజేష్, ఏఈ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

రూపం, ఆత్మవిశ్వాస పునరుద్ధరనకే ప్లాస్టిక్ సర్జరీ

◗ప్లాస్టిక్ సర్జన్ డాక్టర్ శశికాంత్ మద్దు

కరీంనగర్ హెల్త్, ప్రభాతవార్త:



ప్లాస్టిక్ సర్జరీ అనేది కేవలం రూపాన్ని మార్చడం మాత్రమే కాకుండా అవయవాల పనితీరును, ఆత్మవిశ్వాసాన్ని పునరుద్ధరించడానికి ఉపయోగ పడుతుందని తెలిపారు. సోమాజిగూడలోని యశోద హాస్పిటల్స్ కు చెందిన ప్లాస్టిక్ సర్జన్ డాక్టర్ శశికాంత్ మద్దు అన్నారు. స్థానిక యశోద మెడికల్ సెంటర్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. యశోద హాస్పిటల్స్ లో ఖిసెంటర్ ఫర్ ఎక్సలెన్స్ ఇన్ ప్లాస్టిక్ సర్జరీఖి ప్రారంభమైందని తెలిపారు. ప్రత్యేకమైన రైనోప్లాస్టీ, లైపోసక్షన్, క్లిష్టమైన పీడియాట్రిక్ రీకన్‌స్ట్రక్షన్ వంటి అధునాతన కాస్మెటిక్, రీకన్‌స్ట్రక్టివ్ ప్లాస్టిక్ సర్జరీలను ఒకేచోట అందిస్తుందన్నారు. హాస్పిటల్ మల్టీడిసిప్లినరీ ఇన్ఫ్రాస్ట్రక్చర్, అధునాతన సాంకేతిక పరిజ్ఞాన మద్దతుతో సమగ్రమైన సంరక్షణను అందించడమే లక్ష్యం అని చెప్పారు. ముఖ సౌందర్యాన్ని పెంపొందించడంతో పాటు శ్వాస సంబంధిత సమస్యలను సరిచేసే స్పెషలైజ్డ్ ప్రైమరీ, రివిజన్, ప్రిజర్వేషన్, ఫంక్షనల్ రైనోప్లాస్టీ సేవలను అందిస్తారని పేర్కొన్నారు. కచ్చితమైన ఫలితాల కోసం అధునాతన 3డి ఇమేజింగ్, ఫోటోగ్రఫీ, సిమ్యులేషన్, సర్జికల్ ప్లానింగ్ ఉపయోగిస్తారని వివరించారు. బాడీ కాంటౌరింగ్ సేవలలో వివిఎస్ ఈఆర్, హై డెఫినిషన్ లైపోసక్షన్ ఉంటాయన్నారు. చీలిక పెదవి, అంగిలి, మైక్రోటియా, క్రానియో ఫేషియల్ అసాధారణతలు, పుట్టుకతో వచ్చే చేతి లోపాలు, కాలిన గాయాల వైకల్యాలు, వాస్కులర్ మాల్‌ఫార్మేషన్స్ వంటి క్లిష్టమైన పీడియాట్రిక్ రీకన్‌స్ట్రక్టివ్ సర్జరీలపై ప్రత్యేక దృష్టి సారిస్తుందన్నారు. పీడియాట్రిక్ అనస్థీషియా, స్పీచ్ థెరపీ, ఫిజియోథెరపీ నిపుణులతో కూడిన మల్టీడిసిప్లినరీ విధానాన్ని అనుసరిస్తూ పిల్లలకు మెరుగైన సంరక్షణ అందిస్తున్నారని తెలిపారు. అత్యాధునిక ఆపరేషన్ థియేటర్లు, 3డి ఇమేజింగ్ సిస్టమ్‌లు, క్రిటికల్ కేర్ మౌలిక సదుపాయాలతో ఏర్పాటు చేసిన ఈ సెంటర్, హైదరాబాద్‌తో పాటు ఇతర ప్రాంతాల వారికి కూడా అధునాతన సర్జరీలను మరింత చేరువ చేయాలని లక్ష్యంగా పెట్టుకుందన్నారు.

అల్ఫోర్స్ ఇటెక్నో స్కూల్‌లో ఘనంగా రక్షాబంధన్ వేడుకలు

◗సాంప్రదాయమైన పండుగ రక్షాబంధన్

కరీంనగర్ ఎడ్యుకేషన్, ప్రభాతవార్త:





భారతదేశం పండుగలకు నిలయమని, సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకాని అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ టెక్నో పాఠశాలలో నిర్వహించిన ముందస్తు రక్షాబంధన్ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరై వారు మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత దేశంలో రక్షాబంధన్ పండుగకు ప్రత్యేకత ఉన్నదని, మతసామరస్యాన్ని పెంపొందిస్తుందని తెలుపుతూ సోదర భావాన్ని సైతం పెంపొందిస్తుందని తద్వారా అభివృద్ధి చేరవేగంగా జరుగుతుందని వారు చెప్పారు. సోదరులు సోదరీమణులకు అండగా నిలుస్తామని ఎల్లప్పుడూ రక్షణగా ఉంటామని ప్రతిజ్ఞ చేస్తారని ఇది గొప్ప సాంప్రదాయమని సంతోషం వ్యక్తం చేశారు. ఇది ప్రేమ, నమ్మకం, బాధ్యత, అనురాగం కుటుంబం బంధాలకు ప్రత్యేకమైనదని అని తెలుపుతూ భారతీయ సంప్రదాయాలు విలువలు కుటుంబం సంబంధాల గొప్పతనాన్ని చాటిచెప్పే ఈ పండుగ ప్రతి ఒక్కరిలో సోదర భావాన్ని పరస్పర గౌరవాన్ని పెంపొందిస్తూందని చెప్పారు వేడుకలలో భాగంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేకంగా నృత్య ప్రదర్శనలు ఆలోచింపచేసాయి. అన్నయ్య నా అన్నయ్య, అన్నా చెల్లెల అనుబంధం తదితర నృత్య ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. పాఠశాలలోని అన్నదమ్ములు అక్క చెల్లెలు సాంప్రదాయ దుస్తుల్లో విచ్చేసి పండుగ వాతావరణాన్ని రెట్టింపు చేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

వసంత్ వ్యాలీలో ఘనంగా రక్షాబంధన్ వేడుకలు

కరీంనగర్ ఎడ్యుకేషన్, ప్రభాతవార్త :

కరీంనగర్ హనుమాన్ నగర్ లోని వసంత్ వ్యాలీ పాఠశాలలో గురువారం ఘనంగా రక్షాబంధన్ వేడుకలను పాఠశాల చైర్మన్ ఏ, బుచ్చిరెడ్డి విద్యార్థులు ఉపాధ్యాయుల మధ్య ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రక్షాబంధన్ అన్నా చెల్లెల అనుబంధానికి ప్రతిరూపమని అన్నారు. నీకు నేను రక్ష నీవు నాకు రక్ష మనమందరం దేశానికి రక్షా అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్ర మంలో విద్యార్థులు ఒకరికొకరు సోదర భావంతో రాఖీలను కట్టుకొని పండుగ వాతావరణం నెలకొల్పారు. ఈ సందర్భంలో విద్యార్థుల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కరీంనగర్ వార్త



నేదునూర్ పాఠశాలలో రక్షా బంధన్ కార్యక్రమం

తిమ్మాపూర్, ప్రభాత వార్త :



మండలం లోని నేదునూర్ జడ్పి పాఠశాల లో గురువారం రక్షా బంధన్ ముందస్తు వేడుకలను నిర్వహించినట్లు హెచ్ ఎం లక్ష్మణ్ రావు తెలిపారు. విద్యార్థి విద్యార్థునుల్లో ఒకరికొకరు రక్ష అనే భావాన్ని విస్మృత పర్చాలనే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు.మొక్కలను కూడా సంరక్షించే బాధ్యతకూడా పెరిగేలా మొక్కలకు కూడా రాఖీలను కట్టించి నట్లు, రాఖీ లను సమకూర్చిన బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు బూట్ల శ్రీనివాస్ పేర్కొన్నారు.ఉపాధ్యాయ బృందం,సిబ్బంది, తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఘనంగా రాఖీ సంబరాలు

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త :



రాఖీ పండుగను పురస్కరించుకుని కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్‌లో రాఖీ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా పోలీస్ సిబ్బంది స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న అధికారులకు, తోటి పోలీస్ సిబ్బందికి రాఖీలు కట్టి, స్వీట్లు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. పోలీస్ శాఖలో సోదరభావం, ఆత్మీయత, పరస్పర గౌరవాన్ని చాటేలా ఈ కార్యక్రమం సాగింది.ఈ కార్యక్రమంలో కరీంనగర్ రూరల్ సీఐ అనుముల నిరంజన్ రెడ్డి, ఎస్ఐ లక్ష్మణ్ రెడ్డిలతో పాటు పలువురు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. మహిళా సిబ్బంది శైలజ, పద్మజ, రేనా, సుప్రియ, కీర్తన తదితరులు పోలీస్ అధికారులకు, సిబ్బందికి రాఖీలు కట్టారు.ఈ సందర్భంగా సీఐ నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ... రాఖీ పండుగ సోదర-సోదరీమణుల మధ్య ప్రేమ, ఆప్యాయత, రక్షణకు ప్రతీకగా నిలుస్తుందని తెలిపారు. పోలీస్ సిబ్బంది అంతా ఒకే కుటుంబ సభ్యుల మాదిరిగా ఐకమత్యంతో విధులు నిర్వహిస్తూ ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలని ఆకాంక్షించారు. ఈ రాఖీ సంబరాలతో కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్‌లో పండుగ వాతావరణం, సందడి నెలకొంది.

నూతన వధూవరులను ఆశీర్వదించిన సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం

పెద్దపల్లి, ప్రభాతవార్త:

కరీంనగర్ జిల్లా కేంద్రంలోని దాసరి గార్డెన్స్ లో గురువారం నరెడ్ల లక్ష్మీనారాయణ సరోజన దంపతుల కుమార్తె అనూష, ఎలగందుల రాజేశ్వరి లక్ష్మయ్య కుమారుడు సాఫ్ట్ వేర్ ఇంజనీర్ హరీష్ వివాహ వేడుకలు గురువారం జరిగాయి. ఈ వేడుకల్లో సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం, తెలంగాణ ఎస్సీ , ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ వ్యవస్థాపకులు ఆరెల్లి మల్లేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆయన వెంట హైకోర్టు స్టాండింగ్ కౌన్సిల్ మెంబర్, లాల రామ్, రిటైర్డ్ ఎస్సై లాల మురళి, రాజా ధరణి మిత్ర, కృష్ణ మోహన్ గుజ్జేటి తిరుపతి తదితరులున్నారు



మా ఇంటికి హక్కు పత్రం ఇప్పించండి.

ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డికి మాజీ ఆర్మీ జవాన్ దంపతుల మొర

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:

స్థానిక క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిని రిటైర్డ్ ఆర్మీ జవాన్ షేక్ హాబీబుల్లా దంపతులు కలిసి తమకు న్యాయం చేయాలని వినతి పత్రం అందజేశారు. 1998లో పదవీ విరమణ అనంతరం వచ్చిన డబ్బులతో హుజురాబాద్‌లోని గణేష్ ఏరియాలో (సర్వే నంబర్లు 312/3, 312/4) 5.27 ఎకరాల వ్యవసాయ భూమిని కొనుగోలు చేసి, అందులో ఇల్లు నిర్మించుకుని, బావి తవ్వించుకుని వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. అయితే, గత ప్రభుత్వం డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల నిర్మాణం కోసం వారి ఇంటి స్థలాన్ని మినహాయించి, మిగతా భూమినంతటినీ స్వాధీనం చేసుకుంది. అప్పటినుండి కనీసం తమ ఇంటి స్థలానికైనా హక్కు పత్రం ఇప్పించాలని కలెక్టర్ తో సహా సంబంధిత అధికారులందరికీ మొరపెట్టుకున్నా ఎలాంటి న్యాయం జరగలేదని వారు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు.ప్రస్తుతం తమకు ఈ ఇల్లు తప్ప వేరే ఆధారం లేదని, ప్రభుత్వం నుండి ఇప్పటివరకు ఎలాంటి లబ్ధి పొందలేదని దంపతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ వయసులో అధికారుల చుట్టూ తిరిగే ఓపిక తమకు లేదని,



ఎలాగైనా ఇంటి స్థలానికి హక్కు పత్రం ఇప్పించడంతో పాటు మున్సిపాలిటీ అధికారుల ద్వారా ఇంటి నంబర్ కేటాయించేలా చూడాలని కోరారు. ఆర్మీ జవాన్ దంపతుల దీనస్థితికి చలించిన ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తక్షణమే స్పందించి, స్థానిక రెవెన్యూ అధికారులతో మాట్లాడి వారికి తగిన న్యాయం జరిగేలా చూస్తానని హామీ ఇచ్చారు.

హైవే పక్కన చెత్త వేయొద్దు.. పచ్చదనం పెంచాలి

-హుజురాబాద్ డంపింగ్ యార్డును రాత్రివేళ పరిశీలించిన జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:

హైవే పక్కన చెత్త వేయకుండా... పచ్చదనం పెంపొందించేలా మొక్కలను నాటాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా తెలిపారు. హుజురాబాద్ పట్టణ పరిధిలోని సిర్సపల్లి సమీపంలో జాతీయ రహదారి 563ని ఆనుకొని ఉన్న డంపింగ్ యార్డును గురువారం రాత్రి జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా ఆకస్మికంగా తనిఖీ చేశారు. జాతీయ రహదారి వెంట నిత్యం వేలాది వాహనాలు రాకపోకలు సాగిస్తున్న నేపథ్యంలో, రహదారిని ఆనుకొనే ఈ డంపింగ్ యార్డ్ ఉండటం పట్ల భారత జాతీయ రహదారుల ప్రాధికారత సంస్థ అభ్యంతరం వ్యక్తం చేయడంతో కలెక్టర్ ఈ స్థలాన్ని స్వయంగా సందర్శించి క్షేత్రస్థాయిలో పరిస్థితులను పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడే ఉన్న రెవిన్యూ, మున్సిపల్ అధికారులతో సమీక్ష నిర్వహించి పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. జాతీయ రహదారిని ఆనుకొని ఉన్న స్థలంలో చెత్త డంప్ చేయడాన్ని తక్షణమే నిలిపివేయాలని స్పష్టం చేశారు. ప్రస్తుతమున్న స్థలంలోనే రహదారికి కొంత దూరం వెనక్కి వ్యర్థాలను వేయాలని, అలాగే రహదారికి ఆనుకుని ఉన్న ఖాళీ స్థలంలో విస్తృతంగా పచ్చదనం పెంపొందించేలా మొక్కలు నాటి వాటిని కంటికి రెప్పలా సంరక్షించాలని సూచించారు. హుజురాబాద్ పట్టణంలోని వివిధ డివిజన్ల



నుంచి ప్రతిరోజూ సేకరించే చెత్తను డంపింగ్ యార్డుకు తరలించే ప్రక్రియలో మార్పులు చేయాలని, చెత్త వాహనాలు జాతీయ రహదారి మీదుగా రావడం వల్ల ఇబ్బందులు తలెత్తుతున్నాయని అన్నారు. దీనిని నివారించేందుకు రెవిన్యూ, మున్సిపల్ విభాగాలు పరస్పర సమన్వయంతో వ్యవహరించి, ట్రాక్టర్లు తదితర చెత్త సేకరణ వాహనాలు జాతీయ రహదారి మీదుగా వెళ్లకుండా ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా డంపింగ్ యార్డులోకి ప్రవేశించేలా పక్కా ప్రణాళికలు సిద్ధం చేసి అమలు చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట జిల్లా అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, ఆర్టీవో నాయక్ వాడి జలకుమారి, ఎన్.హెచ్.ఏ.ఐ ప్రాజెక్టు డైరెక్టర్ భరద్వాజ్, స్థానిక తహశీల్దార్ జక్కని నరేందర్ లతో పాటు ఇతర రెవిన్యూ, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

దాతృత్వాన్ని చాటుకున్న ప్రవాస భారతీయుడు

వీణవంక, ప్రభాత వార్త:



వీణవంక మండలము మామిడాలపల్లి గ్రామానికి చెందిన పెయింటర్ కల్వల రాజకుమార్ ఇటీవల ఘనముక్కుల గ్రామములో ఇంటికి పెయింటింగ్ చేస్తుండగా విద్యుత్ ప్రమాదానికి గురై అవచేతనుడై కుటుంబాన్ని పోషించడాన్ని కష్టంగా మారడంతో అదే గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు చింతల నిర్మల శ్యాంసుందర్ రెడ్డి ఎంతో కొంత ఆర్థిక సహాయం అందించాలనే ఉద్దేశ్యముతో,అమెరికాలో ఉద్యోగం చేస్తున్న చిన్న కుమారుడు మదన్ మోహన్ రెడ్డి బాధితుని గాథ తెలుపగా పది వేలు అందించాల నీ పంపించగా గురువారం శ్యామ్ సుందర్ రెడ్డి దంపతులు బాధితుడి రాజకుమార్ అందజేశాడు. అంతేకాకుండా, బాధితుని పిల్లల చదువుకోసం ప్రతి సంవత్సరం ఐదు వేలు అందించనున్నట్లు తెలిపాడు. ఆయన వెంట వార్డు మెంబర్ గుండెటి మోనిక,నాయకులు కిష్టయ్య,తిరుమలేశ్ లు ఉన్నారు.

ఘనంగా తీజ్ ఉత్సవాలు

గంభీరావుపేట, ప్రభాతవార్త: గంభీరావుపేట మండలం దమ్మన్నపేట గిరిజన తండాలో గురువారం సాయంత్రం తీజ్ ఉత్సవాలు ఘనంగా జరిగాయి. గిరిజన యువతి మహిళలు నారు మొలకలను నెత్తిన పెట్టుకొని ఊరేగింపుగా వెళ్లి దైవాన్ని పూజించారు. ప్రతి ఏటా మాదిరిగానే ఉత్సవాలు జరుపుకున్నారు. దారి పొడవునా గిరిజన మహిళల సంప్రదాయ నృత్యం పలువురిని ఆకట్టుకున్నాయి.కార్యక్రమంలో తండాకు చెందిన గిరిజన యువతి యువకులు మహిళలు పంచాయతీ పాలకవర్గ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

బైక్ అదుపుతప్పి వ్యక్తి మృతి

ఇల్లందకుంట, ప్రభాతవార్త :



కరీంనగర్ జిల్లా ఇల్లందకుంట మండలం కనగర్తి గ్రామ శివారులో ఈ నెల 14న జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన మేకల ప్రభాకర్ (40) చికిత్స పొందుతూ గురువారం రాత్రి మృతి చెందాడు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలం గుండేడు గ్రామానికి చెందిన ప్రభాకర్ ఆగస్టు 14న రాత్రి బైక్‌పై వెళ్తుండ గా కనగర్తి శివారులో ప్రమాదానికి గురయ్యాడు. తీవ్ర గాయాలు కావడంతో తొలుత జమ్మికుంట ప్రభుత్వ ఆసుపత్రికి, అనంతరం వరంగల్ ఏం.జి.ఏం ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మృతి చెందారని మృతుడి భార్య రమాదేవి ఫిర్యాదు మేరకు ఇల్లందకుంట పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

మార్కెట్ యార్డ్ కు మూడు రోజులు సెలవు

మార్కెట్ చైర్ పర్సన్ పుల్లూరు సప్న

జమ్మికుంట/హుజురాబాద్,ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలో రెండవ అతిపెద్ద కాటన్ మార్కెట్ గా పేరుగాంచిన జమ్మికుంట మార్కెట్ యార్డ్ కు మూడు రోజులు సెలవు ఉన్నందున రైతులు గమనించగలరని మార్కెట్ చైర్పర్సన్ పుల్లూరు సప్న గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 28వ తేదీ రాఖీ పౌర్ణమి సందర్భంగా, 29వ తేదీ శనివారం మార్కెట్ యార్డ్ కు సెలవు ఆదివారం 30వ తారీకు సాధన సెలవు ఉన్నందున మూడు రోజులు సెలవు సందర్భంగా మార్కెట్ యార్డు ముసివేసి ఉంటుందని రైతులు గమనించి తిరిగి సోమవారం మార్కెట్ యార్డ్ తిరిగి పున ప్రారంభం అవుతుందని పేర్కొన్నారు. రైతులు తమ సరుకులను మార్కెట్ యార్డ్ కు తరలించకుండా సోమవారం తీసుకొని రాగలరని రైతులను కోరారు.



హుజూరాబాద్ వార్త

ఎస్ఐఆర్ పై అవగాహన సదస్సు

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:



ఎన్నికలసంఘం చేపట్టిన ఎస్ఐఆర్ కార్యక్రమం రెండో విడత పై గురువారం హుజురాబాద్ మున్సిపల్ కార్యాలయ సమావేశ మందిరంలో బిఎల్ఓలకు అవగాహన సదస్సు జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మొదటి విడత ఎస్ఐఆర్ లో ఓటర్ల దగ్గర తీసుకున్న గణన ఫారాలు తర్వాత దానిని డిజిటలైజేషన్ చేయడం జరిగిందని, అనంతరం చిన్నచిన్న పొరపాట్లు ఉన్నవారికి నోటీసులు అందిస్తున్నామని అన్నారు. నోటీసులు అందుకున్న వారి నుండి సమాధానం తప్పనిసరిగా తీసుకోవాల ని,వారికి రసీదు ఇవ్వాలని సూచించారు.ఎలాంటి సందేహాలున్న ఉన్నతాధికారుల దృష్టికి తీసుకొని వెళ్లాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ రావుల భూపాల్ రెడ్డి, మండల రెవెన్యూ కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ బాలకిషన్,మున్సిపల్ సీనియర్ అసిస్టెంట్ వాణి, రఘు, బిఎల్ఓలు పాల్గొన్నారు.

నేడు రాఖీ పండుగ

ముస్తాబైన మార్కెట్, షాపుల్లో కిటకిట

కమలాపూర్: ప్రభాత వార్త.



అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీక అయిన రాఖీ పండుగ శుక్రవారం కావడంతో మార్కెట్ లో కోలాహలం నెలకొంది.కమలాపూర్, మండల కేంద్రాల్లోని రాఖీషాపులు, స్వీట్ షాపులు రాఖీలతో కళకళలాడుతున్నాయి. రంగురంగుల డిజైనర్ రాఖీలు, రుద్రాక్ష రాఖీలు, స్టోన్ రాఖీలు, చిన్నారుల కోసం కార్టూన్ రాఖీలు మార్కెట్లోకి వచ్చాయి. రూ.10 నుంచి రూ.250 వరకు వివిధ ధరల్లో అందుబాటులో ఉన్నాయి.నేడు పండుగ కావడంతో ఈ రోజు షాపుల వద్ద మహిళలు, యువతులు గురువారం బారులు తీరారు. సోదరులకు ఇచ్చేందుకు చొక్కాలు, గిఫ్ట్ ఆర్టికల్స్, స్వీట్లను కొనుగోలు చేస్తున్నారు. స్వీట్ షాపుల్లో లడ్డూ, కాజూ కట్లీ, రసగుల్లాలకు డిమాండ్ పెరిగింది.అక్కాచెల్లెళ్లు తమ సోదరులకు రాఖీ కట్టేందుకు ఏర్పాట్లు పూర్తి చేసుకోగా, మార్కెట్ మొత్తం పండుగ శోభను సంతరించుకుంది.

ఓటరు ముసాయిదా

జాబితాకు హాజరైన జిల్లా ప్రధాన కార్యదర్శి

వీణవంక,ప్రభాతవార్త:



కేంద్రఎన్నికల సంఘం ఆదేశాను సారం ఓటరు ముసాయిదా జాబితాపై గురువారం మండలంలో 26 గ్రామాల్లో ఏర్పాటు చేసిన సభల్లో బూత్ స్థాయి అధికారులు చదివి వినిపించారు.కాగా కిష్టం పేట గ్రామములో జరిగిన ముసాయిదా ఓటరు జాబితా సభకు జిలా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వావినీల సత్యనారాయణ హాజరయ్యారు.అనంతరం ఆయన జాబితాను పరిశీలించారు.

పుట్టగొడుగుల సాగుతో అదనపు ఆదాయం

రైతు వేదికలో పుట్టగొడుగుల పెంపకంపై ఉచిత శిక్షణ

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



పుట్టగొడుగుల వంటి అనుబంధ రంగాలను ఎంచుకుంటే రైతులు అదనపు ఆదాయం పొందవచ్చని పలువురు అధికారులు తెలిపారు. గురువారం పాలకుర్తిలోని రైతు వేదికలో పుట్టగొడుగుల పెంపకంపై ఉచిత శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి బత్తిని శ్రీనివాస్ మాట్లాడుతూ రైతులు కేవలం సాధారణ పంటలపైనే ఆధారపడకుండా వ్యవసాయ అనుబంధ రంగాలు ఎంచుకోవాలని కోరారు. పిజెటిఎసఎయు శాస్త్రవేత్త ఎం. రాజేంద్ర ప్రసాద్ పుట్టగొడుగుల యూనిట్ ప్రారంభం నుంచి మార్కెటింగ్ వరకు పూర్తి వివరాలను సబ్‌స్ట్రేట్ తయారీ, స్పాన్ తయారీ, అనుకూల వాతావరణం, సంరక్షణ పద్ధతులపై ప్రత్యక్ష ప్రదర్శన ద్వారా రైతులకు అవగాహన కల్పించారు. మండల వ్యవసాయ



అధికారి బండి ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ స్థానిక మహిళలు శిక్షణ పొందితే వారికి మార్కెటింగ్ గొలుసు ఏర్పాటు చేసి తక్కువ పెట్టుబడితో ఎక్కువ ఆదాయం వచ్చేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. మొదటి విడతగా మహిళా సర్పంచులు, స్థానిక యువత, మహిళా గ్రూపులకు శిక్షణ ఇచ్చి, వారి ద్వారా గ్రామాల్లోని ఇతరులకు అవగాహన కల్పిస్తామన్నారు. అనంతరం శిక్షణ పొందిన రైతులకు ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్త ఎం. రాజేంద్రప్రసాద్, జిల్లా వ్యవసాయ అధికారి బత్తిని శ్రీనివాస్, సహాయ వ్యవసాయ సంచాలకులు జే. కాంతారావు, వ్యవసాయ అధికారి బండి ప్రమోద్ కుమార్, పాలకుర్తి, రాణాపూర్, జీడి నగర్, గుడిపల్లి, రామారావు పల్లి సర్పంచులు, వ్యవసాయ విస్తరణ అధికారులు ఎం. సువర్ణరేఖ, కే. శ్రీకాంత్, జే. సుష్మ, రైతులు, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

పచ్చదనం పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

కొత్తపల్లి సర్పంచ్ పెర్క రిబ్కా సంతోష్

కొత్తపల్లి గ్రామంలో వనమహోత్సవం, మొక్కలు నాటిన సర్పంచ్

పెద్దపల్లి రూరల్, ప్రభాతవార్త:

గ్రామంలో పచ్చదనం పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, ప్రతి కుటుంబం మొక్కలు నాటి వాటిని బాధ్యతగా సంరక్షించాలని కొత్తపల్లి సర్పంచ్ పెర్క రిబ్కా సంతోష్ అన్నారు. గురువారం పెద్దపల్లి మండలం కొత్తపల్లి గ్రామంలో గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో వనమహోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పెర్క రిబ్కా సంతోష్ పాల్గొని మొక్కలు నాటారు. సర్పంచ్ మాట్లాడుతూ చెట్ల పెంపకంతోనే స్వచ్ఛమైన గాలి, పర్యావరణ సమతుల్యత సాధ్యమవుతాయని చెప్పారు. భవిష్యత్ తరాల ఆరోగ్యానికి పచ్చదనమే కీలకమని తెలిపారు. గ్రామాన్ని పచ్చదనంతో నింపడమే లక్ష్యంగా



గ్రామపంచాయతీ నిరంతరం ముందుకు సాగుతుందని స్పష్టం చేశారు. అనంతరం గ్రామ ప్రజలకు ఉచితంగా వివిధ రకాల మొక్కలను అందజేసి, ఇంటి ఆవరణలో నాటాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ పాలకవర్గ సభ్యులు, పంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఓదెల మండల స్థాయి ప్రధానోపాధ్యాయుల సమీక్ష సమావేశం

ఓదెల,ప్రభాతవార్త:

ఓదెల మండల పరిధిలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో మండల విద్యాధికారి వై రమేష్ అధ్యక్షతన గురువారం ఎంఈఓ కార్యాలయంలో మండల స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో తొలిమెట్టు, ఎఫ్ఎల్ఎన్, ఎల్ఐపీ కార్యక్రమాల అమలు, పాఠశాలల వారీగా విద్యా పురోగతిపై సమీక్ష నిర్వహించారు. విద్యార్థుల అభ్యసనా సామర్థ్యాలను మెరుగుపరిచే దిశగా చేపడుతున్న కార్యక్రమాల పురోగతిని ప్రధానోపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు.అదేవిధంగా పాఠశాలలకు సంబంధించిన యూడైస్, అపార్, ఎఫ్ఆర్ఎస్ అటెండెన్స్ వివరాలను సకాలంలో నమోదు చేయాలని ప్రధానోపాధ్యాయులకు సూచించారు. పాఠశాలలకు పంపిణీ చేసిన షూస్,



నోట్‌బుక్స్, టెక్స్ట్‌బుక్స్, వర్క్‌బుక్స్ తదితరాల పంపిణీ, వినియోగానికి సంబంధించిన వివరాలను తెలుసుకున్నారుప్రశస్త యాప్, దీక్ష పోర్టల్, నశా ముక్త్ భారత్, బేస్‌లైన్ టెస్ట్, ఎకో క్లబ్ యాక్టివిటీస్ తదితర కార్యక్రమాల అమలు తీరుపై కూడా చర్చించారు. ఆయా కార్యక్రమాలను నిర్దేశిత గడువులో పూర్తి చేసి, పాఠశాలల విద్యా ప్రమాణాల మెరుగుదలకు కృషి చేయాలని సూచించారు.ఈ సమావేశంలో ఎం ఈ ఓ వై రమేష్ తో పాటు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సీఆర్పీలు, ఎంఆర్సీ సిబ్బంది పాల్గొన్నారు.

ముసాయిదా ఓటర్ల జాబితా ప్రదర్శన

-గ్రామ సభలో ముసాయిదా ఓటర్ల జాబితా

గోదావరిఖని,ప్రభాతవార్త:

గ్రామపంచాయతీ ఆవరణలో గురువారం నిర్వహించిన గ్రామసభలో ముసాయిదా ఓటర్ల జాబితాను ప్రదర్శించారు. సర్పంచ్ గాదె ప్రవంతి–సుధాకర్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో జీపీఓ నంది శ్రీనివాస్, అంగన్‌వాడీ టీచర్ సున్నం విజయలక్షి ్మ జాబితాను ప్రజల పరిశీలనకు ఉంచారు.ఈ సందర్భంగా గ్రామస్థులు ముసాయిదా జాబితాలోని వివరాలను పరిశీలించి, ఏవైనా అభ్యంతరాలు లేదా తప్పులు ఉంటే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు.కార్యక్రమంలో



వార్డు సభ్యులు ఉప్పులేటి మల్లమ్మ, డీలర్ మారపెల్లి నర్సింహారెడ్డి, సీఏ నంది లావణ్య, ఆశ కార్యకర్త ఉప్పులేటి రాజేశ్వరి, మెండే మల్లయ్య, జిట్టావేణి కుమార్, గెల్లు చేరాలు, రంగ సాయి, బండోజు తిరుపతి, సున్నం శోభ, కొత్తకొండ స్వప్న, గుడికందుల లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ముందస్తు రాఖీ పండుగ

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త:మ్తండల కేంద్రంలోని వేదవ్యాస హై స్కూల్లో ముందస్తు రక్షాబంధన సంబరాలను ఘనంగా నిర్వహించుకున్నారు ఇందులో భాగంగా విద్యార్థులచే తహసీల్దార్ రాముడు కార్యాలయ సిబ్బందికి,మండల విద్యాధికారికి సిరిమల్ల మహేష్ స్థానిక సర్పంచ్ బంగారి రమేష్, వారి సిబ్బందికి, ఎంపీడీవో సురేష్ కుమార్ ప్రభుత్వ వైద్యులు డాక్టర్ మహేందర్ స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ అఫ్ పోలీస్ గట్ల సుధాకర్, లకు రాఖీ కట్టడం కట్టించి శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా తహసిల్దార్ రాముడు మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతో పాటుసంస్కృతిసాంప్రదాయాలు తెలపడం ద్వారా క్రమశిక్షణ సామాజిక స్పృహ కలుగుతుందని తెలిపారు.అనంతరం విద్యార్థులకు మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ జూపాక ఉమామహేశ్వర్ డైరెక్టర్ గుర్రం దివాకర్ ప్రిన్సిపల్ కోటసదయ్య ఉపాధ్యాయునిఉపాధ్యాయులు పాల్గొన్నారు



స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

జూలపల్లి,ప్రభాతవార్త:



జూలపల్లి మండలం పెద్దాపూర్ గ్రామంలో బుధవారం తెలంగాణ ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టినటువంటి స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ కార్యక్రమాన్ని సర్పంచ్ తొగరు శ్రీనివాస్ ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ శ్రీనివాస్ మాట్లాడుతూ స్మార్ట్ కార్డ్స్ పంపిణి అనేది నిరంతర ప్రక్రియ అని దీని కోసం ప్రజలు ఇబ్బంది పడాల్సిన అవసరం లేదని కార్డు రాని వారు ఎవరైనా ఉంటె స్థానిక జిపిఒ కి తెలియజేయాలనీ ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు నల్లల లావణ్య,తీగల అశోక్, బుర్ర పద్మ,పెసరు లచ్చయ్య,ఎం డి షాహీన్,కళ్ళేపెల్లి స్వామి, గ్రామస్తులు బుర్ర మహేష్,పనుగట్ల సంపత్,దాడి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఏఐకేఎంఎస్ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలి

మల్కాపూర్‌లో వాల్ పోస్టర్లు విడుదల

ఎన్టీపీసీ, ప్రభాతవార్త :

మంచిర్యాల పట్టణంలో సెప్టెంబర్ 8,9 తేదీల్లో నిర్వహించనున్న



ఏఐకేఎంఎస్ 9వ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని కోరుతూ మల్కాపూర్ గ్రామంలో గురువారం వాల్ పోస్టర్లను విడుదల చేశారు.ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు మేరుగు చంద్రయ్య, జిల్లా అధ్యక్షుడు గుండేటి మల్లేశం మాట్లాడుతూ.. వ్యవసాయ రంగం తీవ్ర సంక్షోభంలో ఉందని, రైతులకు పంటలకు గిట్టుబాటు ధర కల్పించడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయని ఆరోపించారు. రైతులు, వ్యవసాయ కార్మికులు, ఉపాధి కూలీల సమస్యలపై మహాసభల్లో చర్చించి భవిష్యత్ కార్యాచరణ రూపొందిస్తామని తెలిపారు.మహాసభలకు రైతులు, వ్యవసాయ కార్మికులు, ఉపాధి కూలీలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో జిల్లా నాయకులు గుండు రాజయ్య, ఐ. రాజేశం, రైతులు గుండు రవి, సన్నీ, పెసరి భూమయ్య, బరిగెల శ్రీను, ఊరుకొండ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తికి రెండు చోట్ల ఓటు కలిగి ఉంటే నేరం

కాల్వశ్రీరాంపూర్ ప్రభాతవార్త:ఒక వ్యక్తికి రెండు చోట్ల ఓటు కలిగి ఉంటే నేరమని స్థానిక తహసీల్దార్ రాపెల్లి రాముడుపేర్కొన్నారు.. సర్ కార్యక్రమంలో భాగంగా మండలంలోని అన్ని గ్రామాల్లో గురువారం గ్రామ సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా కూనారంలో జరిగిన గ్రామ సభలో తహసీల్దార్ మాట్లాడుతూగ్రామంలో మరణించిన, డబుల్ ఓట్లను తొలగించామని తెలిపారు. నాన్ మ్యాపింగ్ ఓట్లకు సంబంధిత ఓటర్లకు నోటీసులు ఇచ్చామన్నారు. అక్టోబర్ 1 నాటికి 18 సంవత్సరాలు నిండిన యువతీ. యువకులు ఓటు హక్కుకు దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మంథని రాజయ్య, ఉప సర్పంచ్ తిరుపతి, జీపీవో శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



ఆరోగ్య కేంద్రం ఆకస్మిక తనిఖీ

రామడుగు, ప్రభాతవార్త :

మండలంలోని గుండి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. బి. రాజగోపాల్ రావు గురువారం సందర్శించి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పీహెచ్‌సీలోని రిజిస్టర్లు, రికార్డులను పరిశీలించారు. వ్యాక్సిన్ల కోల్డ్ చైన్ నిర్వహణలో భాగంగా ఐ ఎల్ ఆర్, డీప్ ఫ్రీజర్లను తనిఖీ చేసి, వాటి నిర్వహణను పరిశీలించారు.అలాగే డ్రై డే కార్యక్రమాలను సమీక్షించి, సిబ్బంది నిర్దిష్ట సమయపాలన పాటిస్తూ, ఆరోగ్య కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలని అవసరమైన సూచనలు జారీ చేశారు. మూవ్‌మెంట్ రిజిస్టర్‌తో పాటు ఇతర రికార్డులను పరిశీలించారు. రోగుల హాజరు, వారికి అందిస్తున్న వైద్య సేవలను సమీక్షి చందంతో పాటు, పీహెచ్‌సీలో స్వయంగా రోగులను పరీక్షించారు. మెడికల్ ఆఫీసర్లు, సిబ్బందితో మాట్లాడి, అవసరమైన మందుల లభ్యత, అమలులో ఉన్న



వివిధ ఆరోగ్య కార్యక్రమాల పురోగతిని సమీక్షించారు. రికార్డులను సక్రమంగా నిర్వహించడం, రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించడం, ఆరోగ్య కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయడం, పీహెచ్‌సీని సజావుగా నిర్వహించడం కోసం సిబ్బందికి అవసరమైన సూచనలు ఇచ్చారు.

కార్యకర్తలే కాంగ్రెస్ పార్టీ బలం

ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

చొప్పదండి,ప్రభాతవార్త:

కార్యకర్తలే కాంగ్రెస్ పార్టీ బలం, అందుకే పార్టీ కార్యకర్తలను కడుపులో పెట్టి చూసుకుంటామని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పేర్కొన్నారు. ఈ మేరకు చొప్పదండి పట్టణానికి చెందిన కార్యకర్త గుర్రం రాజును గురువారం చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ప్రత్యేకంగా సన్మానించి సత్కరించారు. పార్టీ పటిష్టతకు, పార్టీ ప్రకటించిన అభ్యర్థుల గెలుపు కు కార్యకర్తలే సైనికుల పనిచేస్తారని, వారి కష్టం వల్లే పార్టీ అభ్యర్థుల గెలుపు సాధ్యం అవుతుందన్నారు. అందుకే చొప్పదండి నియోజకవర్గం లో పార్టీలో పనిచేసే ప్రతి సామాన్య కార్యకర్తకు న్యాయం చేయడమే తన కర్తవ్యం గా భావించి, పార్టీ నామినేటెడ్ పదవుల్లో కార్యకర్తలకే అవకాశం కల్పిస్తూ, వారికి కాంగ్రెస్ పార్టీ పట్ల నమ్మకం, వారిలో మనోధైర్యాన్ని కల్పించే పార్టీ ఏకైక



పార్టీ కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని మేడిపల్లి సత్యం తెలిపారు. ఈ కార్యక్రమంలో చొప్పదండి సింగిల్ విండో చైర్మన్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, 9వ వార్డు కౌన్సిలర్ గుర్రం రాజేందర్ రెడ్డి, పదో వార్డు కౌన్సిలర్ గుర్రం సుజిత్ రెడ్డి తో పాటు పలువురు పాల్గొన్నారు.

సెయింట్ మదర్ తెరిసా పాఠశాలలో ఘనంగా రక్షాబంధన్ వేడుకలు

చొప్పదండి,ప్రభాతవార్త:

సెయింట్ మదర్ తెరిసా పాఠశాలలో రక్షాబంధన్ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని, రక్షాబంధన్ పండుగ యొక్క విశిష్టతను తెలుసుకున్నారు. విద్యార్థులు పరస్పరం రాఖీలు కట్టుకుని అన్నాచెల్లెళ్ల ఆప్యాయత, ప్రేమ, అనుబంధానికి ప్రతీకగా నిలిచే రక్షాబంధన్ ప్రాముఖ్యతను చాటారు. చిన్నారులు రంగురంగుల రాఖీలతో వేడుకను ఆనందంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఫాదర్ వినోద్ కుమార్ మాట్లాడుతూ రక్షాబంధన్ పండుగ మనలో ప్రేమ, పరస్పర గౌరవం, బాధ్యత, ఆత్మీయతను పెంపొందిస్తుందని తెలిపారు. సోదర సోదరీమణులు



ఒకరినొకరు గౌరవించుకుంటూ, ఎల్లప్పుడూ పరస్పరం సహాయ సహకారాలు అందించుకోవాలని విద్యార్థులకు సందేశమిచ్చారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొని వేడుకను విజయవంతం చేశారు. విద్యార్థుల ఆనందోత్సాహాలతో పాఠశాల ప్రాంగణం సందడిగా మారింది.

18 ఏళ్ళు నిండినవారు ఓటరు నమోదు చేసుకోవాలి

మల్యాల, ప్రభాతవార్త:



18 సంవత్సరాలు నిండిన యువతీ, యువకులు కొత్తగా ఓటర్ నమోదు చేసుకునే అవకాశం కల్పించినందున సద్వినియోగం చేసుకోవాలని గుడిపేట సర్పంచ్ ఇట్టిరెడ్డి శ్వేత అంజిరెడ్డి అన్నారు, గురువారం గ్రామపంచాయతీలో ఓటరు నమోదు సవరణ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన గ్రామ సభలో మాట్లాడారు, గ్రామానికి చెందిన ఓటర్ జాబితాను గ్రామం నుండి వెళ్లిపోయివారు,మరణించిన వ్యక్తులు పేర్లు తొలగించిన ఓటర్ జాబితాను ఈ సందర్భంగా సభలో బి ఎల్ వో లు చదివి వినిపించారు, కార్యక్రమంలో వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి పాల్గొన్నారు,

ఓటరు జాబితా గ్రామ సభలను పరిశీలించిన రాష్ట్ర ఈసీ అధికారి ప్రసూనాంబ

మల్యాల, ప్రభాతవార్త:



మల్యాల మండలంలో ఓటర్ జాబితా సవరణ లో భాగంగా ముసాయిదా జాబితా వెల్లడించేందుకు గాను చేపట్టిన గ్రామసభలను గురువారం రాష్ట్ర ఎన్నికల సంఘం డిప్యూటీ సి ఈ ఓ ప్రసూనాంబ పరిశీలించారు, ఈ సందర్భంగా ముత్యంపేటలోని పోలింగ్ కేంద్రం 320,321,322,323 పరిధిలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్నారు, ఓటర్ నమోదు జాబితాలో వెల్లడించిన వివరాలపై ప్రజల అభిప్రాయాలను తెలుసుకున్నారు, పోలింగ్ కేంద్రాలలో సర్ ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించిన బిఎల్ఓ లను అభినందించారు, కార్యక్రమంలో మల్యాల తహసిల్దార్ శ్రీనివాస్, వ్యవసాయ అధికారి చంద్ర దీపక్, గిర్దవార్ తిరుపతి, సర్పంచ్ ఆదిరెడ్డి, బి ఎల్ ఓ లు, సూపర్వైజర్లు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

మల్యాల లో పర్యావరణ రహిత రాఖీలు

ఘనంగా కళాశాలలో ముందస్తు రక్షాబంధన్

మల్యాల,ప్రభాతవార్త;

మల్యాల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం పర్యావరణ రహిత రాఖీలతో రక్షాబంధన్ కార్యక్రమాన్ని వినూత్నంగా నిర్వహించారు, ఈ సందర్భంగా, విద్యార్థినీ విద్యార్థులు వివిధ చెట్ల ఆకులు, పండ్లు, విత్తనాలు, పువ్వులతో రాఖీలను తయారుచేసి రక్షాబంధన్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు, కళాశాల ప్రిన్సిపాల్ రామకృష్ణ మాట్లాడుతూ, సోదరీ సోదరుల మధ్య అనుబంధానికి ప్రతీక రాఖీ మాత్రమే కాకుండా, సామాజిక బాధ్యతగా గుర్తు చేసే విధంగా పర్యావరణాన్ని కాపాడాలనే సందేశాన్ని రాఖీల ద్వారా తెలియజేయడం పట్ల విద్యార్థుల ప్రతిభను అభినందించారు, అనంతరం కళాశాల ఆధ్యాపకులు ఈ వేడుకల్లో పాల్గొన్నారు,



కొండగట్టు అంజన్న సేవలో రాష్ట్ర ఎన్నికల సంఘం అధికారి

మల్యాల ,ప్రభాతవార్త:



ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు లోని శ్రీ ఆంజనేయ స్వామి వారిని గురువారం తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం డిప్యూటీ సిఇఓ ప్రసూనాంబ దర్శించుకున్నారు, ఈ సందర్భంగా ఆలయ అర్చకులు శ్రీ స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు, అనంతరం శ్రీ స్వామివారి తీర్థప్రసాదాలను అందించి ఆశీర్వచనం చేశారు, కార్యక్రమంలో జగిత్యాల ఆర్డీవో మధుసూదన్ గౌడ్, మల్యాల మండలం తహసిల్దార్ జి, శ్రీనివాస్ , మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ జి, తిరుపతి, ఆలయ సూపరిండెంట్ సునీల్, రాజేందర్ రెడ్డి, అర్చకులు పాల్గొన్నారు.

రేవెల్లి గ్రామంలో ఓటర్ల జాబితా పరిశీలన

ప్రత్యేక గ్రామసభ తో ప్రజలకు మేలు : సర్పంచ్ అజయ్ కుమార్

చొప్పదండి,ప్రభాతవార్త:



రేవెల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో గురువారం సర్పంచ్ బంధారపు అజయ్ కుమార్ అధ్యక్షతన నిర్వహించిన ప్రత్యేక గ్రామసభలో గ్రామానికి సంబంధించిన ఓటర్ల జాబితాను సమగ్రంగా చదివి వినిపించారు. ఈ సందర్భంగా అజయ్ కుమార్ మాట్లాడుతూ లో ఓటర్ల వివరాలు తెలపడం ద్వారా గ్రామసభలను వినియోగించుకోవాలని కోరారు. గ్రామ సర్పంచ్ అజయ్ కుమార్, కార్యదర్శి లుగ్రామసభలో ఓటర్ల జాబితాను ప్రజా సమక్షంలో చదివి వినిపించారు.పేర్ల తప్పులు, చిరునామా సవరణలు లేదా మార్పులు ఉన్నవారికి సంబంధిత నోటీసులు జారీ చేసి సవరణ ప్రక్రియను ప్రారంభించారు.గ్రామసభలో సర్పంచ్, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి, గ్రామ ప్రజలు ప్రత్యక్షంగా పాల్గొని సలహాలు, సూచనలు అందజేశారు.అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటర్ల జాబితాలో సరిగ్గా ఉండేలా చూడడమే ఈ సభ యొక్క ముఖ్య ఉద్దేశ్యం అని అజయ్ కుమార్ పేర్కొన్నారు.



కాంగ్రెస్‌లో భారీ చేరికలు..బీజేపీ, బీఆర్ఎస్‌లపై విప్ ఆది శ్రీనివాస్ సంచలన వ్యాఖ్యలు

వేములవాడ రూరల్ ప్రభాత వార్త

వేములవాడ రూరల్ మండలం మర్రిపల్లి గ్రామానికి చెందిన ఉప సర్పంచ్ రాచర్ల బాలకిషన్ తో పాటు పలువురు వార్డు సభ్యులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న ప్రజా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై వివిధ పార్టీల నాయకులు కాంగ్రెస్‌లో చేరుతున్నారని స్పష్టం చేశారు.కేవలం తమ రాజకీయ ఉనికిని కాపాడుకోవడానికే బీజేపీ నాయకులు ప్రభుత్వంపై అసత్య ఆరోపణలు చేస్తున్నారని ఆది శ్రీనివాస్ ధ్వజమెత్తారు. స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీపై బీజేపీ విమర్శలు చేయడం హాస్యాస్పదమని, గత పదేళ్ల పాలనలో ఒక్క కొత్త రేషన్ కార్డు కూడా ఇవ్వని ఆ పార్టీకి మాట్లాడే హక్కు లేదని మండిపడ్డారు. తెలంగాణలో పేదల కోసం ఉచితంగా సన్న బియ్యం పంపిణీ చేస్తుంటే, బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించిన ఆయన, విమర్శలు మాని అక్కడ కూడా సన్న బియ్యం ఇచ్చి చూపాలని సవాల్ విసిరారు.దేశంలో నిత్యావసర సరుకుల ధరల పెంపునకు, చక్కెర ధరల పెరుగుదలకు కేంద్ర ప్రభుత్వ వైఫల్యాలే కారణమని ఆయన ఆరోపించారు.



యూరియా యాప్ బుకింగ్ విధానాన్ని కేంద్రం తన చేతుల్లోకి తీసుకోవడంపై బీజేపీ నేతలు జవాబు చెప్పాలని డిమాండ్ చేశారు. తెలంగాణ నుంచి కేంద్రానికి వెళ్తున్న పన్నుల నిధులకు అనుగుణంగా రాష్ట్రానికి రావాల్సిన నిధులు రావడం లేదని పేర్కొన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు ఒకే బాటలో పయనిస్తూ చేస్తున్న అవాస్తవ ప్రచారాన్ని కాంగ్రెస్ శ్రేణులు తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రూరల్ మండల అధ్యక్షుడు సోయినేని కర్ణాకర్, వకుళాభరణం శ్రీనివాస్, జాగీరు సురేష్ తదితర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఓటు హక్కును కాపాడుకోవాలి ప్రతి ఓటును నమోదు చేయాలి

రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్
రుద్రంగి ప్రభాత వార్త:

ప్రతి ఒక్కరి ఓటు హక్కును పరిరక్షి ంచడంతో పాటు, అర్హులైన ప్రతి ఒక్కరి ఓటును ఓటరు జాబితాలో నమోదు చేయాలని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. బూత్ లెవల్ ఏజెంట్ల బిఎల్ఎ ల సహకారంతో ఓటరు జాబితాలను క్షుణ్ణంగా పరిశీలించి, ఒక్క అర్హుడి ఓటు కూడా తొలగిపోకుండా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.గురువారం రుద్రంగి మండల కేంద్రంలో గ్రామ సభలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌పాల్గొని లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డుల లను విప్ పంపిణీ చేశారు.వారు మాట్లాడుతూ రుద్రంగి మండల కేంద్రంలో 1,937 అనుమానాస్పద ఓట్లను జాబితాలో చేర్చారని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 70 లక్షల ఓట్లు తొలగించబడ్డాయని పేర్కొంటూ, తొలగించిన ఓట్లపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు గ్రామస్థాయిలో సభలు నిర్వహించాలని సూచించారు. కేంద్ర ఎన్నికల సంఘం, ప్రభుత్వం ఆధార్‌తో ఓటరు వివరాలను అనుసంధానం చేసుకునే అవకాశం కల్పించినప్పటికీ, కొంతమంది పట్టించుకోక పోవడం వల్ల సమస్యలు తలెత్తుతున్నాయని అన్నారు.అర్హత ఉన్న ప్రతి ఒక్కరి ఓటును జాబితాలో చేర్చాలని,



ఒక్క ఓటు కూడా కోల్పోకుండా చూడటం లక్ష్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు.ప్రజా ప్రభుత్వంలో అర్హులందరికీ రేషన్ కార్డులు.గత పదేళ్లలో ఒక్క రేషన్ కార్డు కూడా మంజూరు చేయలేదని విమర్శించిన ఆది శ్రీనివాస్ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అర్హులైన ప్రతి కుటుంబానికి రేషన్ కార్డులు అందించే ప్రక్రియను చేపట్టిందన్నారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. దేశంలో మరే రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణలో సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని పేర్కొన్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో సన్న బియ్యం ఎందుకు పంపిణీ చేయడం లేదని ప్రశ్నించారు.సంక్షేమం, అభివృద్ధి విషయంలో తెలంగాణ రాష్ట్రం ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తోందన్నారు. రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి కార్యక్రమాల ను కొనసాగిస్తున్నామని ఆది శ్రీనివాస్ అన్నారు. ఎన్నికల సమయంలో మాత్రమే రాజకీయాలు చేస్తామని, మిగిలిన సమయంలో ప్రజలందరినీ కలుపుకొని నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్నామని తెలిపారు. మండల అభివృద్ధిలో భాగంగా రూ.1.50 కోట్లతో అంబేద్కర్ చౌక్ నుండి హనుమాన్ టెంపుల్ మీదుగా ఇందిరా చౌక్ వరకు రోడ్డు నిర్మాణ పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయని తెలిపారు.ప్రజలకు అవసర మైన మౌలిక వసతులను కల్పిస్తూ, వేములవాడ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడమే తమ లక్ష్యమని ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు.

వరద వెళ్లి లో నూతన బోట్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

బోట్‌లో ఆలయానికి చేరుకుని ప్రత్యేక పూజలు
బోయిన్ పల్లి ప్రభాత వార్త

బోయినిపల్లి మండలం వరదవెల్లి గ్రామంలోని శ్రీ దత్తాత్రేయ స్వామి ఆలయానికి నిత్య పూజలు, భక్తుల దర్శనాల కోసం బోట్ సౌకర్యాన్ని చొప్పదండి శాసనసభ్యులు డా. మేడిపల్లి సత్యం పునఃప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బోట్‌లో ప్రయాణించి ఆలయానికి చేరుకున్నారు. అనంతరం శ్రీ దత్తాత్రేయ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.మిడ్ మానేరు జలాశయం బ్యాక్‌వాటర్‌తో ఆలయం చుట్టూ నీరు చేరడంతో భక్తులు దర్శనానికి ఇబ్బందులు పడుతున్నారని గ్రహించి బోటు సేవలను పునరుద్ధరించారు. గతంలోనూ భక్తుల దర్శనార్థం బోట్ సౌకర్యం ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. బోట్ సౌకర్యం పునఃప్రారంభం కావడంతో ఆలయంలో నిత్య పూజలు సక్రమంగా కొనసాగడంతో పాటు స్వామివారిని దర్శించుకునే భక్తులకు ప్రయాణ సౌకర్యం కలగనుంది. భక్తుల భద్రతకు అవసరమైన లైఫ్ జాకెట్లు తదితర



రక్షణ ఏర్పాట్లతో బోట్‌లో ఎమ్మెల్యే ప్రయాణించారు.ఈ సందర్భంగా ఆలయ ప్రాశస్త్యాన్ని, భక్తుల విశ్వాసాలను దృష్టిలో ఉంచుకుని దత్తాత్రేయ స్వామి ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అవసరమైన సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు, ఆలయ నిర్వాహకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

సమగ్ర ఓటర్ సవరణ పై ప్రత్యేక గ్రామసభలు

చందుర్తి,ఆగస్టు 27:

ప్రభాత వార్త సమగ్ర ఓటర్ సవరణ కార్యక్రమంపై చందుర్తి మండల వ్యాప్తంగా గురువారం గ్రామపంచాయతీ కార్యాలయాల్లో (సర్)పై గ్రామ సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా బిఎల్వోలు ఖిసర్‌ఖి గ్రామ సభల ముఖ్య ఉద్దేశం జాబితా చదివి వినిపించారు. ముసాయిదా ఓటర్ల జాబితాలు ఏఎస్డీ జాబితాలను ప్రజల సమక్షంలో బహిరంగంగా చదివి వినిపించారు . ఓటర్ల జాబితాలోని అనామలీస్ మ్యాపింగ్ సమస్యలు, తొలగించాల్సిన లేదా ఉంచాల్సిన ఓట్లపై పరిశీలన జరిపారు. గ్రామసభలో కొత్త ఓటరు నమోదు,అభ్యంతరాలు,సవరణలు దరఖాస్తులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ భూపతి.ఆర్ ఐ లు శ్రీనివాస్,మహేందర్ ఆయా గ్రామాల సర్పంచులు, బిఎల్ వోలు పాల్గొన్నారు.

వేములవాడ వార్త

మాతృ సంస్థకు బదిలీ అయిన ఉద్యోగులకు సన్మానం

వేములవాడ, ప్రభాతవార్త:



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులు కూరగాయల రాములు, లక్ష్మారెడ్డిని బదిలీ చేస్తూ దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ ఆదేశాలతో ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఈ మేరకు వేములవాడ నుంచి కొండగట్టు దేవస్థానానికి బదిలీ అయిన కూరగాయల రాములు, తిరిగి తమ మాతృ సంస్థ అయిన వేములవాడ దేవస్థానానికి బదిలీపై వచ్చారు. అలాగే కొండగట్టు దేవస్థానం నుంచి వేములవాడకు బదిలీపై వచ్చిన లక్ష్మారెడ్డి తిరిగి తమ మాతృ సంస్థ అయిన కొండగట్టు దేవస్థానానికి బదిలీ అయ్యారు. గురువారం వేములవాడ రాజన్న ఆలయ ఈవో ఎల్.రమాదేవి లక్ష్మారెడ్డికి స్వామివారి శేషవస్త్రం, లడ్డూ ప్రసాదం అందజేసి, ఆలయ అర్చకుల చేత ఆశీర్వచనం ఇప్పించారు. ఈ కార్యక్రమంలో డీఈఓ నవీన్ కుమార్, ఈఈ రాజేష్, ఆలయ ఉద్యోగులున్నారు.

ప్రమాద బాధిత కుటుంబాలను పరామర్శించిన ఏనుగు మనోహర్ రెడ్డి

రుద్రంగి ప్రభాత వార్త :



రుద్రంగి మండలకేంద్రానికి చెందిన మహ్మద్ సదుల్లా, హసీనా, రీమ్సు, హసీనా గత నాలుగు రోజుల క్రితం కారు ప్రమాదంలో మృతి చెందగా వారి కుటుంబాలను బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి పరామర్శించారు.ఒకే ప్రమాదంలో నలుగురు మృతి చెందడం చాలా బాధాకరమని అన్నారు.వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారి ఆత్మకు శాంతి కలగాలని ఆ కుటుంబానికి మనోధైర్యం కలిపించాలని ప్రార్థించారు. వారి వెంట సెస్ డైరెక్టర్ ఆకుల గంగారం,గంగం మహేష్,దయ్యాల కమలాకర్,కంటే రెడ్డి,దయ్యాల నారాయణ,ఉప్పులూటి గణేష్,సింగారపు గంగారెడ్డి,కదాస్ లక్ష్మణ్,తర్రే గంగారెడ్డి, కోడిగంటి శ్యామ్,గంటే ప్రశాంత్,రగుట్ల నరేష్ తదితరులు ఉన్నారు.

ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ను కలిసిన మూడపల్లి వాసులు



చందుర్తి ప్రభాతవార్త : చందుర్తి మండలం మూడపల్లి గ్రామంలో ఎస్సీ మాదిగ కమ్యూనిటీ భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని గ్రామ సర్పంచి చిలుక మల్లేశ్వరి అంజిబాబు గురువారం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ను కలిశారు. గ్రామంలో పలు అభివృద్ధి పనుల కోసం నిధుల మంజూరు చేయాలని ఎమ్మెల్యేను కోరారు. గ్రామంలో నిర్మాణం అవుతున్న ఇంటిగ్రేట్ పాఠశాల పనుల వివరాలను ఎమ్మెల్యేకు వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కుల సంఘ నాయకులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

ఓడేడు గ్రామ సర్పంచ్ పోతుపెద్ది కవిత కిషన్ రెడ్డి

ఓడేడు గ్రామంలో ఘనంగా వన మహోత్సవం

ముత్తారం, ప్రభాతవార్త:

పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని ఓడేడు గ్రామ సర్పంచ్ పోతుపెద్ది కవిత కిషన్ రెడ్డి అన్నారు. గురువారం ముత్తారం మండలం ఓడేడు గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులతో కలిసి వన మహోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ పోతుపెద్ది కవిత కిషన్ రెడ్డి మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ, పచ్చదనం పెంపొందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. విద్యార్థులు మొక్కల సంరక్షణపై అవగాహన పెంచుకొని నాటిన మొక్కలను క్రమం తప్పకుండా సంరక్షించాలని సూచించారు. గ్రామంలో పచ్చదనాన్ని



పెంచేందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని పరిరక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దాసరి ప్రశాంత్, కార్యదర్శి బూర్ల రాజేందర్, వార్డు సభ్యులు కొలిపాక లక్ష్మి, ఫీల్డ్ అసిస్టెంట్ రత్న సురేష్, కారోబార్ అక్కపాక ప్రభాకర్, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

ఓటర్ జాబితాలో అర్హులైన వారందరూ ఉండాలి

కాంగ్రెస్ అధ్యక్షుడు ఐలి ప్రసాద్

మంథని ప్రభాతవార్త :



మంథని మండలం లోని అన్ని గ్రామాల్లో అర్హులైన వారందరూ ఓటర్ లిస్టులో నమోదు చేసుకోవాలని ఏ ఒక్కరి పేరు మిస్ కావద్దని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఐలి ప్రసాద్ అన్నారు. గురువారం మల్లేపల్లి,నాగారం, కన్నాల గ్రామాల్లో ఎస్ ఐ ఆర్ ఫేజ్ 2 ప్రక్రియ లో భాగంగా ఏర్పాటుచేసిన గ్రామసభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్ ఐ ఆర్ ఐ ఆర్ మొదటి దశలో ఓటర్ లిస్టులో పేరు రానివారు అదేవిధంగా తప్పుడుగా నమోదైన వారు ఫేస్ టు లో వాటిని సరి చేసుకోవాలని దీనిని ఆయా గ్రామాల ఇన్చార్జిలు చూసుకోవాలన్నారు. దీనిలో భాగంగా నాగారం ,మల్లెపల్లి,కన్నాల గ్రామ సభలలో పాల్గొని ఓటరు జాబితాను వివరించారు.ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ అధ్యక్షులు ముస్కుల సురేందర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సాదుల శ్రీకాంత్, బూడిద శంకర్, ,క్లస్టర్ ఇంచార్జ్ ఐలి శ్రీనివాస్, పర్వ వేణ మోహన్ యాదవ్, గ్రామ సర్పంచ్లు లక్కకుల సత్యనారాయణ , బెల్లం కొండ శ్రీ దేవి సత్యనారాయణరెడ్డి,గుడిసె గట్టయ్య యాదవ్, ఉప్ప సర్పంచ్ లు ,సీనియర్ నాయకులు ఎరుకల మధు, పొయ్యిల రాజయ్య, కావాటి సందీప్,వెంకట్ స్వామి,జైపాల్,శ్రావణ్, పాషాతదితరులు పాల్గొన్నారు.

రక్షాబంధన్ పండుగకు ఎంతో విశిష్ట మైనది

సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు

రామగిరి ప్రభాతవార్త:

రామగిరి మండలం రత్నాపూర్ ప్రభుత్వ పాఠశాలలో రాఖీ పౌర్ణమి వేడుకలు గురువారం అత్యంత వైభవంగా, ఉత్సాహభరిత వాతావరణంలో జరిగాయి. ఈ కార్యక్రమానికి రత్నాపూర్ గ్రామ సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా సర్పంచ్ పల్లె ప్రతిమ మాట్లాడుతూ, భారతీయ సంస్కృతిలో రక్షాబంధన్ పండుగకు ఎంతో విశిష్ట స్థానం ఉందన్నారు. అక్కాతమ్ముళ్లు, అన్నచెల్లెళ్ల అనుబంధానికి ఈ పండుగ ప్రతీక అని పేర్కొన్నారు. విద్యార్థులందరూ క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, సమాజంలో ఒకరికొకరు తోడుగా ఉంటూ సోదరభావాన్ని చాటాలని ఆమె పిలుపునిచ్చారు. పాఠశాల అభివృద్ధికి, విద్యార్థుల సౌకర్యాలకై గ్రామ పంచాయతీ తరపున ఎల్లప్పుడూ



పూర్తి సహకారం అందిస్తామని ఈ సందర్భంగా సర్పంచ్ హామీ ఇచ్చారు.అనంతరం పాఠశాల విద్యార్థినులు తోటి విద్యార్థులకు, ఉపాధ్యాయులకు,ముఖ్య అతిథులకు రాఖీలు కట్టారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు కెక్కర్ల ఉషా అశోక్,అల్లి రమేష్, పున్నం మణి తేజ, నాయకులు భోగే సతీష్, బొంగురాల రవి,ఇజ్జగిరి సంపత్,ఉపాధ్యాయులు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

శ్రావణ మాసం వేళ వైభవంగా వనభోజనాలు

గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు, మొక్కుల చెల్లింపు

ఆనందంగా గడిపిన గ్రామస్తులు

ముత్తారం, ప్రభాతవార్త: ముత్తారం మండలం లక్కారం గ్రామానికి చెందిన ప్రజలు గురువారం వనభోజనాలకు తరలివెళ్లారు. ప్రతి సంవత్సరంలాగే ఈ ఏడాది కూడా శ్రావణ మాసం సందర్భంగా గ్రామంలోని చిన్నయ్య, పెద్దయ్య, భూలక్ష్మి, మహాలక్ష్మి, బొడ్రాయి, పోచమ్మ దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించారు. అనంతరం సమీప అటవీ ప్రాంతానికి వెళ్లి వనభోజనాలు చేశారు. మాజీ ఎంపీపీ, సర్పంచ్ అత్తే చంద్రమోళి మాట్లాడుతూ ఊరిలో ఐక్యత, సోదరభావం పెంపొందేందుకు ఇటువంటి ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో తోడ్పడ



తాయని అన్నారు. గ్రామ దేవతల కరుణాకటాక్షాలు లక్కారం ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పంజాల కుమార స్వామి, మాదాసి రమేష్, వార్డు సభ్యులు స్వప్న, రవి, నరేష్, రాజా బాబు, ప్రసాద్, కొమురయ్య, రామ్ బాబు, రాజయ్య, సంతోష్, రాజాగట్టు మల్లేష్‌లతో పాటు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

అడ్రియాల లాంగ్ వాల్ గనిని సందర్శించిన డైరెక్టర్ ఆపరేషన్స్



రామగిరి ప్రభాతవార్త:నిర్దేశించిన సమయంలో 4వ ప్యానెల్ లాంగ్ వాల్ పనులను పూర్తి చేయలని డైరెక్టర్ ఆపరేషన్స్ ఎల్.వి.సూర్య నారాయణ అన్నారు.వారు గురువారం అడ్రియాల లాంగ్ వాల్ గనినిసందర్శించారు.అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు నిర్దేశించిన సమయంలో లాంగ్ వాల్ పనులను పూర్తి చేయడానికి తీసుకొంటున్న చర్యలను వివరించారు. అనంతరం డైరెక్టర్ ఆపరేషన్స్ మాట్లాడుతూ లాంగ్వాల్ 3వ ప్యానెల్ సాల్వేజింగ్ పనుల పూర్తి చేసినందుకు గాను అందులో భాగస్వాములు అయిన వారికి అభినందనలు తెలిపారు. 4వ ప్యానెల్ తయారీ పనుల పై చర్చించి, భద్రత పై పలు సలహాలు, సూచనలు ఇచ్చారు. భద్రత తో నిర్దేశించిన సమయంలో 4వ ప్యానెల్ పనులను పూర్తిచేసి, లాంగ్ వాల్ నుండి భద్రతతో కూడిన ఉత్పత్తి లక్ష్యాలను సాధించాలని అందుకు తగిన చర్యలు చేపట్టాలని పలు సలహాలు, సూచనలు ఇచ్చారు. వారితో పాటు రామగుండం3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్, ఏరియా ప్రాజెక్ట్ ఇంజినీర్ టి.రఘురాం, ఇతర అధికారులు పాల్గొన్నారు.

మంథని వార్త

మంథని పోలీస్ స్టేషన్‌లో ఘనంగా రక్షాబంధన్ వేడుకలు

మంథని ప్రభాతవార్త:



మంథని పోలీస్ స్టేషన్ లో గురువారం రక్షాబంధన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా కానిస్టేబుళ్లు రాఖీలు కట్టారు. అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీకగా నిలిచే రాఖీ పౌర్ణమి పండుగను పురస్కరించుకుని పోలీస్ సిబ్బంది, మహిళలు రాఖీలు కట్టుకుని పరస్పరం శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు.రక్షాబంధన్ సందర్భంగా ఎస్ఐ సందీప్ కుమార్ ఏఎస్ఐ మల్లయ్య మాట్లాడుతూ సమాజంలో సోదరభావం, ఆప్యాయత, ప్రేమానురాగాలు మరింత పెంపొందించుకోవాలని ఆకాంక్షించారు. మహిళల భద్రతకు పోలీసులు ఎల్లప్పుడూ అండగా ఉంటారని తెలిపారు.ఈ వేడుకల్లో పోలీస్ అధికారులు, సిబ్బంది, మహిళలు పాల్గొని రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు.

ఉద్యోగ విరమణ పొందనున్న అధికారికి ఆత్మీయ సన్మానం

రామగిరి ప్రభాతవార్త:



అడ్రియాల లాంగ్ వాల్ గని నందు గురువారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఈ నెలాఖరున ఉద్యోగ విరమణ పొందనున్న అడ్రియాల లాంగ్ వాల్ గని ప్రాజెక్ట్ ఇంజినీర్ టి. రఘురామ్ ను డైరెక్టర్ ఆపరేషన్స్ ఎల్. వి.సూర్య నారా యణ సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టి.రఘురామ్ సింగరేణి సంస్థలో వివిధ ఏరియాలలో, వివిధ గనులు, విభాగాలలో, వివిధ హోదాలలో విధేయతతో, అంకితభావంతో అందించిన సేవలు అందరికీ ఆదర్శమన్నారు.ఉద్యోగ విరమణ అనంతరం వారి శేష జీవితం ఆయురారోగ్యాలతో గడపాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో అడ్రి యాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు, రామ గుండం 3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

ఓటర్ జాబితాలో అర్హులైన వారందరు ఉండాలి

కాంగ్రెస్ అధ్యక్షుడు ఐలి ప్రసాద్

మంథని ప్రభాతవార్త : మంథని మండలం లోని అన్ని గ్రామాల్లో అర్హులైన వారందరూ ఓటర్ లిస్టులో నమోదు చేసుకోవాలని ఏ ఒక్కరి పేరు మిస్ కావద్దని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఐలి ప్రసాద్ అన్నారు. గురువారం మల్లేపల్లి,నాగారం, కన్నాల గ్రామాల్లో ఎస్ ఐ ఆర్ ఫేజ్ 2 ప్రక్రియ లో భాగంగా ఏర్పాటుచేసిన గ్రామసభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్ ఐ ఆర్ ఐ ఆర్ మొదటి దశలో ఓటర్ లిస్టులో పేరు రానివారు అదేవిధంగా తప్పుడుగా నమోదైన వారు ఫేస్ టు లో వాటిని సరి చేసుకోవాలని దీనిని ఆయా గ్రామాల ఇన్చార్జిలు చూసుకోవాలన్నారు. దీనిలో భాగంగా నాగారం ,మల్లెపల్లి,కన్నాల గ్రామ సభలలో పాల్గొని ఓటరు జాబితాను వివరించారు.ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ అధ్యక్షులు ముస్కుల సురేందర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సాదుల శ్రీకాంత్, బూడిద శంకర్, ,క్లస్టర్ ఇంచార్జ్ ఐలి శ్రీనివాస్, పర్వ వేణ మోహన్ యాదవ్, గ్రామ సర్పంచ్లు లక్కకుల సత్యనారాయణ , బెల్లం కొండ శ్రీ దేవి సత్యనారాయణరెడ్డి,గుడిసె గట్టయ్య యాదవ్, ఉప్ప సర్పంచ్ లు ,సీనియర్ నాయకులు ఎరుకల మధు, పొయ్యిల రాజయ్య, కావాటి సందీప్,వెంకట్ స్వామి,జైపాల్,శ్రావణ్, పాషాతదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక ఓటర్ల సమగ్ర సవరణపై గ్రామ సభలు

మండల వ్యాప్తంగా ఓటర్ల జాబితా చదివి వినిపించిన బీఎల్‌వోలు

గొల్లపల్లి, ప్రభాతవార్త:

ప్రత్యేక ఓటర్ల సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో భాగంగా మండల వ్యాప్తంగా గురువారం గ్రామ సభలను నిర్వహించారు. మండలంలోని 27 గ్రామ పంచాయతీల పరిధిలోని గ్రామ పంచాయతీ ఆవరణల్లో నిర్వహించిన ఈ సభల్లో ఎన్నికల కమిషన్ ప్రత్యేక ఓటర్ల సమగ్ర సవరణ అనంతరం విడుదల చేసిన ఓటర్ల జాబితాను స్థానిక బీఎల్‌వోలు గ్రామ ప్రజల సమక్షంలో చదివి వినిపించారు.ఏఎస్‌డీ కింద తొలగించిన ఓటర్ల వివరాలను కూడా గ్రామ సభల్లో వెల్లడించారు. ఆచూకీ దొరకని వారు, డూప్లికేట్ ఓటర్లు, మృతి చెందిన వారు, ఇతర ప్రాంతాలకు వలస వెళ్లిన వారి వివరాలతో కూడిన జాబితాను ప్రజలకు వివరించారు.ప్రస్తుతం స్థానికంగా నివాసం ఉంటూ పొరపాట్ల కారణంగా ఓటర్ల జాబితాలో పేరు నమోదు కాని వారికి, ఓటరు మ్యాపింగ్ కాని వారికి బీఎల్‌వోల ద్వారా నోటీసులు అందజేయనున్నట్లు అధికారులు తెలిపారు. నోటీసులు అందుకున్న వారు తమ వివరాలను పరిశీలించుకోవాలని సూచించారు. అర్హులైన వారి కోసం నూతన ఓటరు నమోదు కోసం ఫారం-6, పేర్ల తొలగింపు లేదా అభ్యంతరాల కోసం ఫారం-7, ఓటరు వివరాలు, చిరునామా తదితర మార్పులు, చేర్పులు మరియు సవరణల కోసం ఫారం-8 అందుబాటులో ఉన్నాయని అధికారులు తెలిపారు. నోటీసులు



అందుకున్న వారు కొత్తగా ఓటరుగా నమోదయ్యేందుకు, అలాగే ఓటర్ల జాబితాలో పేర్లు, చిరునామాలు తదితర వివరాల్లో అక్షర దోషాలు లేదా ఇతర తప్పులు ఉంటే సంబంధిత ఫారాలను నింపి, తగిన ఆధారాలతో బీఎల్‌వోలకు అందజేయాలని సూచించారు.అర్హులైన ప్రతి ఒక్కరి పేరు తుది ఓటర్ల జాబితాలో ఉండేలా చూసుకోవడంతో పాటు, ఓటర్ల జాబితాలోని లోపాలు, తప్పులు లేదా చిరునామా వివరాలను సరిదిద్దుకోవడానికి ప్రజలు ఈ గ్రామ సభలను సద్వినియోగం చేసుకోవాలని ఎన్నికల అధికారులు సూచించారు.ఈ కార్యక్రమాల్లో స్థానిక సర్పంచులు, ఉప సర్పంచులు, జీపీవోలు, పంచాయతీ కార్యదర్శులు, వార్డు సభ్యులు, బీఎల్‌వోలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

కళ్యాణి స్కూల్లో రాఖీ బంధన్ వేడుకలు

బుగ్గారం ప్రభాతవార్త

బుగ్గారం మండల కేంద్రంలో కళ్యాణి ఇంగ్లీష్ మీడియం స్కూల్ ఆవరణలో ముందస్తు రక్షాబంధన్ వేడుకలను నిర్వహించారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ రాఖీ పండగ భారతదేశంలోని పవిత్రమైన పండుగలలో ఒకటి దీనిని ప్రధానంగా అన్నాచెల్లెళ్ల అక్క తమ్ముళ్ల మధ్య ఉన్న ప్రేమ, ఆప్యాయత అనుబంధానికి ప్రతీకగా జరుపుకుంటారు. ఈరోజు సోదరి తన సోదరుడి చేతికి రాఖీ కట్టి అతని సుఖ సంతోషాలు కోరుకుంటుంది. సోదరుడు తన సోదరికి ఎప్పుడు అండగా ఉంటానని ఆమెను గౌరవిస్తూ, కాపాడతానని హామీ ఇస్తారు. రాఖీ బంధన్ రక్షణకు మాత్రమే కాకుండా ప్రేమ, గౌరవం, నమ్మకం బాధ్యత మరియు కుటుంబ



బంధాలను బలపరిచే పండుగ. ఈ పండుగ మనకు కుటుంబ సభ్యుల పట్ల ప్రేమను పెద్దలపట్ల గౌరవాన్ని ఒకరినొకరు ఆదరించుకోవాలనే మంచి విలువలను నేర్పుతుంది.అని తెలుపుతూ అందరికీ రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పిల్లలు రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మల్యాల గంగాధర్, వైస్ ప్రిన్సిపల్ మద్దెల శ్వేతా, ఇంచార్జ్ కప్పల మహేశ్వరి ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించడమే ప్రధాన లక్ష్యం

- వేములవాడ మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు

- వార్డు సభల్లో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్

వేములవాడ, ప్రభాతవార్త:

అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని వేములవాడ మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు అన్నారు. వేములవాడలోని 15వ వార్డు బాల్ నగర్ ప్రైమరీ స్కూల్‌తోపాటు పలు వార్డులో చేపట్టి ఎస్ ఐ ఆర్ 2026 ప్రోగ్రాంపై గురువారం నిర్వహించిన వార్డు సభల్లో మున్సిపల్ చైర్మన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సర్ ప్రోగ్రాంలో భాగంగా ఓటర్ల జాబితాలో పేరు రాని వారితోపాటు మార్పులు, చేర్పులకు ఈ రోజు నుంచి సెప్టెంబర్ వచ్చే నెల 17వ తేదీ వరకు అవకాశం ఉందని ఆయన ప్రత్యేకంగా వెల్లడించారు. ఈ అవకాశాన్ని పట్టణ ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గత నెలలో సేకరించిన సర్ ఫారాల వెరిఫికేషన్ పూర్తయినందున ప్రకటించిన కొత్త ఓటర్ల జాబితాను వార్డు సభల్లో చదివి వినిపిస్తున్నామని, ప్రతీ ఒక్కరూ



తమ పేరు ఉందో లేదో సరి చూసుకోవాలని సూచించారు.అక్టోబర్ 01, 2026 నాటికి 18 సంవత్సరాలు నిండే యువత కూడా కొత్తగా ఓటరుగా నమోదు చేసుకోవడానికి ఫారం 6 ఉపయోగించుకోవాలన్నారు. వార్డుల్లోకి వచ్చే బూత్ లెవల్ ఆఫీసర్లకు ప్రజలు సంపూర్ణంగా సహకరించి రీ వెరిఫికేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమాల్లో బి ఎల్ ఓలు, మున్సిపల్ అధికారులు, వార్డు ప్రజలున్నారు.

రైతుల పంటకు రక్షణ - గిట్టుబాటు ధరకు భరోసా...!

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:



రైతులు పండించిన పంటను తక్కువ ధరకు అమ్ముకోకుండా, ప్రభుత్వ గిడ్డంగుల్లో శాస్త్రీయ పద్ధతుల్లో భద్రపరుచుకుంటే మద్దతు ధరకు విక్రయించుకోవడంతో పాటు ఆ నిల్వల ఆధారంగా బ్యాంకు రుణాలు కూడా పొందవచ్చని జాతీయ మొక్కల పరిరక్షణ సంస్థ డైరెక్టర్ డాక్టర్ మరియదాస్ సూచించారు. హుజురాబాద్‌లో జరిగిన వ్యవసాయ అవగాహన సదస్సులో ఆయన మాట్లాడుతూ రైతులకు దిశానిర్దేశం చేశారు. అనంతరం కృషి విజ్ఞాన కేంద్రం సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ ఎన్. వెంకటేశ్వరరావు మాట్లాడుతూ... రైతులు ప్రభుత్వ పథకాలను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని కోరగా, సస్యరక్షణ శాస్త్రవేత్తలు పంటలను చీడపీడల బారి నుంచి కాపాడుకునే మెలకువలను వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ కో ఆర్డినేటర్ మురళీధర్, 12 మంది సిబ్బంది, 50 మంది మహిళా రైతులు పాల్గొన్నారు.

నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న మెడికల్ షాప్ లు

పట్టించుకోని వైద్య శాఖ అధికారులు

నిరక్ష్యం వీడి తనిఖీ చేయాలని పలువురు డిమాండ్

బోయిన్ పల్లి ప్రభాత వార్త :

బోయిన్ పల్లి మండలం లో నిబంధనలకు విరుద్ధంగా మెడికల్ షాపులు నిర్వహిస్తూ మెడికల్ షాప్ యజమానులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని పలువురు ఆరోపించారు. మండలంలోని కొంతమంది కిరాణా దుకాణాలుగా నడిపిస్తున్నారని అటువంటి వారిపై చర్యలు తీసుకోవాలని పలువురు మండల వాసులు డిమాండ్ చేస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా మెడికల్ షాప్ లలో ఎటువంటి అనుభవం లేని నిరుద్యోగులను పెట్టుకొని కాలం వెళ్లదీస్తూ ప్రజల ఆరోగ్యాలతో చెలగాటం మాడుతున్నారని వీరిపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని తనిఖీలు నిర్వహించాలని పలువురు తెలిపారు.

ధర్మపురి వార్త

శ్రీ ఉగ్రనరసింహస్వామి ఆలయ పునర్నిర్మాణంపై 29న సమీక్ష

ధర్మపురి, ప్రభాతవార్త.



ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానానికి అనుబంధంగా ఉన్న శ్రీ ఉగ్రనరసింహస్వామి ఆలయ పునర్నిర్మాణానికి రూ.10 కోట్ల నిధులు మంజూరైన నేపథ్యంలో ఈ నెల 29న సమీక్ష సమావేశం నిర్వహించనున్నట్లు దేవస్థానం దేవస్థానం ఈవో శ్రీనివాస్ గురువారం తెలిపారు. గోదావరి పుష్కరాల నిధులకు సంబంధించి, స్థానిక మంత్రి చొరవతో ఇట్టి రూ.10 కోట్ల నిధులు మంజూరు అయ్యాయని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అధ్యక్షతన, దేవాదాయశాఖ కమిషనర్ ఆధ్వర్యంలో స్థానిక వేద పండితులతో కలిసి ఈ నెల 29న ఉదయం 11.00 గం. కు దేవస్థానం ఆవరణలో సమీక్ష సమావేశం నిర్వహించడం జరుగుతుందని ఈవో పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఆలయ పునర్నిర్మాణానికి సంబంధించిన వివిధ అంశాలపై చర్చించడం జరుగుతుందని తెలిపారు.

పాత్రికేయుడిని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు

గొల్లపల్లి, ప్రభాతవార్త:



మండల కేంద్రానికి చెందిన సీనియర్ పాత్రికేయుడు సందేవేని ప్రభాకర్ గత కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ జగిత్యాలలోని ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రాపల్లి గంగన్న, గొల్లపల్లి ఉపసర్పంచ్ గురిజెల బుచ్చిరెడ్డి ఆసుపత్రికి వెళ్లి ప్రభాకర్‌ను పరామర్శించారు.ఈ సందర్భంగా ఆయన ఆరోగ్య పరిస్థితిపై వైద్యులను ,కుటుంబ సభ్యుల ను అడిగి తెలుసుకున్నారు. ప్రభాకర్ త్వరగా కోలుకుని ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు.ఆయనకు అవసరమైన మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యులను కోరారు.

2వ వార్డులో ఉచిత నేత్ర వైద్య శిబిరం

వేములవాడ, ప్రభాతవార్త:



సిరిసిల్ల ఎల్‌వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ ఆధ్వర్యంలో వేములవాడ 2వ వార్డులోని శాత్రాజుపల్లి రెడ్డి సంక్షేమ సంఘం వద్ద కృష్ణ సింధూర నేత్ర కేంద్రంలో ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని గురువారం నిర్వహించారు. ఈ శిబిరానికి అనూహ్య స్పందన లభించింది. ఈ శిబిరంలో పలువురికి కంటి పరీక్షలు నిర్వహించారు. సమస్యలు ఉన్న వారికి వైద్యులు తగిన సూచనలు, సలహాలు ఇచ్చారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు, కళ్లజోళ్లు పంపిణీ చేశారు. వైద్యం అవసరమైన వారికి చికిత్స కోసం సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ ఏనుగు జ్యోతి, సొసైటీ చైర్మన్ ఏనుగు తిరుమతి రెడ్డి, వైద్యులు, సిబ్బంది, ప్రజలున్నారు.

ప్రేమానురాగాలకు రక్షా కవచం.. నేడే రాఖీ పౌర్ణమి

◆రాజన్న సిరిసిల్ల జిల్లా వ్యాప్తంగా సందడి

సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త



పవిత్రమైన రక్తసంబంధానికి, అప్యాయతలకు ప్రతీకగా నిలిచే రక్షాబంధన్ వేడుకలకు వేళయింది. ఆధునిక కాలంలో యంత్రమయ జీవితం, డిజిటల్ పరికరాల వాడకం పెరుగుతున్న కొద్దీ మనుషుల మధ్య ప్రత్యక్ష పలకరింపులు, పలచబడుతున్న అనుబంధాల నడుమ రాఖీ పండుగ బంధాల ప్రాధాన్యతను గుర్తుచేస్తోంది. అక్కాచెల్లెళ్ల అనురాగం, అన్నాదమ్ముల ఆత్మీయతలకు నిదర్శనమైన శ్రావణ పౌర్ణమి రక్షాబంధన్ పండుగకు రాజన్న సిరిసిల్ల జిల్లా వ్యాప్తంగా సర్వం సిద్ధమైంది. శుక్రవారం రాఖీ పండుగను పురస్కరించుకుని జిల్లా కేంద్రంతో పాటు వేములవాడ, తదితర మండలాల్లో పండుగ వాతావరణం నెలకొంది. పట్టణాల్లోని ప్రధాన రహదారులు, వ్యాపార ప్రాంతాలు రంగురంగుల రాఖీ దుకాణాలతో కళకళలాడుతున్నాయి. రక్తబంధానికి శ్రీరామరక్షాబంధన్ అనేది కేవలం ఒక దారం కట్టే ఆచారం మాత్రమే కాదు; అది జన్మజన్మల ప్రేమానుబంధం. తల్లిదండ్రుల తరువాత ఆడబిడ్డకు కొండంత అండగా నిలిచేది తోడబుట్టిన సోదరుడే. అన్న చిన్నవాడైనా, పెద్దవాడైనా చెల్లెలి సుఖసంతోషాల్లో తోడునీడగా ఉంటూ, కంటికి రెప్పలా కాపాడుకుంటానని ఇచ్చే అభయమిది. సోదరుడు పదికాలాల పాటు చల్లగా ఉండాలని కోరుకుంటూ సోదరి కట్టే ఈ పవిత్ర బంధనం, ఆ ఆడబిడ్డకు జీవితాంతం శ్రీరామరక్షగా నిలుస్తుంది.పండుగ సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లాలోని ప్రధాన మార్కెట్లు కొనుగోలుదారులతో కిటకిటలాడుతున్నాయి. చిన్నారులను ఆకట్టుకునే కార్టూన్ రాఖీల నుంచి పట్టుదారాలు, భక్తి సంబంధిత రాఖీల వరకు విభిన్న శైలుల్లో రాఖీలు అందుబాటులోకి వచ్చాయి. తమ సోదరులకు శుభం కలగాలని కోరుకుంటూ మహిళలు, యువతులు ఉత్సాహంగా కొనుగోళ్లు జరుపుతున్నారు. మిఠాయి షాపులు, దుస్తుల దుకాణాలు కూడా కొనుగోలుదారుల సందడితో నిండిపోయాయి. ఉదయం నుంచే సోదరీమణులు తమ సోదరులకు తిలకం దిద్ది, రాఖీలు కట్టి, మిఠాయిలు తినిపించి ఆశీస్సులు తీసుకోనున్నారు. జిల్లా వ్యాప్తంగా పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించేందుకు ప్రజలు అన్ని ఏర్పాట్లు చేసుకున్నారు.

హైవే పక్కన చెత్త వేయొద్దు.. పచ్చదనం పెంచాలి...!

●హుజురాబాద్ డంపింగ్ యార్డును రాత్రివేళ పరిశీలించిన జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:



హైవే పక్కన చెత్త వేయకుండా... పచ్చదనం పెంపొందించేంచాలా మొక్కలను నాటాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా తెలిపారు. హుజురాబాద్ పట్టణ పరిధిలోని సిర్సపల్లి సమీపంలో జాతీయ రహదారి 563ని ఆనుకొని ఉన్న డంపింగ్ యార్డును గురువారం రాత్రి జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా ఆకస్మికంగా తనిఖీ చేశారు. జాతీయ రహదారి వెంట నిత్యం వేలాది వాహనాలు రాకపోకలు సాగిస్తున్న నేపథ్యంలో, రహదారిని ఆనుకొనే ఈ డంపింగ్ యార్డ్ ఉండటం పట్ల భారత జాతీయ రహదారుల ప్రాధికారత సంస్థ అభ్యంతరం వ్యక్తం చేయడంతో కలెక్టర్ ఈ స్థలాన్ని స్వయంగా సందర్శించి క్షేత్రస్థాయిలో పరిస్థితులను పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడే ఉన్న రెవిన్యూ, మున్సిపల్ అధికారులతో సమీక్ష నిర్వహించి పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. జాతీయ రహదారిని ఆనుకొని ఉన్న స్థలంలో చెత్త డంప్ చేయడాన్ని తక్షణమే నిలిపివేయాలని స్పష్టం చేశారు. ప్రస్తుతమున్న స్థలంలోనే రహదారికి కొంత దూరం వెనక్కి వ్యర్థాలను వేయాలని, అలాగే రహదారికి ఆనుకుని ఉన్న ఖాళీ స్థలంలో విస్తృతంగా పచ్చదనం పెంపొందించేలా మొక్కలు నాటి వాటిని కంటికి రెప్పలా సంరక్షించాలని సూచించారు. హుజురాబాద్ పట్టణంలోని వివిధ డివిజన్ల నుంచి ప్రతిరోజూ సేకరించే చెత్తను డంపింగ్ యార్డుకు తరలించే ప్రక్రియలో మార్పులు చేయాలని, చెత్త వాహనాలు జాతీయ రహదారి మీదుగా రావడం వల్ల ఇబ్బందులు తలెత్తుతున్నాయని అన్నారు. దీనిని నివారించేందుకు రెవిన్యూ, మున్సిపల్ విభాగాలు పరస్పర సమన్వయంతో వ్యవహరించి, ట్రాక్టర్లు తదితర చెత్త సేకరణ వాహనాలు జాతీయ రహదారి మీదుగా వెళ్లకుండా ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా డంపింగ్ యార్డులోకి ప్రవేశించేలా పక్కా ప్రణాళికలు సిద్ధం చేసి అమలు చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట జిల్లా అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, ఆర్డీవో నాయక్ వాడి జలకుమారి, ఎన్.హెచ్.ఏ.ఐ ప్రాజెక్టు డైరెక్టర్ భరద్వాజ్, స్థానిక తహశీల్దార్ జక్కని నరేందర్ లతో పాటు ఇతర రెవిన్యూ, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

రామగుండం సీపీ అంబర్ కిషోర్ ఝాకు రాఖీ కట్టిన కందుల సంధ్యారాణి

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



అన్నా-చెల్లెలు, అక్క-తమ్ముళ్ల మధ్య ఉన్న ఆత్మీయ అనుబంధానికి, ప్రేమానురాగాలకు ప్రతీకగా రాఖీ పండుగను జరుపుకుంటామని బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు కందుల సంధ్యారాణి అన్నారు.రాఖీ పండుగను పురస్కరించుకుని గురువారం రామగుండం సీపీ అంబర్ కిషోర్ ఝాకు కందుల సంధ్యారాణి రాఖీ కట్టి రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సోదరభావం, పరస్పర రక్షణ, ఆప్యాయతలకు రాఖీ పండుగ ప్రతీకగా నిలుస్తుందని ఆమె పేర్కొన్నారు.సమాజంలో ప్రతి ఒక్కరూ పరస్పరం గౌరవం, ప్రేమ, బాధ్యతతో మెలగాలని, మహిళలకు భద్రత కల్పించడంలో పోలీసుల పాత్ర ఎంతో కీలకమని సంధ్యారాణి అన్నారు. రాఖీ పండుగ స్ఫూర్తితో సమాజంలో సోదరభావం మరింత బలపడాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో లక్ష్మీ నగర్ మండల అధ్యక్షురాలు ఊరగొండ అపర్ణ,జక్కుల పద్మ , సిలారపు కళ్యాణ్, తిరుపతి, అరవింద్, సంతోష్ పలువురు బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు...

దొంగతనం జరిగిన 24 గంటల్లోనే
కేసు ఛేదించిన జగిత్యాల పోలీసులు
నిందితుడి అరెస్ట్,సొత్తు స్వాధీనం

జగిత్యాల,అర్బన్ ప్రభాతవార్త:

జగిత్యాల పట్టణ పరిధిలోని ఇస్లాంపూర్ ప్రాంతంలో జరిగిన దొంగతనం కేసును పోలీసులు 24 గంటల వ్యవధిలోనే ఛేదించి నిందితుడిని అరెస్ట్ చేశారు. ఇస్లాంపూర్ నివాసి షబానా తబస్సుమ్ ఇంట్లో ఈ నెల 25వ తేదీ అర్ధరాత్రి గుర్తుతెలియని వ్యక్తులు చొరబడి నగదు,బంగారు నగలు ఎత్తుకెళ్లగా, ఆమె 26వ తేదీన జగిత్యాల టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు ఎస్సై కే. కుమారస్వామి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.ఈ క్రమంలో బుధవారం మధ్యాహ్నం కరీంనగర్ రోడ్డులో అనుమానాస్పదంగా తిరుగుతున్న ఇస్లాంపూర్ నివాసి మొహమ్మద్ షోయబ్ ను ఎస్సై కుమారస్వామి తన సిబ్బందితో కలసి అదుపులోకి తీసుకున్నారు.పంచుల సమక్షంలో విచారించగా తాను చేసిన దొంగతనాన్ని నిందితుడు ఒప్పుకున్నాడు.అతని వద్ద నుంచి 9,000 నగదుతో పాటు 2.5 గ్రాముల బంగారు నగలని సీజ్ చేసి,అరెస్ట్ అనంతరం రిమాండ్‌కు తరలించినట్లు టౌన్ ఇన్స్పెక్టర్ పి.కరుణాకర్ తెలిపారు.తక్కువ సమయంలో దొంగను పట్టుకోవడంలో చాకచక్యంగా వ్యవహరించిన కానిస్టేబుళ్లు జీవన్, చంద్రశేఖర్‌లను సీఐ అభినందించారు.



అధికారుల నిర్లక్ష్యం.. వాహనదారులకు తిప్పలు

■రహదారులపై గుంతలతో ప్రమాదాల బారిన పడుతున్న వాహనదారులు

■శాశ్వత మరమ్మతులు చేపట్టాలని ప్రజల డిమాండ్

గొల్లపల్లి, ప్రభాతవార్త:



ఆర్అండ్‌బీ అధికారుల నిర్లక్ష్యంతో మండలంలోని ప్రధాన రహదారులపై ప్రయాణించే వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నిత్యం ద్విచక్ర వాహనదారులు ప్రమాదాల బారిన పడుతుండగా, ఇతర వాహనాలు సైతం గుంతలు, రహదారి దెబ్బతినడంతో చెడిపోతున్నాయని వాహనదారులు వాపోతున్నారు.మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి మూలమలుపు వద్ద జగిత్యాల-ధర్మారం ప్రధాన రహదారిపై ఉన్న డ్రైనేజీ పైపులో చెత్తాచెదారం పేరుకుపోవడంతో వర్షపు నీరు సక్రమంగా వెళ్లకుండా రోడ్డుపై వరదలా పారుతోంది. దీంతో పాటు నడిరోడ్డులో పెద్ద రంధ్రం ఏర్పడటంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.అదేవిధంగా గొల్లపల్లి మండలంలోని శ్రీరాములపల్లి పెట్రోల్ పంపు వద్ద, మండల కేంద్రంలోని వెనుగుమట్ల రోడ్డు వద్ద నడిరోడ్డుపై భారీ గుంతలు ఏర్పడ్డాయి. ఈ గుంతల కారణంగా ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలకు గురై గాయాల పాలవుతున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ప్రతి సంవత్సరం వర్షాకాలం లో రోడ్డు దెబ్బతిని వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారని వాహనదారులు ఆరోపిస్తున్నారు. తాత్కాలిక మరమ్మతులు చేసి శాశ్వత పరిష్కారం చూపకపోవడంతో కొద్దిరోజులకే రోడ్లు మళ్లీ చెదిరిపోయి గుంతలు ఏర్పడుతున్నాయని తెలిపారు.ఇప్పటికైనా ఆర్ అండ్ బీ అధికారులు స్పందించి, ప్రమాదకర ప్రాంతాలను గుర్తించి తాత్కాలిక మరమ్మతులకే పరిమితం కాకుండా శాశ్వత మరమ్మతులు చేపట్టి వాహనదారుల ప్రాణాలకు రక్షణ కల్పించాలని మండల ప్రజలు, వాహనదారులు కోరుతున్నారు.

రాజన్న గోశాలలో ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు

- ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆదేశాలతో గోవుల సంరక్షణకు ప్రత్యేక చర్యలు

వేములవాడ, ప్రభాతవార్త:

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానానికి చెందిన తిప్పాపూర్ గోశాలలో ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు చేపట్టారు. కోడెల మృతితో ఇటీవల ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ గోశాలను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. గోశాలలో పారిశుద్ధ్య పరిస్థితులను మెరుగు పరచాలని, గోవుల సంరక్షణలో ఎలాంటి లోటుపాట్లు రానివ్వకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు ఆలయ ఈవో రమాదేవి పర్యవేక్షణలో దేవస్థానం సిబ్బంది యుద్ధ ప్రాతిపదికన గురువారం పారిశుద్ధ్య పనులను చేపట్టారు. వర్షాకాల ప్రభావంతో ఏర్పడిన బురదతోపాటు నిల్వ ఉన్న పేడను జేసీబీలు, టిప్పర్ల సహాయంతో పూర్తిగా తొలగించారు. గోశాల షెడ్లు, ఇతర పరిసరాలను శుభ్రం చేసేందుకు చర్యలు చేపట్టారు. కోడెలను ఆరుబయట తిరగడానికి వదిలే ప్రదేశం వర్షాల కారణంగా బురదమయం కాకుండా మొరంతో చదును చేయనున్నారు. గోశాల పర్యవేక్షణ, గోవుల సంరక్షణ కోసం జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో జాయింట్ డైరెక్టర్, పశు సంవర్ధక శాఖ అధికారులు, వెటర్నరీ సిబ్బంది, స్థానిక వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ ద్వారా గోవులకు చికిత్స అందిస్తున్నారు. ప్రత్యేకంగా ఒక వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్‌ను శాశ్వత ప్రాతిపదికన నియమించేందుకు దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్‌కు ప్రతిపాదనలు పంపినట్లు అధికారులు తెలిపారు. అంటువ్యాధి లక్షణాలు, అనారోగ్యంతో ఉన్న కోడెలను భక్తులు సమర్పించే సందర్భంలో వాటి సంరక్షణ చర్యల్లో భాగంగా ఇతర కోడెలకు అంటువ్యాధులు సోకకుండా ప్రత్యేకంగా క్వారంటైన్ బెడ్ ఏర్పాటు చేసి చికిత్స అందిస్తున్నారు. గోవుల ఆరోగ్య పరిరక్షణకు, గోశాల పరిశుభ్రతకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తూ నిరంతరం తగిన చర్యలు తీసుకుంటామని ఆలయ అధికారులు స్పష్టం చేశారు. అంతేగాకుండా సంవత్సరంలోపు ఉన్న పాలు మరవని లేగదూడలను సమర్పించవద్దని, దేశవాళీ కోడెలను మాత్రమే సమర్పించాలని, భక్తులకు వివిధ మాధ్యమాల ద్వారా తెలియజేస్తున్నట్లు అధికారులు పేర్కొన్నారు.



ఓటరు జాబితాలో తప్పొప్పులు ఉంటే అధికారుల దృష్టికి తీసుకురావాలి

మంథని ఆర్డీవో కాసబోయిన సురేష్

రామగిరి -ప్రభాతవార్త:



ఓటర్ జాబితాలో తప్పొప్పులు ఉంటే అధికారుల దృష్టికి తీసుకురావాలని మంథని ఆర్డీవో కాస బోయిన సురేష్ అన్నారు. గురువారం రామగిరి మండలంలోనీ అన్ని గ్రామాలలో ఎస్ ఐ ఆర్ పై గ్రామ సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా పన్నూరు గ్రామపంచాయతీలో గ్రామ సర్పంచ్ చిందం మహేష్ ఆధ్వర్యంలో ఏర్పటు చేసిన గ్రామసభలో ఆర్డిఒ సురేష్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. 2026 ఒకటి అక్టోబర్ నాటికి 18 సంవత్సరాలు నిండిన ప్రతి యువతి యువకులు ఓటర్ నమోదు చేసుకునేందుకు ఫారం 6 ద్వారా దరఖాస్తు చేసుకోవాలని, ఓటర్ వివరాల్లో చిరునామా మార్పు, ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి మారడం ఇతర సవరణలు అవసరమైతే ఫారం 8, ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని, ఓటర్ జాబితా లో పేరు తొలగింపు, లేదా ఇతర అభ్యంతరాలు ఉన్నవారు ఫామ్ 7 ద్వారా దరఖాస్తు తీసుకొనే అవకాశం ఉందని తెలిపారు. అవసరమైన పత్రాలు ధ్రువీకరణ వివరాలు నోటీసులకు సంబంధించి తీసుకోవాల్సిన చర్యల పైన గ్రామ సభలో ప్రజలకు అవగాహన కల్పించారు. భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన సవరణలు, అభ్యంతరాలను నిర్ణీత గడువులోగా ఫారం ల ద్వారా సమర్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ పర్ణాంది సుమన్ డిప్యూటీ తాసిల్దార్ యజ్ఞంపట్ల మానస, జిపిఒ వెంకటేశ్వర్లు, కార్యదర్శి ప్రేమలత, ఉపసర్పంచ్ కావేటి మల్లేశ్వరి, వార్డు సభ్యులు చేతి సుధాకర్, కృష్ణ కుమార్, బి ఎల్ వో లు తదితరులు పాల్గొన్నారు.

మంత్రి శ్రీధర్ బాబు పరామర్శ

రామగిరి -ప్రభాతవార్త:



రామగిరి మండలం సుందిళ్ల శ్రీలక్ష్మి నరసింహ స్వామి దేవస్థానం ఆలయ కమిటీ చైర్మన్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కోరకొప్పుల సత్యనారాయణ గౌడ్ గుండెపోటుతో కరీంనగర్ లోని మెడికవర్ హాస్పిటల్ లో చికిత్స పొందుతుండగా గురువారం రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు పరామర్శించారు.ఈ సందర్భంగా సత్యనారాయణ గౌడ్ ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యులకు సూచించారు. ధైర్యంగా ఉండాలని కుటుంబ సభ్యులను ఓదార్చి ఆయన త్వరగా కోలుకొని ప్రజా సేవలో తిరిగి పాల్గొనాలని మంత్రి శ్రీధర్ బాబు ఆకాంక్షించారు. ఆయన వెంట గ్రామ సర్పంచ్ ముస్కుల నరేందర్ రెడ్డి ఉన్నారు.

వివాహ వేడుకలలో పాల్గొని ఎమ్మెల్యే

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

కరీంనగర్ లోని వసుధ కన్వెన్షన్ లో కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ అన్న బండి శ్రవణ్ కుమార్తె వివాహానికి హాజరై వధూవరులను ఆశీర్వదించిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్



పలు పాఠశాలలో ముందస్తు రక్షాబంధన్ వేడుకలు

విద్యార్థులకు రక్షాబంధన్ గొప్పతనాన్ని వివరించిన బీజేపీ, లయన్స్ క్లబ్ సభ్యులు

రామగిరి ప్రభాతవార్త:



రామగిరి మండలంలోని పలు పాఠశాలల్లో రక్షాబంధన్ పర్వదినాన్ని పురస్కరించుకుని ముందస్తు వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. బీజేపీ సెంటినరీ కాలనీ పట్టణ అధ్యక్షులు తీగల శ్రీధర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమాల్లో బీజేపీ నాయకులు, లయన్స్ క్లబ్ సభ్యులు పాల్గొని విద్యార్థులకు రక్షాబంధన్ పండుగ ప్రాముఖ్యతను వివరించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రక్షాబంధన్ పండుగ అన్నాచెల్లెళ్లు, అక్కాతమ్ముళ్ల మధ్య ఉన్న ప్రేమ, ఆప్యాయత, అనుబంధానికి ప్రతీకగా నిలుస్తుందని తెలిపారు. రాఖీ కేవలం ఒక దారపు ముడి కాదని, పరస్పర ప్రేమ, నమ్మకం, రక్షణకు ప్రతీక అని విద్యార్థులకు వివరించారు. భారతీయ సంస్కృతి, సంప్రదాయాల్లో రక్షాబంధన్‌కు ప్రత్యేక స్థానం ఉందని పేర్కొన్నారు.విద్యార్థులు చిన్ననాటి నుంచే మన సంస్కృతి, సంప్రదాయాలు, పండుగల విశిష్టతను తెలుసుకోవాలని నాయకులు సూచించారు. రక్షాబంధన్ ద్వారా కుటుంబ సభ్యుల మధ్య ప్రేమానురాగాలు మరింత బలపడటంతో పాటు సమాజంలో సోదరభావం, ఐక్యత పెంపొందుతాయని అన్నారు.అనంతరం విద్యార్థులకు రాఖీలు కట్టించి, రక్షాబంధన్ పండుగ విశిష్టతను తెలియజేశారు. ఈ కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో మన సంస్కృతి, సంప్రదాయాలపై అవగాహన కల్పించడంతో పాటు సోదరభావం, పరస్పర గౌరవం వంటి విలువలను పెంపొందించేందుకు కృషి చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ బీజేపీ రామగిరి మండల అధ్యక్షులు మొలుమూరి శ్రీనివాస్, బీజేపీ సీనియర్ నాయకులు మెరుగు శ్రీకాంత్, లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీ కాలనీ అధ్యక్షురాలు డా. శరణ్య యాదవ్, డైరెక్టర్ గంట వెంకటరమణారెడ్డి, మేకల మారుతి యాదవ్, పాఠశాలల,ఉపాధ్యాయులు, విద్యార్థులు, బీజేపీ నాయకులు, లయన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

శ్రీపాద కాలనీలో రూ.28 లక్షలతో రోడ్లు, డ్రైన్ల నిర్మాణానికి శంకుస్థాపన



మున్సిపల్ చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్

మంథని ప్రభాతవార్త :

మంథని మున్సిపల్ పరిధిలోని శ్రీపాద కాలనీలో డి ఎం ఎస్ టి నిధులతో రూ.28 లక్షల వ్యయంతో నూతన రోడ్లు, డ్రైన్ల నిర్మాణ పనులకు గురువారం శ్రీకారం చుట్టారు.మున్సిపల్ చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో స్థానిక కౌన్సిలర్ కుర్ర లింగయ్య తో కలసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్ మాట్లాడుతూ.. మున్సిపల్ పరిధిలో మౌలిక వసతుల అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. ప్రజలకు అవసరమైన రోడ్లు, డ్రైన్ల నిర్మాణ పనులను చేపట్టి మెరుగైన సౌకర్యాలు కల్పిస్తున్నామని పేర్కొన్నారు.నూతన రోడ్లు, డ్రైన్ల నిర్మాణంతో శ్రీపాద కాలనీ ప్రజలకు రాకపోకలతో పాటు పారిశుద్ధ్య పరంగా మరింత సౌకర్యం కలుగుతుందని తెలిపారు.అనంతరం కార్యక్రమానికి హాజరైన పాలకవర్గ సభ్యులను శాలువాలతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ పాలకవర్గ సభ్యులు నూకల కమల్, ఏ ఈ మోనిక నాయకులు జంభోజు సమ్మయ్య, లైశెట్టి రాజు, గోవిందుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

పీఆర్సీని తక్షణమే ప్రకటించి ఉద్యోగ, ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించాలి

మహాధర్నాలో జిల్లా అధ్యక్షులు నునావత్ రాజు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



ఉద్యోగులు, ఉపాధ్యాయుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ టీజీఈజేఏసీ జగిత్యాల జిల్లా అధ్యక్షులు నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం జగిత్యాల కలెక్టరేట్ ఎదుట మహాధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ గిరిజన ఉపాధ్యాయ సంఘం టి జి యు యస్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు నునావత్ రాజు మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న ఉద్యోగ, ఉపాధ్యాయ సమస్యలను జాప్యం లేకుండా పరిష్కరించాలని కోరారు. రెండవ పీఆర్సీని వెంటనే ప్రకటించి అమలు చేయాలని, సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని, ఈహెచ్ఎస్‌ను పూర్తిస్థాయిలో అమలు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే పెండింగ్ డీఏలు, ఇతర ఆర్థిక, సేవా బకాయిలను తక్షణమే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో పండిత పరిషత్ జిల్లా అధ్యక్షులు వేల్పుల స్వామి యాదవ్, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు బోగ రమేష్, టీటీఎఫ్ అధ్యక్షులు డి. శంకర్, ఎస్సీ ఎస్టీ అధ్యక్షులు నకుమల్ల నర్సయ్య, గోవింద్ నాయక్, రవీందర్ రెడ్డి, సురేష్, నర్సింగరావు, జి. మహేష్, లక్ష్మారెడ్డి, యస్. సతీష్, మ్యాన పవన్, అనీల్ వివిధ ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

నిరుద్యోగ యువతకు ఉపయోగకరం అడ్వాన్స్డ్ టెక్నికల్ సెంటర్

-ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



ఏటిసిలో 2026..27 విద్య సంవత్సరానికి స్పాట్ అడ్మిషన్స్ ను విద్యార్థులు ఉపయోగించుకోవాలి.ఐటిసి లో వృత్తి విద్యా అభ్యసించిన 98 మంది విద్యార్థిని విద్యార్థులు కార్పోరేట్ సంస్థలో ఉద్యోగాలు సాధించడం అభినందనీయం.36 కోట్ల తో ఏటిసి ల అభివృద్ధి కి కృషి చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,మంత్రివర్యులు వివేక్, అడ్లూరి లక్ష్ మణ్ కి విద్యార్థుల పక్షాన ధన్యవాదాలు.ఏటిసి లో స్పాట్ అడ్మిషన్స్ 2026..27 విద్యా సంవత్సరానికి పోస్టర్ ను జగిత్యాల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ రవీందర్,ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

కేంబ్రిడ్జ్ స్కూల్లో రాఖీ వేడుకలు

మానకొండూర్, ప్రభాతవార్త:

మానకొండూరు మండల కేంద్రంలోని కేంబ్రిడ్జ్ స్కూల్లో రాఖీ పౌర్ణమి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినులు తమ సోదరులకు రాఖీలు కట్టి, సోదర-సోదరీమణుల అనుబంధాన్ని చాటుకున్నారు. పాఠశాల కరస్పాండెంట్ దుంపటి అంజలి శ్రీనివాస్ రాఖీ పండుగ విశిష్టతను విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని వేడుకలను ఆనందంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు



డ్రైనేజీ మరమ్మత్తులు చేయాలని జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ మాజీ కౌన్సిలర్ జయ శ్రీ లేఖ

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల పట్టణ నడిబొడ్డున ఉన్న తహసీల్ చౌరస్తా నుండి టవర్,టవర్ నుండి గంజ్ చౌరస్తా వరకు గల ప్రధాన రహదారులు,మురుగుకాలువలు తీవ్ర నిరక్ష్యాన్నికి గురవుతున్నాయని జగిత్యాల మాజీ కౌన్సిలర్ హనుమండ్ల జయశ్రీ ఆవేదన వ్యక్తం చేశారు.గత 35 ఏళ్ల క్రితం నిర్మించిన ఈ రోడ్లు,డ్రైన్లు దెబ్బతిని ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని,గడిచిన ఎనిమిదేళ్లుగా విన్నవించినా మున్సిపల్ అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోవడం లేదని గురువారం జిల్లా కలెక్టర్‌కు సమర్పించిన వినతిపత్రంలో పేర్కొన్నారు.రహదారుల అభివృద్ధికి కేటాయించిన టెండర్లలో తీవ్ర అక్రమాలు జరుగుతున్నాయని,మోచీ సంఘం నుండి టవర్ వరకు వేయాల్సిన బీటీ రోడ్డు పనులను పార్క్ పక్క సందుకే పరిమితం చేసి అక్రమాలకు పాల్పడ్డారని ఆరోపించారు.రోడ్లు,డ్రైనేజీల నిర్మాణం ఒకేసారి చేపట్టకపోవడం వల్ల నిధులు వృథా కావడంతో పాటు మళ్లీ రోడ్లను తవ్వాల్సి వస్తోందని తెలిపారు.సీసీ రోడ్డుపై బీటీ రోడ్డు ఎక్కువ కాలం మనుగడ సాగించదని ఇంజనీరింగ్ అధికారులు వెల్లడించినందున, వెంటనే బీటీ రోడ్డు ప్రతిపాదనలను రద్దు చేసి పూర్తి స్థాయిలో సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులకు టెండర్లు పిలవాలని డిమాండ్ చేశారు.జగిత్యాల జిల్లాగా ఆవిర్భవించి పదేళ్లు కావస్తున్నా పట్టణంలోని ప్రధాన రహదారుల పరిస్థితి దయనీయంగా మారడం శోచనీయమని పేర్కొన్నారు. ప్రజాప్రతినిధులు నిధుల కేటాయింపులపై ప్రకటనలకే పరిమితమవుతున్నారని విమర్శించారు.ఇటీవల మంత్రి పర్యటన సందర్భంలో అధికారుల, కలెక్టర్ అనుమతి లేకుండా హుటాహుటిన మొరం పోసి మభ్యపెట్టే ప్రయత్నం చేశారని,మున్సిపాలిటీలో పాలన దారి తప్పిందని మండిపడ్డారు. తెలంగాణ మున్సిపల్ చట్టం2019 ప్రకారం ఉన్నతాధికారిగా కలెక్టర్ స్పందించి,మున్సిపాలిటీలో జరుగుతున్న అవినీతిపై చర్యలు తీసుకోవాలని, అలాగే తహసీల్ చౌరస్తా నుండి గంజ్ రోడ్డు వరకు వెంటనే సీసీ రోడ్లు,డ్రైనేజీ పనులను ప్రారంభించాలని జయశ్రీ విజ్ఞప్తి చేశారు.

ఎమ్మెల్యే పై అనుచిత వ్యాఖ్యలు చేసిన వ్యక్తిపై కేసు నమోదు

ఇల్లంతకుంట, ప్రభాతవార్త

స్థానిక ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ పై సోషల్ మీడియాలో అనుచిత వ్యాఖ్యలు చేసిన వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ ఐ ఉపేంద్రచారి గురువారం పేర్కొన్నారు.మండలములోని గాలిపెల్లి గ్రామానికి చెందిన బద్దం ఎల్లారెడ్డి కొంతకాలంగా సోషల్ మీడియా వేదికగా ఎలాంటి ఆధారాలు లేకుండా ఎమ్మెల్యేపై అసత్య ప్రచారం చేస్తూ,ప్రజలలో ఆవేశం కలిగే విధంగా రెచ్చగొట్టే పోస్టులు పెట్టినట్లు ఫిర్యాదుదారుడు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి ఫిర్యాదులో పేర్కొన్నట్లు తెలిపారు.రెచ్చగొట్టే పోస్టులు పెడుతూ శాంతి భద్రతలకు విఘాతం కలిగే విధంగా ప్రవర్తించిన బద్దం ఎల్లారెడ్డిపై కేసు నమోదు చేసి విచారణ చేపడుతున్నట్లు తెలిపారు.సోషల్ మీడియాలో రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేసే వారిపై కఠిన చర్యలు తప్పవని ఎస్ ఐ పేర్కొన్నారు.

పుట్టగొడుగుల పెంపకంతో అదనపు ఆదాయం

గోదావరిఖని, ప్రభాతవార్త: వ్యవసాయ అనుబంధ రంగాల్లో పుట్టగొడుగుల పెంపకానికి మంచి అవకాశాలున్నాయని జిల్లా వ్యవసాయ అధికారి బత్తిని శ్రీనివాస్ అన్నారు. పాలకుర్తి మండల కేంద్రంలోని రైతు వేదికలో వ్యవసాయ శాఖ, ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం సంయుక్త ఆధ్వర్యంలో రైతులకు నిర్వహించిన ఉచిత శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పంటలతోపాటు పుట్టగొడుగుల పెంపకాన్ని చేపడితే రైతులకు అదనపు ఆదాయం లభిస్తుందన్నారు.పీజేటీఎస్ఏయూ శాస్త్రవేత్త డాక్టర్ ఎం. రాజేంద్రప్రసాద్ పుట్టగొడుగుల యూనిట్ ఏర్పాటు నుంచి ఉత్పత్తుల మార్కెటింగ్ వరకు రైతులకు సవివరంగా అవగాహన కల్పించారు. సబ్‌స్ట్రేట్ తయారీ, స్పాన్ తయారీ, అనుకూల వాతావరణం, సంరక్షణ పద్ధతులను ప్రత్యక్ష ప్రదర్శన ద్వారా వివరించారు.మండల వ్యవసాయ అధికారి బండి ప్రమోద్‌కుమార్ మాట్లాడుతూ.. స్థానిక మహిళలు పుట్టగొడుగుల పెంపకంపై శిక్షణ పొందితే వారికి మార్కెటింగ్ సౌకర్యం కల్పించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. తొలివిడతగా మహిళా సర్పంచులు, గ్రామీణ యువత, మహిళా సంఘాల సభ్యులకు శిక్షణ ఇచ్చి, వారు తమ గ్రామాల్లో ఇతరులకు అవగాహన కల్పించేలా తీర్చిదిద్దుతున్నట్లు చెప్పారు.అనంతరం శిక్షణలో పాల్గొన్న రైతులకు జిల్లా వ్యవసాయ అధికారి ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకుడు జే. కాంతారావు, ఏఈవోలు ఎం. సువర్ణరేఖ, కే. శ్రీకాంత్, జే. సుష్మతోపాటు పాలకుర్తి, రాణాపూర్, జీడినగర్, గుడిపల్లి, రామారావుపల్లి గ్రామాల సర్పంచులు, చిన్న, సన్నకారు రైతులు, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ ప్రారంభించిన తహసిల్దార్

జూలపల్లి,ప్రభాతవార్త:



జూలపల్లి మండలం కాచాపూర్ గ్రామంలో గురువారం స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. మండల తహసీల్దార్ దత్తు ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో అర్హులైన లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను అందజేశారు.ఈ సందర్భంగా తహసీల్దార్ దత్తు ప్రసాద్ మాట్లాడుతూ. అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు.ప్రజలకు రేషన్ సరుకులు సక్రమంగా అందించడంతో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో పారదర్శకత,జవాబుదారీతనం పెంచేందుకు స్మార్ట్ రేషన్ కార్డులు ఉపయోగపడతాయని పేర్కొన్నారు.స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా లబ్ధిదారుల వివరాలు డిజిటల్ విధానంలో నమోదు కావడంతో భవిష్యత్తులో ప్రభుత్వ సేవలను మరింత సులభంగా పొందే అవకాశం ఉంటుందని తెలిపారు.అర్హత ఉన్న ప్రతి కుటుంబం ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.కాచాపూర్ గ్రామంలో కార్డులు అందుకున్న లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేస్తూ ప్రభుత్వానికి,అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ పెంట కావేరి కిషోర్, ఉప సర్పంచ్ దాడి మనోహర్ యాదవ్,డిప్యూటీ తాహసిల్దార్ అనిల్ కుమార్,జిపిఓ రజిత,వార్డు సభ్యులు,ఆశా వర్కర్లు,రేషన్ డీలర్లు,గ్రామ పెద్దలు ప్రజలు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

రక్షాబంధన్ అన్నా చెల్లి పవిత్ర బంధానికి ప్రతీక

-ఉపాధ్యాయురాలు శారద

పెద్దపల్లి గాయత్రి డిగ్రీ పీజీ కళాశాలలో ముందస్తు రాఖీ వేడుకలు

పెద్దపల్లి, ప్రభాతవార్త:



రక్షాబంధన్ అన్నా చెల్లి పవిత్ర బంధానికి ప్రతీక అని ఉపాధ్యాయురాలు శారద పేర్కొన్నారు. గురువారం పెద్దపల్లి గాయత్రి డిగ్రీ పీజీ కళాశాలలో ముందస్తు రాఖీ పౌర్ణమి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో కళాశాల ఉపాధ్యాయినులు ఉపాధ్యాయులకు అలాగే కళాశాల కరస్పాండెంట్ శ్రీనివాస్, ప్రిన్సిపాల్ రవీందర్ సోదరా భావంతో రాఖీని కట్టి నేను నీకు రక్ష నువ్వు నాకు రక్ష మనిద్దరం దేశానికి రక్ష, అనే నినాదంతో రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయురాలు మాట్లాడుతూ రక్షాబంధన్ అనేది ఒక రక్షణ బంధమని ఇది ఒక అన్నా చెల్లి, అక్క తమ్ముడి మధ్య జరిగే పవిత్ర బంధానికి ప్రతీకగా జరుపుకునే పండుగ అని, ప్రతి ఒక్కరు సోదర భావంతో ఉండాలని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాళ్లు శారద, ఆమని, రవళి, శ్రీవిద్య, సరస్వతి, లీన అలాగే విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

పుట్టగొడుగుల పెంపకంతో అదనపు ఆదాయం

గోదావరిఖని, ప్రభాతవార్త: వ్యవసాయ అనుబంధ రంగాల్లో పుట్టగొడుగుల పెంపకానికి మంచి అవకాశాలున్నాయని జిల్లా వ్యవసాయ అధికారి బత్తిని శ్రీనివాస్ అన్నారు. పాలకుర్తి మండల కేంద్రంలోని రైతు వేదికలో వ్యవసాయ శాఖ, ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం సంయుక్త ఆధ్వర్యంలో రైతులకు నిర్వహించిన ఉచిత శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పంటలతోపాటు పుట్టగొడుగుల పెంపకాన్ని చేపడితే రైతులకు అదనపు ఆదాయం లభిస్తుందన్నారు.పీజేటీఎస్ఏయూ శాస్త్రవేత్త డాక్టర్ ఎం. రాజేంద్రప్రసాద్ పుట్టగొడుగుల యూనిట్ ఏర్పాటు నుంచి ఉత్పత్తుల మార్కెటింగ్ వరకు రైతులకు సవివరంగా అవగాహన కల్పించారు. సబ్‌స్ట్రేట్ తయారీ, స్పాన్ తయారీ, అనుకూల వాతావరణం, సంరక్షణ పద్ధతులను ప్రత్యక్ష ప్రదర్శన ద్వారా వివరించారు.మండల వ్యవసాయ అధికారి బండి ప్రమోద్‌కుమార్ మాట్లాడుతూ.. స్థానిక మహిళలు పుట్టగొడుగుల పెంపకంపై శిక్షణ పొందితే వారికి మార్కెటింగ్ సౌకర్యం కల్పించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. తొలివిడతగా మహిళా సర్పంచులు, గ్రామీణ యువత, మహిళా సంఘాల సభ్యులకు శిక్షణ ఇచ్చి, వారు తమ గ్రామాల్లో ఇతరులకు అవగాహన కల్పించేలా తీర్చిదిద్దుతున్నట్లు చెప్పారు.

పారదర్శక సేవల కోసమే డిజిటల్ రేషన్ కార్డులు

బోజన్నపేట గ్రామ సర్పంచ్ బండారి త్రివేణి

లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

పెద్దపల్లి రూరల్, ప్రభాతవార్త:



గ్రామ ప్రజల సౌకర్యార్థం రేషన్ సరుకుల పంపిణీని మరింత పారదర్శకంగా మార్చేందుకే స్మార్ట్ రేషన్ కార్డులు అందజేస్తున్నామని బోజన్నపేట గ్రామ సర్పంచ్ బండారి త్రివేణి అన్నారు. గురువారం పెద్దపల్లి మండలం బోజన్నపేట గ్రామంలో నిర్వహించిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని స్మార్ట్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామస్తులు రేషన్ సరుకులు పొందడంలో ఎలాంటి సాంకేతిక ఇబ్బందులు లేకుండా డిజిటల్ విధానం దోహదపడుతుందని చెప్పారు. అర్హులైన ప్రతి కుటుంబానికి రేషన్ కార్డులు అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. లబ్ధిదారులు తమ కార్డులను భద్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వంగా అనిల్, పంచాయతీ కార్యదర్శి శైలజ, జిపిఓ రంజిత్, వివిధ వార్డుల సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

వీవిల్స్ పరాగసంపర్కంతోనే ఆయిల్ పామ్‌లో అధిక దిగుబడులు

జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమ అధికారి గడ్డం శ్యామ్ ప్రసాద్

సుల్తాన్‌పూర్ గ్రామంలో ఆయిల్ పామ్

పరాగసంపర్క వీవిల్స్ విడుదల

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



ఆయిల్ పామ్ పంటలో సమర్థవంతమైన పరాగసంపర్కం జరిగేలా చూసి పండ్ల గెలలలో కాయల ఏర్పాటును పెంచుకోవచ్చని జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమ అధికారి గడ్డం శ్యామ్ ప్రసాద్ అన్నారు. గురువారం ఎలిగేడు మండలం సుల్తాన్‌పూర్ గ్రామంలో నిర్వహించిన ఆయిల్ పామ్ పరాగసంపర్క వీవిల్స్ విడుదల కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా శ్యామ్ ప్రసాద్ మాట్లాడుతూ జిల్లాలో ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణం పెరుగుతున్న నేపథ్యంలో రైతులు శాస్త్రీయ యాజమాన్య పద్ధతులు పాటించి అధిక దిగుబడులు సాధించాలని సూచించారు. ఆయిల్ పామ్‌లో సహజ పరాగసంపర్కం ప్రధానంగా వీవిల్స్ ద్వారా సమర్థవంతంగా జరుగుతుందని వివరించారు. గాలి ద్వారా జరిగే పరాగసంపర్కం పరిమితంగా ఉంటుందని, వీవిల్స్ పుష్పాల మధ్య పరాగాన్ని తీసుకెళ్లడం ద్వారా అధిక స్థాయిలో కాయలు ఏర్పడతాయని పేర్కొన్నారు. తోటల్లో వీవిల్స్ ఉనికిని రైతులు క్రమం తప్పకుండా పరిశీలించాలని అన్నారు. పరాగసంపర్కం సక్రమంగా జరగకపోవడం, గెలల్లో కాయల సంఖ్య తగ్గడం గమనిస్తే ఉద్యాన శాఖ అధికారులను సంప్రదించాలన్నారు. మంచి దిగుబడుల కోసం సమతుల్య ఎరువులు, నీటి సరఫరా, డ్రిప్ సేద్యం, కలుపు నివారణ, పురుగు తెగుళ్ల పర్యవేక్షణ ముఖ్యమని తెలిపారు. భవిష్యత్తులో రైతులకు సాంకేతిక సూచనలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన శాఖ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

గత ప్రభుత్వం ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసింది..

జమ్మికుంట/ హుజురాబాద్, ప్రభాతవార్త:

కరీంనగర్ జిల్లా జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని ధర్మారం, కేశవపురం డబల్ బెడ్ రూమ్ ఇండ్లను నియోజకవర్గ ఇన్చార్జ్ వొడితల ప్రణవ్ ఆదేశానుసారం సందర్శించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం అసంపూర్తిగా వదిలేసి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసిందని, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను అసంపూర్తిగా వదిలేసి గత ప్రభుత్వంలోని ప్రస్తుత స్థానిక శాసనసభ్యులు రాజకీయం చేయొద్దంటూ వారే స్పృహ లేని రాజకీయాలు చేసుకుంటూ ప్రజల మన్ననలు పొందాలని ఒక దురుద్దేశంతో మా ప్రభుత్వంపై బురద చల్లే మాటలు మాట్లాడుతున్నారని ఎద్దేవ చేశారు. కౌశిక్ రెడ్డికి ఒకటే సూటి ప్రశ్న మీరు గతంలో కాంగ్రెస్ పార్టీలో ఉన్నప్పుడు ఆరోజు స్పృహ ఉండె కదా అదే డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల గురించి బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని విమర్శించారు.. గుర్తుందా కౌశిక్ రెడ్డి అవే డబుల్ బెడ్ రూమ్ లు పదేళ్ల నుంచి నిరుపేద ప్రజలకు పంపిణీ చేయవలసిన ప్రభుత్వంలోకి నువ్వు వెళ్లి రెండున్నర సంవత్సరాలు ఎమ్మెల్సీగా విప్ గా ఉన్నారు. అప్పుడు గుర్తుకు రాలేదా...? ఈ డబుల్ బెడ్ రూంలు, పేద ప్రజల సమస్యలు మేము అధికారంలోకొచ్చి రెండున్నర సంవత్సరాలు దాటింది మా ఇంచార్జ్ వొడితల



ప్రణవ్ బాబు గెలువక పోయినప్పటికీ ఎమ్మెల్యేలతో పోటుపడి ఈ నియోజకవర్గ అభివృద్ధి కొరకై పాటు పడుతున్నారు. ఇందిరమ్మ ఇల్లు కావచ్చు.. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కావచ్చు.. ఈ ప్రాంత నిరుపేద కుటుంబాల కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారని చెప్పక తప్పదు అని పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సుంకరి రమేష్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దుబ్బ మల్లన్న చైర్మన్ ముద్దమల్ల రవి, టిపిసిసి ఎగ్జిక్యూటివ్ మెంబర్ సాయిని రవి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు గూడెపు సారంగపాని, జిల్లా ఉపాధ్యక్షులు మొలుగూరి సదయ్య, దొడ్డి శ్రీకాంత్, కౌన్సిలర్లు శ్రీపతి స్వర్ణలత నరేష్, ఒగ్గు రమేష్, మాచర్ల రాజు, కుతాడి తిరుపతి, ఎగిత అశోక్, యాట్ల అశోక్, పట్టణ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు పూదరి రేణుక శివకుమార్ గౌడ్, బండి పవన్, పాత ప్రసాద్, యండి సలీం, పోతుల శ్రీనివాస్, సలీమ్ పాషా, రమేష్, మారేపల్లి అంజనేయులు, అజయ్, అన్వేష్, విన్ను లతో పాటు పలువురు పాల్గొన్నారు.

మహిళా సమైక్య భవానికి....భూమినీ విరాళంగా అందజేసిన దాతలు

వీణవంక, ప్రభాత వార్త:



వీణవంక మండల కేంద్రములో మహిళ సమైక్య భవన నిర్మాణానికి భూమి లేకపోవడంతో అదే గ్రామానికి రాయిశెట్టి మల్లమ్మ... బచ్చయ్య వారి వారసులను గ్రామ పంచాయతీ సర్పంచ్ దాసారపు సరోజన రాజేంద్రప్రసాద్ తోపాటు పాలక వర్గం విచారించగా ,వారందరూ తమ పూర్వీకులనుండి వారసత్వంగా వచ్చిన భూమిని,వారి పేరుమీద ఇవ్వడానికి అంగీకరించి, గురువారం గ్రామపంచాయితీ వచ్చి సర్పంచ్ తో మహిళా సంఘం సభ్యులకు అట్టి భూమిని,వారి తల్లిదండ్రుల జ్ఞాపకార్థం గ్రామ మహిళా సంఘ భవనానికి అందజేసినట్లు బాండ్ పేపర్ పై వ్రాయించి ఇచ్చారు.ఈ కార్యక్రమములో రాయిశెట్టి వారులతోపాటు మాజీ వైస్ ఎంపీపీ రాయిశెట్టి లత శ్రీనివాస్ లు పాల్గొన్నారు.

రక్షా బంధన్...అన్నాచెల్లల మధ్య ప్రేమ,ఆత్మీయతకు ప్రతీక

వీణవంక, ప్రభాత వార్త:



రక్షా బంధన్ వేడుక అన్నాచెల్లల మధ్య ప్రేమ, ఆత్మీయతకు ప్రతీక అని వీణవంక ఎస్సై ఆవుల తిరుపతి అన్నారు. గురువారం వీణవంక పోలీస్ స్టేషన్ లో ఎస్సై ఆధ్వర్యములో ముందస్తు రక్షాబంధన్ వేడుకలు జరిగాయి.ఈ సందర్భంగా మహిళలు,పోలీస్ సిబ్బంది పరస్పరం రాఖీలు కట్టుకొని రక్షా బంధన్ శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం ఎస్సై మాట్లాడుతూ మహిళల భద్రతకు పోలీసులు ఎల్లప్పుడూ అండగా ఉంటారని అన్నారు.సమాజములో మహిళలు,బాలికలకు ఎలాంటి ఇబ్బందులేదురైన వెంటనే పోలీసులను సంప్రదించాలని ఎస్సై సూచించారు.మహిళల భద్రత,రక్షణకు వీణవంక పోలీసులు ఎల్లప్పుడూ అండగా ఉంటారని వివరించారు.ప్రతి ఒక్కరూ సోదరభావంతో ,ఆనందంగా పండుగను జరుపుకోవాలని ఆకాంక్షి ంచారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది,మహిళ పోలీసు లు పాల్గొన్నారు.

మద్దుట్లలో గ్రామసభ లో ప్రజల ముందు ఓటరు ముసాయిదా జాబితా

మల్యాల , ప్రభాతవార్త:



మల్యాల మండలం మద్దుట్లలో గురువారంఖి సర్ఖి కార్యక్రమంలో భాగంగా గ్రామపంచాయతీలో ప్రత్యేక గ్రామసభను నిర్వహించారు, ఈ సందర్భంగా, గ్రామానికి సంబంధించిన ఓటర్ ముసాయిదా జాబితా వివరాలను ప్రజల సమక్షంలో చదివి వినిపించగా, జాబితాలో కొంతమంది ఓటర్ల పేర్లు నమోదు కానందున వారిని గుర్తించి తిరిగి ఆర్జీలను స్వీకరించారు, అంతేకాకుండా,గల్ఫ్ దేశాలకు వెళ్లి తిరిగి వచ్చిన వారి తో పాటు అర్హులైన18 సంవత్సరాల వయసుగల వారి నుండి కూడా ఓటర్ నమోదు పారాలను స్వీకరించారు, కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీనివాస్, గ్రామ సర్పంచ్ సంకుర్తి తిరుపతి, రెవెన్యూ ఇన్స్పెక్టర్ తిరుపతి, ప్రత్యేక అధికారి ఇబ్రహీం, ఉప సర్పంచ్ రాజు, కార్యదర్శి అజేందర్ రెడ్డి, జిపిఒ శంకర్, మాజీ ఎంపిటిసి రవి తోపాటు,మురళి ,తోట రవి, ప్రభాకర్ పాల్గొన్నారు,

చందుర్తి మండల ఎమ్మార్పీఎస్ నూతన కమిటీ ఎన్నిక

మండల కేంద్రంలో భారీ ర్యాలీ జెండా ఆవిష్కరణ

చందుర్తి ఆగస్టు 27 ప్రభాతవార్త

చందుర్తి మండల ఎమ్మార్పీఎస్ నూతన కమిటీని గురువారం ఎన్నుకున్నారు. ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్చార్జి పుట్ట రవి మాదిగ. మండలాధ్యక్షులు తగరే శంకర్ ఆధ్వర్యంలో కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఈ కమిటీ నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు. చందుర్తి మండల అధ్యక్షులుగా కట్కూరి ప్రశాంత్ మాదిగ, అధికార ప్రతినిధిగా కొమ్ము సాగర్ మాదిగ, ప్రధాన కార్యదర్శిగా ఆవునూరి రాజు మాదిగను ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా లింగంపల్లి అర్జున్ మాదిగ, కన్నం దేవరాజు మాదిగ, లింగంపల్లి శంకర్ మాదిగలను, కార్యదర్శిగా అక్కెనపల్లి రాజేందర్ను నియమించినట్లు జిల్లా ఎమ్మార్పీఎస్ ఇన్చార్జి పుట్ట రవి మాదిగ తెలిపారు. నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు ఎమ్మార్పీఎస్ ఆశయాల సాధనకు కృషి చేస్తూ, ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా ముందుకు సాగుతామన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఆవునూరి ప్రభాకర్ మాదిగ, ఖానాపురం లక్ష్మ ణ్ మాదిగ, చిలుక అంజిబాబు, మోకనపల్లి దేవరాజ్, ఎలగందుల భిక్షపతి మాదిగ, బహుజన గర్జన గజ్జల అశోక్ మాదిగ, శోభ రాణి, దొబ్బుల ఆనంద్, ఉమ్మడి జిల్లా ఎంఎస్ఎఫ్ కన్వీనర్ నవీన్, నరేష్ మాదిగ, సోషల్ మీడియా ఇంచార్జ్ జింక శ్రీధర్ చందుర్తి మండలంలో అన్ని గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు. మాదిగ కుల సంఘ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. మండల కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎమ్మార్పీఎస్ కార్యకర్తలకు మూడపల్లి సర్పంచ్ చిలుక మల్లేశ్వరి అంజిబాబు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.

పాత అనుపురంలో పేకాట రాయుళ్ల గుట్టురట్టు

నలుగురు అరెస్ట్, ..77 వేలు సీజ్

వేములవాడ రూరల్ ప్రభాత వార్త



వేములవాడ రూరల్ మండలం పాత అనుపురం గ్రామ పరిధిలో పేకాట ఆడుతున్న నలుగురు వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. విశ్వసనీయ సమాచారం మేరకు వేములవాడ రూరల్ ఎస్ ఐ ప్రశాంత్ రెడ్డి తన సిబ్బందితో కలిసి ఆకస్మిక దాడులు నిర్వహించి, పేకాట ఆడుతున్న స్థావరంపై దాడి చేశారు.ఈ దాడుల్లో సయ్యద్ రహీం, శివరాత్రి సతీష్, షేక్ ఖలీం, షేక్ లాల్ అనే నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారిపై కేసు నమోదు చేశారు. వారి వద్ద నుంచి రూ. 77,000 నగదుతో పాటు 4 మొబైల్ ఫోన్లు, 3 మోటార్ సైకిళ్లు మరియు 52 పేకముక్కలను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ ఐ ప్రశాంత్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ ఐ మాట్లాడుతూ.. మండలంలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. గంజాయి, పేకాట వంటి అక్రమ కార్యకలాపాలపై సమాచారం అందించిన వారి వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచుతామని, అసాంఘిక కార్యకలాపాల నిర్మూలనలో ప్రజలందరూ పోలీసు శాఖకు సహకరించాలని ఆయన కోరారు.

ఆర్టీసీ బస్సులో మంటలు

ఆందోళన చెందిన ప్రయాణీకులు

కిందికి దింపిన డ్రైవర్‌వేరే బస్సులో గమ్యస్థానానికి ప్రయాణీకులు

ప్రభాత వార్త కోనరావుపేట



సిరిసిల్ల నుంచి నిజామాబాద్ జిల్లా సిరికొండకు వెళ్తున్న ఆర్టీసీ బస్సులో మంటలు చెలరేగడంతో డ్రైవర్ అప్రమత్తతతో ప్రయాణీకులు సురక్షి తంగా బయటపడ్డారు. సిరిసిల్ల బస్టాండ్ నుంచి బుధవారం రాత్రి 830 గంటలకు ఆర్టీసీ బస్సు సుమారు 150 మందితో సిరికొండకు బయలు దేరింది. రాఖీ పౌర్ణమి సందర్భంగా విద్యార్థులు, మహిళలు ఎక్కువ సంఖ్యలో బస్సు ఎక్కారు. కోనరావుపేటకు సుమారు 10 గంటలకు చేరుకోగానే బస్సు ఇంజిన్ నుంచి కొద్దిగా మంటలు చెలరేగాయిపౌర్ణమి సందర్భంగా విద్యార్థులు, మహిళలు ఎక్కువ సంఖ్యలో బస్సు ఎక్కారు. కోనరావుపేటకు సుమారు 10 గంటలకు చేరుకోగానే బస్సు ఇంజిన్ నుంచి కొద్దిగా మంటలు చెలరేగాయి దీంతో విద్యార్థులు, యువకులు కేకలు పెడుతూ కిటికీలోంచి, అత్యవసర ద్వారం నుంచి కిందికి దూకారు. అక్కడే ఉన్న గ్రామస్తులు చేరుకుని బకెట్లతో నీళ్లు పోసి మంటలనార్పారు. దీంతో ప్రాణాపాయం తప్పింది. సుమారు గంట సేపు ప్రయాణీకులు బస్టాండ్లోనే ఉన్నారు. అనంతరం వేరే బస్సు రావడంతో అందులో ఎక్కి వెళ్లారు.

ఓటర్ జాబితా సవరణ తనిఖీ

చొప్పదండి,ప్రభాతవార్త:



పట్టణంలోని రెండో వార్డు పరిధిలో ఓటర్ల జాబితా సవరణ తనిఖీ నీ జిల్లా ఎన్నికల అధికారి ఆధ్వర్యంలో స్థానిక తహసిల్దార్ సమక్షంలో గురువారం వార్డు కౌన్సిలర్ కొట్టే సునీత అశోక్ ల నేతృత్వంలో వార్డు ప్రజలతో సభా కార్యక్రమాన్ని నిర్వహించారు. బూత్ లెవెల్ ఏజెంట్, బూత్ లోని బి ఎల్ ఓ తో కలిసి పూర్తిస్థాయిలో ఓటరు జాబితాను తనిఖీ చేశారు. కొత్తగా ఓటు హక్కు కల్పించుకునే వారికి ఫామ్ 6 ద్వారా నూతన ఓటును పొందుపరుచుకునేందుకు అవగాహన కల్పించారు.

కేంద్రమంత్రి బండి సంజయ్ కుటుంబ వివాహ వేడుకల్లో పాల్గొన్న

బోయిన్ పల్లి ప్రభాత వార్త



కేంద్రహోం శాఖ సహాయ మంత్రి కుటుంబ వివాహ వేడుకల్లో బోయిన్‌పల్లి మండల బిజెపి నాయకులు పాల్గొని నూతన వధూ వరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా నాయకులు గుడి రవీందర్ రెడ్డి, బిజెపి జిల్లా కౌన్సిల్ మెంబర్ ఉదారి నరసింహ చారి , బిజెపి మండల నాయకులు మినుకుల శ్రీనివాస్, జర్నలిస్టు యూనియన్ నాయకులు అతికం రాజశేఖర్ గౌడ్,గడ్డం తిరుపతి తదితరులు పాల్గొన్నారు.